# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్








ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,236 | పేజీలు -12 | శుక్రవారం -26 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBLSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## జల వివాదాలకు పరిష్కారం కావాలి

### మూడు రాష్ట్రాల రైతులకు కొత్త ఆశ..
### తుంగభద్ర వద్ద రేవంత్ కీలక సందేశం

- ★ తుంగభద్ర నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభం
- ★ చరిత్రలో నిలిచే ఘట్టమన్న రేవంత్
- ★ మూడు రాష్ట్రాల రైతులకు ప్రయోజనమని స్పష్టీకరణ
- ★ కృష్ణా-గోదావరి సమస్యల పరిష్కారమవుతాయని ఆశాభావం



హైదరాబాద్: తుంగభద్ర డ్యామ్ క్రస్ట్ గేట్ల పునరుద్ధరణ దక్షిణ భారత జలవనరుల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలుస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని మునీరాబాద్‌లో నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మిగతా 2 లో



## కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు, కేంద్రంతో చర్చలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

హైదరాబాద్: తుంగభద్ర నుంచి రాష్ట్రానికి రావాల్సిన నికర వాటా జలాల వినియోగానికి.. భాగస్వామ్య రాష్ట్రాలతో సమన్వయ సాధనకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తుంగభద్ర డ్యాం, నదీ ప్రవాహం నుంచి తెలంగాణకు హక్కుగా 15.9 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా, ఇప్పుడు అయిదారు టీఎంసీలకు మించి రావడం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. రాజోలిబండ నీటి మళ్లింపు పథకం (ఆర్డీఎస్) కింద జోగులాంబ గద్వాల జిల్లాలోని 75 గ్రామాల్లో 83,987 ఎకరాల ఆయకట్టుకు నీరు అందాల్సి ఉందన్నారు. మూడు రాష్ట్రాల భాగస్వామ్యం ఉన్నందున కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఏపీ, కర్ణాటక నీటి వాటాల

## హర్మూజ్ మార్గం క్లియర్..
## భారత్‌కు వస్తున్న 30 నౌకలు!

అమెరికా-ఇరాన్ చర్చల తర్వాత హర్మూజ్ జలసంధిలో రాకపోకల పునరుద్ధరణ



- ఇప్పటికే జలసంధిని దాటిన 30 భారత నౌకలు, మరో 26 ప్రయాణానికి సిద్ధం
- ముడిచమురు, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు తొలగిన ఆటంకాలు




## నీటిని పొదుపుగా వాడదాం..
### మూడు రాష్ట్రాల సీఎంల భేటీ చరిత్రాత్మకం
### సీఎం చంద్రబాబు

- ▸▸ తుంగభద్ర డ్యామ్‌కు 33 కొత్త క్రస్ట్ గేట్ల ఏర్పాటు
- ▸▸ ఒకే వేదికపై ఏపీ, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు
- ▸▸ నదుల అనుసంధానమే దేశాభివృద్ధికి కీలకమన్న చంద్రబాబు
- ▸▸ ఎల్ నినో ప్రభావంతో నీటిని పొదుపుగా వాడాలని సూచన
- ▸▸ దక్షిణాది రాష్ట్రాల భేటీ చరిత్రలో నిలిచిపోతుందన్న సీఎం

## వెనెజువెలాకు అన్ని విధాలా అండగా ఉంటాం: మోదీ

వెనెజువెలాను అతలాకుతలం చేసిన జంట భూకంపాలు



- ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మోదీ
- అన్ని రకాల మానవీయ, వైద్య సహాయసహకారాలను అందిస్తామన్న ప్రధాని

## కూటమి పాలనలో డ్వాక్రా మహిళలకు అన్యాయం

### డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదని జగన్ ఆరోపణ

- దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన
- రుణాలపై వడ్డీ రాయితీ హామీని విస్మరించడం వల్ల మహిళలకు రూ.6 వేల కోట్లు నష్టం
- వైసీపీ హయాంలో వడ్డీ రాయితీ కింద రూ.4,969 కోట్లు చెల్లించామని వెల్లడి
- ప్రస్తుత పథకాన్ని కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శ




అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏపీలోని కూటమి ప్రభుత్వంపై మిగతా 2 లో

## ఎన్నికలుంటేనే సీఎంకు రైతుభరోసా గుర్తొస్తుంది

### ఈ నెల 30న మళ్లీ విడుదల చేస్తున్నారంటే ఏవో ఎన్నికలు ఉన్నాయని అర్థం చేసుకోవచ్చు'

- ▸ మేమొచ్చాక యూరియా యాప్‌ను బంగాళాఖాతంలో పడేస్తాం!
- ▸ ఇప్పటికే మూడుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టారు
- ▸ భారాస హయాంలో కేసీఆర్ 11 సార్లు రైతుబంధు రూపంలో రూ.73 వేల కోట్లను అన్నదాతల ఖాతాల్లో వేశారు



ఖమ్మం: 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడో పంటకూ రైతుబంధు ఇవ్వాలని కోరిన రేవంత్‌రెడ్డి ఇప్పటికే మూడుసార్లు రైతుభరోసా మిగతా 2 లో

## అణు సామర్థ్యంతో అతిపెద్ద యుద్ధనౌక.. సంచలనం సృష్టిస్తున్న కిమ్

అణు సామర్థ్యంతో అతిపెద్ద యుద్ధనౌకను ప్రారంభించిన ఉత్తర కొరియా

'చో హ్యోన్' డిస్ట్రాయర్‌తో నౌకాదళాన్ని ఆధునికీకరిస్తున్న కిమ్



- ఏటా రెండు భారీ యుద్ధనౌకలు నిర్మిస్తామని కీలక ప్రకటన
- అమెరికా, దక్షిణ కొరియా విన్యాసాలకు కౌంటర్ చర్య

## ఐటీ కారిడార్‌లో రూ.1000 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం



### హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో రూ.1000 కోట్ల స్థలాన్ని కాపాడిన హైడ్రా

- ▸▸ రెండేళ్లలో లక్ష కోట్లకు పైగా ఆస్తులను కాపాడిన హైడ్రా
- ▸▸ అబ్దుల్లాపూర్‌మెట్‌లో చెరువు కబ్జా యత్నం భగ్నం
- ▸▸ కబ్జాలపై ఉక్కుపాదం మోపిన హైడ్రా ఏజెన్సీ
- ▸▸ అక్రమ కట్టడాలు కూల్చివేసి ఫెన్సింగ్ ఏర్పాటు

హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని ఐటీ కారిడార్‌లో



### ప్రతి ఏటా లాగే.. ఈసారి కూడా దీక్ష చేపట్టిన పవన్

- ● మంగళగిరిలో వార్షిక ఆధ్యాత్మిక దీక్షను ప్రారంభించిన పవన్ కల్యాణ్
- ● పానకాల లక్ష్మీనరసింహస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు
- ● ప్రతి ఏటా నాలుగు నెలల పాటు ఈ దీక్షను పాటిస్తున్న పవన్
- ● డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తూనే దీక్ష స్వీకరణ

## వాళ్లు పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తున్నారు..
# ఇక సహించేది లేదు

### గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు గొడ్డలి పార్టీ అండ!

- ★ డిప్యూటీ సీఎం పవన్‌పై గొడ్డలి పార్టీ పనిగట్టుకుని కుట్రలు చేస్తోంది
- ★ పవన్‌పై నోరెత్తితే మూయించే శక్తి తమకుందని చంద్రబాబు తీవ్ర హెచ్చరిక
- ★ ప్రతి ఘటనకూ కులం రంగు పులిమి విషం చిమ్ముతున్నారని విమర్శ
- ★ తిరుమల లడ్డూ ప్రసాదంపై గత ప్రభుత్వంలో ఘాతుకాలు జరిగాయన్న సీఎం
- ★ గొడ్డలి పార్టీ నేత కుట్రలు బయటపడ్డాయని, ఇప్పుడు దండాలు పెట్టినా లాభం లేదు



అమరావతి: డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని 'గొడ్డలి పార్టీ' పనిగట్టుకుని కుట్రలు పన్నుతోందని, ఆయనపై అనవసరంగా నోరు పారేసుకుంటే సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా మిగతా 2 లో

## ప్రధాని మోదీతో అమెజాన్ సీఈఓ భేటీ..

భారత్‌లో రూ.లక్షల కోట్ల పెట్టుబడి ప్రకటన

- 2026-30 మధ్య భారత్‌లో 48 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనున్న అమెజాన్
- ఏఐ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణకు అదనంగా 13 బిలియన్ డాలర్ల కేటాయింపు
- ముంబై, హైదరాబాద్‌లలో డేటా సెంటర్ల సామర్థ్యం పెంపునకు ప్రణాళిక
- ఉద్యోగాల కల్పన, ఎగుమతుల ప్రోత్సాహానికి పెద్దపీట వేయనున్నట్లు ఆండీ జెస్సీ వెల్లడి



ఢిల్లీ: ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్, భారత్‌లో తన వ్యాపార కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు సిద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోదీతో కంపెనీ సీఈఓ ఆండీ జెస్సీ సమావేశమైన అనంతరం ఈ కీలక ప్రకటన వెలువడింది. 2026 నుంచి 2030 మధ్య కాలంలో దేశంలో ఏకంగా 48 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 4.53 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు మిగతా 2 లో

## హర్మూజ్ మార్గం క్లియర్..
# భారత్‌కు వస్తున్న 30 నౌకలు!

ఢిల్లీ: ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన 'హర్మూజ్ జలసంధి'లో నెలకొన్న ఉద్రిక్తతలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జరిగిన దౌత్యపరమైన చర్చలు సఫలం కావడంతో ఈ సముద్ర మార్గంలో నౌకల రాకపోకలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. ఈ పరిణామం భారతదేశానికి పెద్ద ఊరటనిచ్చింది. భారత్‌కు వస్తున్న 30 నౌకలు ఇప్పటికే సురక్షితంగా ఈ జలసంధిని దాటాయని, మరో 26 నౌకలు ప్రయాణ అనుమతి కోసం వేచి ఉన్నాయని భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుండి వచ్చే ముడిచమురు, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ), వ్యవసాయానికి అవసరమైన ఎరువుల సరఫరా కోసం భారతదేశం ప్రధానంగా ఈ మార్గంపైనే ఆధారపడుతుంది. తాజా పరిణామాలతో దేశంలో ఇంధన భద్రతకు ఉన్న ముప్పు తప్పినట్లయింది.

సముద్రంలో నిలిచిపోయిన నౌకలు

ఇటీవలి ప్రాంతీయ ఘర్షణల కారణంగా ఇరాన్ ఈ జలసంధిపై పట్టు బిగించి, నౌకల రాకపోకలను అడ్డుకోవడంతో వందలాది నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే నిలిచిపోయాయి. అయితే, అమెరికా-ఇరాన్ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం రాకపోకలను క్రమంగా పునరుద్ధరిస్తున్నారు. ఇంకా వేచి ఉన్న 26 భారతీయ నౌకల్లో 3 నౌకలు ఇంధన లోడుతో, 10 నౌకలు ఎరువులతో, మిగిలిన 13 నౌకలు ఇతర నిత్యావసర వస్తువులతో ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఏడీఎన్‌వోసీ)కి చెందిన రెండు భారీ ఎల్ఎన్‌జీ ట్యాంకర్లు సురక్షితంగా ప్రయాణించి తమిళనాడులోని ఎన్నూర్, కేరళలోని కొచ్చి టెర్మినల్స్‌కు గ్యాస్ చేరవేశాయి.

ధరలు తగ్గే అవకాశం?

హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా సాఫీగా సాగితే దేశంలో ఇంధన ధరలు స్థిరపడతాయని, ఎరువుల కొరత తీరి వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే, యుద్ధం ముగిసినప్పటికీ బీమా ఖర్చులు పెరగడం, సముద్రంలో మైన్ల తొలగింపు వంటి సవాళ్లు ఉన్నందున రవాణా పూర్వస్థితికి రావడానికి మరికొన్ని వారాల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత ప్రభుత్వం తన నౌకాదళం ద్వారా 'ఆపరేషన్ ఊర్జా సురక్ష'ను నిర్వహిస్తూ, భారతీయ నౌకలకు రక్షణ కల్పిస్తూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తోంది.

## ప్రతి ఏటా లాగే.. ఈసారి కూడా దీక్ష చేపట్టిన పవన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తన వార్షిక ఆధ్యాత్మిక దీక్షను ప్రారంభించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిన్న ఆయన శాస్త్రోక్తంగా ఈ దీక్షను స్వీకరించారు. దీక్షా స్వీకరణకు ముందు పవన్ కల్యాణ్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, అష్టోత్తర శతనామావళి పూజ జరిపించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు రాజగోపురం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) సునీల్ కుమార్, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. పవన్ కల్యాణ్ ప్రతి ఏటా నాలుగు నెలల పాటు ఈ దీక్షను పాటిస్తుంటారు. తన గురువు నుంచి మంత్రోపదేశం పొందిన నాటి నుంచి ఆధ్యాత్మిక క్రమశిక్షణలో భాగంగా ఈ నియమాన్ని ఆయన అనుసరిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూనే ఆయన తన ఆధ్యాత్మిక నియమాలను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుతో పాటు పలువురు నేతలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట...
## ఒకేసారి ఐదు కేసుల కొట్టివేత

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2019 హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచార సమయంలో ఆయనపై నమోదైన ఐదు కేసులను తెలంగాణ ఉన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. ఈ కేసుల నుంచి తనను విముక్తుడిని చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి దాఖలు చేసిన ఐదు వేర్వేరు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తుది తీర్పును వెలువరించింది. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. అప్పటి మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తరఫున చురుకుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో, రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడం వంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, జూన్ 18న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా బుధవారం తీర్పును ప్రకటిస్తూ, ఐదు కేసులను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హైకోర్టు తాజా తీర్పుతో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు చట్టపరంగా ముగింపు పలికినట్లయింది.


## వెనెజువెలాకు అన్ని విధాలా అండగా ఉంటాం: మోదీ

ఢిల్లీ: భీకర జంట భూకంపాలు వెనెజువెలా దేశాన్ని అతలాకుతలం చేశాయి. ఈ శతాబ్ద కాలంలోనే అత్యంత శక్తిమంతమైనవిగా నమోదైన ఈ భూకంపాల విధ్వంసంపై భారత ప్రధానమంత్రి మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ... విపత్తు బాధితులకు, వెనెజువెలా ప్రభుత్వానికి భారతదేశం తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కష్టకాలంలో వెనెజువెలాకు అవసరమైన అన్ని రకాల మానవీయ, వైద్య సహాయసహకారాలను అందించేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. వెనెజువెలాలోని మోరోన్ నగరానికి పశ్చిమంగా కేవలం ఒక్క నిమిషం వ్యవధిలోనే 7.2 మరియు 7.5 తీవ్రతతో ఈ జంట భూకంపాలు సంభవించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. దీని ధాటికి రాజధాని కరాకస్ సహా పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. ఈ భూకంపం సృష్టించిన వైబ్రేషన్స్ దాదాపు 1,700 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రెజిల్‌లోని అమెజాన్ అటవీ ప్రాంతం వరకు కూడా తెలిసివచ్చాయంటే దీని తీవ్రత ఎంత భయంకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. భూకంపం సృష్టించిన నష్టంపై వెనెజువెలా తాత్కాలిక ప్రెసిడెంట్ డెల్సీ రోడ్రిగ్జ్ స్పందిస్తూ... పలు రాష్ట్రాల్లో భారీగా ఆస్తి నష్టం జరిగిందని, రాజధానిలోని ప్రధాన విమానాశ్రయమైన 'సిమోన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం' తీవ్రంగా దెబ్బతినడంతో దాన్ని పూర్తిగా మూసివేశామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో పాటు, పరిస్థితి దారుణంగా ఉండటంతో దేశంలోని హెల్త్ స్టాఫ్ (ఆరోగ్య సిబ్బంది) అందరూ అత్యవసర విధులకు హాజరుకావాలని 'మెడికల్ ఎమర్జెన్సీ' ఆర్డర్స్ జారీ చేశారు.

## అణు సామర్థ్యంతో అతిపెద్ద యుద్ధనౌక..
# సంచలనం సృష్టిస్తున్న కిమ్

ఢిల్లీ: ఉత్తర కొరియా తన నౌకాదళ చరిత్రలోనే అత్యంత భారీ యుద్ధనౌకను అధికారికంగా ఆవిష్కరించి అంతర్జాతీయ స్థాయిలో ప్రకంపనలు సృష్టించింది. 'చో హ్యోన్' అని పిలిచే 5,000 టన్నుల అత్యాధునిక డిస్ట్రాయర్‌ను దేశాధినేత కిమ్ జోంగ్ ఉన్ సమక్షంలో నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. అణ్వాయుధాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన ఈ నౌకతో, తమ నావికాదళాన్ని అణు శక్తిగా మార్చాలన్న కిమ్ ఆకాంక్ష స్పష్టమవుతోంది. పశ్చిమ తీరంలోని నాంపో నౌకాశ్రయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. "గత ఏడు దశాబ్దాలుగా నౌకాదళంలో నెలకొన్న స్తబ్దతకు ఈ యుద్ధనౌకతో ముగింపు పలికాం" అని ఆయన వ్యాఖ్యానించినట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. విమాన విధ్వంసక వ్యవస్థలు, యాంటీ-షిప్ క్షిపణులతో పాటు అణు సామర్థ్యం కలిగిన క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులను కూడా 'చో హ్యోన్' ప్రయోగించగలదు. ఇది ప్రధానంగా దేశ పశ్చిమ తీరంలో గస్తీ నిర్వహించనుంది. ఈ సందర్భంగా కిమ్ పలు కీలక ప్రకటనలు చేశారు. రాబోయే ఐదేళ్లలో ఏటా రెండు 'చో హ్యోన్' తరహా డిస్ట్రాయర్‌లను నిర్మిస్తామని ఆయన వెల్లడించారు. వీటితో పాటు 10,000 టన్నుల భారీ యుద్ధనౌకలను, కొన్ని అత్యంత శక్తిమంతమైన "రహస్య జలాంతర్గత ఆయుధాలను" కూడా అభివృద్ధి చేయాలని రక్షణ రంగాన్ని ఆదేశించారు. అమెరికా, దక్షిణ కొరియా సంయుక్త సైనిక విన్యాసాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికే ఈ ఆయుధ సమీకరణ చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ, ఈ డిస్ట్రాయర్‌ను పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే నిర్మించినట్లు ఉత్తర కొరియా ప్రకటించింది. 2025లో జలప్రవేశం చేసిన ఈ నౌకపై ఇప్పటికే పలు దశల్లో పరీక్షలు నిర్వహించారు. తాజా పరిణామాలు కొరియా ద్వీపకల్పంలో భద్రతా పరమైన ఉద్రిక్తతలను మరింత పెంచాయి. ఉత్తర కొరియా వేగంగా చేపడుతున్న సైనిక ఆధునికీకరణపై అమెరికా, దక్షిణ కొరియా దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు
# ఎదుర్కొంటున్నారు: కేటీఆర్



హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ, మండల స్థాయి జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి కనీస గుర్తింపు, గౌరవం లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల హెల్త్ కార్డ్స్, ఇళ్ల స్థలాలు, అర్హులైన విలేకరులందరికీ కొత్త అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు, ఇతర హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. "రైతులకు రూ.2 లక్షల ఏకకాల రుణమాఫీ అని చెప్పి సగం మందికే చేశారు. రైతు భరోసా, విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు అడ్రస్ లేవు. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, ఉద్యోగాల కల్పన అని చెప్పి నమ్మించి నట్టేట ముంచారు" అని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనపై జనం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని... అటు కరెంట్ కోతలు, ఇటు సాగునీటి ఇబ్బందులు చూసి మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.

## వాళ్లు పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తున్నారు..
# ఇక సహించేది లేదు

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై గొడ్డలి పార్టీ లేనిపోని దుష్ప్రచారం చేస్తోంది. పవన్‌ను టార్గెట్ చేసుకుని కుట్రలు పన్నుతున్నారు. ఆయనపై అనవసరంగా నోరు పారేసుకుంటున్నారు. మళ్లీ నోరెత్తకుండా ఇలాంటి వాళ్ల నోరు మూయించే శక్తి మాకుంది" అని హెచ్చరించారు. విజయవాడ సాయికృష్ణ అదృశ్యం వంటి ఘటనలకు కులాన్ని ఆపాదిస్తూ విషం చిమ్ముతున్నారని, కన్నార్పకుండా అబద్ధాలు చెప్పడంలో గొడ్డలి పార్టీ నాయకుడు దిట్ట అని విమర్శించారు. ప్రతి ఘటనకూ కులం రంగు పూసి రెచ్చగొట్టడం, తప్పులు చేసి ప్రజలను మభ్యపెట్టడం వారికి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో గత ప్రభుత్వ పాలకమండలి ఘాతుకాలకు పాల్పడిందని చంద్రబాబు ఆరోపించారు. "తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసేలా కల్తీ నెయ్యిని గత ప్రభుత్వంలోని పాలకమండలి వాడింది. లడ్డూ ప్రసాదం విషయంలో గొడ్డలి పార్టీ పాలనలో చేసిన ఘాతుకాలు ఇప్పుడు బయటపడ్డాయి" అని తెలిపారు. ఆ కుట్రలన్నీ బయటపడటంతోనే ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టేందుకు గొడ్డలి పార్టీ నాయకుడు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నాడని, ఎన్ని దండాలు పెట్టినా ఇక లాభం లేదని ఎద్దేవా చేశారు. "గొడ్డలి పార్టీ నాయకుడు ఆచరించే మతాన్ని మేమంతా గౌరవిస్తున్నాం. కానీ వాళ్లు దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. దాన్ని చూస్తూ ఊరుకోం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు గొడ్డలి పార్టీ అండ!

రాజకీయ ముసుగులో గొడ్డలి పార్టీ (ప్రతిపక్ష పార్టీ) గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు అండగా నిలుస్తోందని, యువతను చెడు మార్గం పట్టించి బలి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా విమర్శించారు. జొన్నగిరిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... గొడ్డలి పార్టీకి విధ్వంసమే విజన్ అని, ఫేక్ ప్రచారమే వారి విధానమని, రప్పా రప్పా రాజకీయాలే మేనిఫెస్టో అని ధ్వజమెత్తారు. "బాబాయి మర్డర్ నుంచి మొన్నటి పాస్టర్ రోడ్డు ప్రమాదం వరకు వాళ్లు కుట్రలనే నమ్ముకున్నారు. పోస్టర్లకు జంతు బలులు ఇవ్వటం వారి నైజం. గొడ్డలి పార్టీకి భవిష్యత్తు లేదు" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకులు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా, ఇప్పుడు డీఎస్సీపై బురద చల్లుతున్నారని ఆయన ఆరోపించారు. తాము హామీ ఇవ్వనప్పటికీ 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీమ్‌లోకి తీసుకొచ్చామని, దీనివల్ల ఒక్కో ఉద్యోగికి రూ.3 కోట్ల వరకు ప్రయోజనం కలుగుతుందని సీఎం వివరించారు. రాయలసీమకు ఏం చేశారో గొడ్డలి పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "సీమకు నీళ్లిచ్చే విషయంలో వారికి చిత్తశుద్ధి లేదు. కనీసం ప్రాజెక్టు గేట్లు కూడా మరమ్మత్తులు చేయించలేదు. మేం కర్ణాటకతో కలిసి తుంగభద్రకు కొత్త గేట్లు ఏర్పాటు చేశాం" అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగిందని, వారి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి వాస్తవాలను వెల్లడిస్తూ ఇకపై ప్రోగ్రెస్ రిపోర్టులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## ఐటీ కారిడార్‌లో రూ.1000 కోట్ల
# ప్రభుత్వ భూమి స్వాధీనం

హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని ఐటీ కారిడార్‌లో భారీ కబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) భగ్నం చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో దాదాపు రూ.1,000 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. ఈ స్థలంలో నిర్మించిన తాత్కాలిక షెడ్లు, గదిని కూల్చివేసి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే దారిలో ఉన్న సర్వే నంబర్ 42లోని ఈ విలువైన భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. చుట్టూ రేకులతో ఫెన్సింగ్ వేస్తుండగా రెవెన్యూ శాఖ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, అక్రమ నిర్మాణాలను తొలగించి, ఇది ప్రభుత్వ భూమి అని సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేసింది. మరోవైపు, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మర్రిపల్లి గ్రామంలోని చెరువు కబ్జాను కూడా హైడ్రా అడ్డుకుంది. పట్టా భూమిలో ఆర్ఎంసీ యూనిట్ ఏర్పాటు చేసిన ఓ వ్యక్తి, వ్యర్థాలను చెరువులోకి డంప్ చేస్తూ సుమారు ఐదెకరాల చెరువు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు దర్యాప్తు చేసి, చెరువు శిఖం (ఎఫ్‌టీఎల్) పరిధిలో కార్మికుల కోసం నిర్మించిన షెడ్లను తొలగించారు. చెరువులోకి వేసిన మట్టిని వెంటనే తొలగించాలని కబ్జాదారుడిని హైడ్రా ఆదేశించింది. కాగా, గత రెండేళ్లలో హైడ్రా ఏజెన్సీ రూ.1.10 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ చెరువులు, నాలాలు, పార్కులు, భూములను కబ్జాల నుంచి కాపాడినట్లు ఈ నెల ప్రారంభంలో వెల్లడించింది. వచ్చే ఏడాది నాటికి రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తుల పరిరక్షణను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

## ఎన్నికలుంటేనే సీఎంకు రైతుభరోసా గుర్తొస్తుంది: కేటీఆర్

ఖమ్మం: 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడో పంటకూ రైతుబంధు ఇవ్వాలని కోరిన రేవంత్‌రెడ్డి ఇప్పటికే మూడుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టారు. గతంలో పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల సమయంలో సీఎం డబ్బులు విడుదల చేశారు. ఈ నెల 30న మళ్లీ విడుదల చేస్తున్నారంటే ఏవో ఎన్నికలు ఉన్నాయని అర్థం చేసుకోవచ్చు' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చాక యూరియా యాప్‌ను బంగాళాఖాతంలో పడేస్తామన్నారు. భారాస హయాంలో కేసీఆర్ 11 సార్లు రైతుబంధు రూపంలో రూ.73 వేల కోట్లను అన్నదాతల ఖాతాల్లో వేశారన్నారు. గత రెండున్నరేళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు దిల్లీ వెళ్లొచ్చినా పైసా తెచ్చింది లేదన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య అధ్యక్షతన 'సర్'పై భారాస బూత్ లెవల్ ఏజెంట్లు, ముఖ్య కార్యకర్తలకు శిక్షణ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... "భారాసకు అవకాశం ఇవ్వకుంటే విశ్రాంతి తీసుకుంటానని ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ బాహాటంగానే చెప్పారు. ఆయన మాటలు వినకుండా కాంగ్రెస్‌ను గెలిపించినందుకు నష్టపోయిందెవరో అందరూ ఆలోచించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్‌ను ఏడు రకాల వడ్లకు కుదించింది. భవిష్యత్తులో అదీ ఉండదేమో మరి. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు ఇచ్చే దిక్కులేదు. కాంగ్రెస్ పాలనలో ఎగవేతలు, కూల్చివేతలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం అటుంచి.. ఎన్నికల హామీ ప్రకారం మహిళలకు రూ.2,500 చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకొంటా. ముఖ్యమైన శాఖలన్నీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రుల చేతిలోనే ఉన్నా... వారితో జిల్లా ప్రజలకు ఒరిగిందేమీ లేదు" అని విమర్శించారు.

# కూటమి పాలనలో
# డ్వాక్రా మహిళలకు అన్యాయం

విమర్శలు గుప్పించారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు గురువారం ట్విట్టర్ వేదికగా ఆయన స్పందించారు. డ్వాక్రా మహిళలకు రుణాలు అందిస్తే వారికి ఆర్థిక స్వావలంబన కలగడమే కాకుండా, ఉత్పాదక రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంటుందని జగన్ పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో స్వయం సహాయక గ్రూపు రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని జగన్ విమర్శించారు. ఈ హామీని అమలు చేయకపోవడం వల్ల మహిళలు ఏటా రూ.3 వేల కోట్ల చొప్పున రెండేళ్లకు రూ.6 వేల కోట్ల ప్రయోజనాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ హయాంలో డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ కింద రూ.4,969 కోట్లు చెల్లించామని, ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా ఆర్థికంగా అండగా నిలిచామని జగన్ గుర్తుచేశారు. పెంచిన రుణ పరిమితి సంగతి అటుంచి, ప్రస్తుతం ఉన్న వడ్డీ రాయితీ పథకానికి కూడా మద్దతు ఇవ్వకుండా కూటమి సర్కార్ నిర్వీర్యం చేసిందని ఆయన మండిపడ్డారు.

## కొందరు రిలాక్స్ అవుతున్నారు... అది కోవిడ్ కన్నా ప్రమాదకరం

అమరావతి: గొడ్డలి పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని, ఫేక్ వార్తలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని, అదే సమయంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విపక్షంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నామో, ఇప్పుడూ అదే స్ఫూర్తితో ఉండాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మోపిదేవిలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక కొందరు కార్యకర్తలు రిలాక్స్ అవుతున్నారని, ఇది కోవిడ్ కన్నా ప్రమాదకరమైన జబ్బు అని లోకేశ్ హెచ్చరించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడతాం, అధికారంలోకి రాగానే రిలాక్స్ అయిపోతాం. కష్టకాలాన్ని మర్చిపోకూడదు. చిన్న పొరపాటు జరిగినా అలిగి ఇంట్లో కూర్చోవడం వల్ల నష్టపోయేది టీడీపీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలే" అని హితవు పలికారు. గొడ్డలి పార్టీ సృష్టించిన అడ్డంకులను అధిగమించి అధికారంలోకి వచ్చామని, ఈ స్ఫూర్తిని మరువొద్దని సూచించారు. గత ప్రభుత్వంలో బూతుల మంత్రులు కృష్ణా జిల్లా పరువు తీశారని, కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. "మహనీయులు పుట్టిన ఈ జిల్లాలో ఒక బూతుల మంత్రి, ఇంకొకరు కార్యకర్తలను వేధించేవారు. భువనేశ్వరమ్మ గారిని కూడా అవమానించారు. వారి పేర్లను ఎర్రబుక్కులో రాస్తున్నానని ఆనాడే చెప్పాను. రెడ్ బుక్ తన పని తాను చేస్తుంది, దానిపై ఎవరికీ అనుమానాలు అవసరం లేదు" అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని లోకేశ్ వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4,000 పింఛను, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద 3 సిలిండర్లు, తల్లికి వందనం రెండో విడత వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,000 టీచర్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా 10,000 ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని, ఆ పనులకే రూ.2,000 కోట్లు ఖర్చయిందని విమర్శించారు. వైసీపీ అబద్ధాన్ని కూడా నిజమని నమ్మించే ఫేక్ పార్టీ అని, వారి తప్పుడు ప్రచారాన్ని గ్రామ, మండల స్థాయిలో ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. "ఎస్ఐఆర్" ప్రక్రియ కొనసాగుతున్నందున 'ఇంటింటికీ ప్రచారం' కార్యక్రమాన్ని జులై 10వ తేదీ నుంచి ప్రారంభిస్తామని లోకేశ్ ప్రకటించారు. బీజేపీ-జనసేన-టీడీపీ కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుందని, "నో మిస్ ఫైర్, నో క్రాస్ ఫైర్, నో విడాకులు" అన్నదే తమ విధానమని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఇతర నేతలు పాల్గొన్నారు.

## కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు, కేంద్రంతో
# చర్చలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

తెలంగాణ, ఏపీ, కర్ణాటక నీటి వాటాల సమర్థ వినియోగానికి తుంగభద్ర బోర్డును పటిష్ఠం చేయాలని కోరారు. జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ ఆనకట్ట ప్రమాదకరంగా మారిందని, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన పనులను గుర్తించాలని కోరారు. ఆర్డీఎస్ డైవర్షన్ కెనాల్ ఆధునికీకరణకు ప్రభుత్వం రూ.59 కోట్లు డిపాజిట్ చేసిందని, పనులు ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. ప్యాకేజీ 1, 2 పనులు చేపట్టలేదని, ప్యాకేజీ 3, 4 పనులు మాత్రం పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. నిలిచిపోయిన మొదటి రెండు ప్యాకేజీల పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో ముగ్గురు సీఎంలతో జరిగే సమావేశంలో ప్రస్తావించాలని నిర్ణయించారు. ఆర్డీఎస్ వద్ద తెలంగాణ భూభాగం వైపు పూడిక నిండిపోవడం వల్ల ఆశించిన విధంగా నీటి మళ్లింపు సాధ్యం కావడం లేదని ఇంజినీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2004లో నిపుణుల కమిటీ సూచించిన విధంగా ఇప్పటి వరకు పూడికతీత చర్యలు చేపట్టలేదని..తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించారు. పూడిక పేరుకున్న భూభాగం కర్ణాటకలో ఉండటంతో ఆ రాష్ట్ర సహకారం తీసుకోవాలని చర్చించారు. పూడికతీతతో పాటు 2004లో నిపుణుల కమిటీ సూచనలను అమలు చేయాలని కేంద్రానికి వినతి పత్రమివ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అప్పటి నివేదికకు ఇప్పుడున్న వాస్తవ పరిస్థితిని విశ్లేషించుకోవాలన్నారు. తుంగభద్ర ఎత్తిపోతల పథకంలో భాగంగా సాధ్యమైనంత నీటిని వినియోగించుకునే ప్రత్యామ్నాయాలు పరిశీలించాలన్నారు. తుమ్మిళ్ల నుంచి నీటిని వాడుకునేందుకు కీలకమైన మల్లమ్మకుంట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కెపాసిటీ పెంచాలని, వీలైనంత వేగంగా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతూ తుంగభద్ర పరీవాహక ప్రాంతంలో నీటి నిర్వహణను మెరుగుపరిచే దిశగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు, కేంద్రంతో చర్చలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్డీఎస్ ఆయకట్టుపై ఆధారపడిన రైతుల ప్రయోజనాలకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

ఆర్డీఎస్ ఆనకట్ట నుంచి కాలువ ప్రవేశ ద్వారం వద్ద పేరుకుపోయిన పూడికను తొలగించడం, సరైన గ్రేడియంట్లను పునరుద్ధరించడం, నీటి ప్రవాహం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టడం గురించి సమావేశంలో చర్చించారు. నదీ ప్రవాహాన్ని స్థిరీకరించేందుకు రివెట్‌మెంట్ పనుల గురించి నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులపైనా చర్చ జరిగింది. తక్షణ చర్యగా డ్రెడ్జింగ్ చేపట్టడం అత్యంత ఆచరణ సాధ్యమైన పరిష్కారాలతో ఒకటిగా సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. కాలువ హెడ్ వద్ద పేరుకుపోయిన పూడికను శాస్త్రీయంగా తొలగించడం ద్వారా కాలువ ప్రవాహాన్ని మెరుగుపరచవచ్చని ఇంజినీర్లు సూచించారు. డ్రెడ్జింగ్, కాలువ హెడ్ అభివృద్ధి పనులు, ఆధునికీకరణ చర్యలు, ప్రత్యామ్నాయ ఎత్తిపోతల పథకాలు, ఇలా అన్ని ప్రత్యామ్నాయాలపై సమగ్ర కార్యాచరణ, ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ప్రధాని మోదీతో
# అమెజాన్ సీఈఓ భేటీ..

(సుమారు రూ. 4.53 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఈ పెట్టుబడులతో భారత మార్కెట్‌పై తమకున్న దీర్ఘకాలిక నిబద్ధతను కంపెనీ మరోసారి స్పష్టం చేసింది. భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విస్తరించడానికి 2030 నాటికి అదనంగా 13 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు ఆండీ జెస్సీ తెలిపారు. దీంతో కేవలం ఏఐ, క్లౌడ్ రంగంలోనే అమెజాన్ మొత్తం పెట్టుబడి 21 బిలియన్ డాలర్లను దాటనుంది. ఈ పెట్టుబడుల ద్వారా ముంబై, హైదరాబాద్‌లలోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) డేటా సెంటర్ల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నారు. ఇది స్టార్టప్‌లు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలకు కస్టమ్ ఏఐ చిప్స్, సురక్షిత క్లౌడ్ టెక్నాలజీలు, డెవలపర్ టూల్స్‌ను అందుబాటులోకి తెస్తుంది. తద్వారా ఆవిష్కరణలను వేగవంతం చేయవచ్చని కంపెనీ పేర్కొంది. ఈ సమావేశం అనంతరం ఆండీ జెస్సీ మాట్లాడుతూ.. "దశాబ్దం క్రితం భారత్‌లోకి అడుగుపెట్టాం. అప్పటి నుంచి ఈ-కామర్స్, ఏఐ, క్లౌడ్ వ్యాపారాల్లో అద్భుతమైన వృద్ధిని చూస్తున్నాం. ప్రధాని మోదీ దార్శనికత అయిన 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల సాధనకు కట్టుబడి ఉన్నాం. భారత్ వృద్ధి ప్రస్థానంలో దీర్ఘకాలిక భాగస్వామిగా కొనసాగుతాం" అని స్పష్టం చేశారు. ఈ కొత్త పెట్టుబడులతో కలిపి 2010 నుంచి 2030 వరకు భారత్‌లో అమెజాన్ పెట్టిన మొత్తం పెట్టుబడుల విలువ 88 బిలియన్ డాలర్లకు పైగా చేరుకుంటుంది. గత కొన్నేళ్లుగా భారత్‌లో 12 మిలియన్ల చిన్న వ్యాపారాలను డిజిటలైజ్ చేశామని, 20 బిలియన్ డాలర్ల విలువైన ఈ-కామర్స్ ఎగుమతులను సాధ్యం చేశామని, ప్రత్యక్షంగా, పరోక్షంగా 2.8 మిలియన్ల ఉద్యోగాలకు మద్దతు ఇచ్చామని కంపెనీ వివరించింది. అలాగే, 10 మిలియన్ల భారతీయులకు క్లౌడ్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. భవిష్యత్తులోనూ భారత ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతుల వృద్ధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారిస్తామని అమెజాన్ పేర్కొంది. రానున్న కాలంలో 3.8 మిలియన్ల ఉద్యోగాలకు మద్దతు ఇవ్వడం, 80 బిలియన్ డాలర్ల సంచిత ఎగుమతులు సాధించడం, 15 మిలియన్ల చిన్న వ్యాపారాలకు ఏఐ ప్రయోజనాలు అందించడం, 4 మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ విద్యను అందించడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు వెల్లడించింది.

# జల వివాదాలకు పరిష్కారం కావాలి

హైదరాబాద్: తుంగభద్ర డ్యామ్ క్రస్ట్ గేట్ల పునరుద్ధరణ దక్షిణ భారత జలవనరుల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలుస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని మునీరాబాద్‌లో నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ ప్రాజెక్టు మూడు రాష్ట్రాల రైతాంగ భవిష్యత్తుకు కొత్త ఆశలు నింపుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం గేట్ల పునరుద్ధరణను కేవలం ఇంజినీరింగ్ విజయంగా చూడలేమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని కరవు ప్రభావిత ప్రాంతాలకు ఇది కీలక మైలురాయిగా మారుతుందని చెప్పారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలైన కర్నూలు, అనంతపురంతో పాటు తెలంగాణలోని పాలమూరు ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న నీటి కష్టాలు తనకు బాగా తెలుసన్నారు. రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశాలు సకాలంలో పరిష్కారం కాకపోవడం వల్ల విలువైన జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు, వివాదాలు పక్కనబెట్టి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తుంగభద్ర వేదికగా మూడు రాష్ట్రాల మధ్య జరుగుతున్న చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయని సీఎం తెలిపారు. ఇదే స్ఫూర్తితో కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకాల సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన కీలక అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి చట్టబద్ధంగా రావాల్సిన 10 టీఎంసీల నీరు ఇప్పటికీ రాష్ట్రానికి పూర్తిగా అందడం లేదని పేర్కొన్నారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) పరిధిలోని తెలంగాణ రైతులకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పొరుగు రాష్ట్రాలు సహకార భావంతో వ్యవహరించాలని కోరిన సీఎం, పరస్పర అవగాహనతో ముందుకు సాగితేనే మూడు రాష్ట్రాల రైతాంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు.

## నీటిని పొదుపుగా వాడదాం.. మూడు రాష్ట్రాల
# సీఎంల భేటీ చరిత్రాత్మకం: సీఎం చంద్రబాబు

అమరావతి: కర్ణాటకలోని హోసపేటలో ఉన్న తుంగభద్ర ప్రాజెక్టుకు 33 నూతన క్రస్ట్ గేట్లను ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఈ కార్యక్రమం అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ చొరవతో ఏపీ, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు ఒకేచోట కలవడం చారిత్రాత్మకమని అన్నారు. కేంద్రమంత్రి తన చొరవతో మూడు రాష్ట్రాల ప్రభుత్వాధినేతలనే కాకుండా, నదులను కూడా అనుసంధానించారని ఆయన వ్యాఖ్యానించారు. మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ఈ ప్రాంత వాసులకు తాగునీటిని అందిస్తోన్న తుంగభద్ర డ్యామ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. 'తుంగా పానం, గంగా స్నానం' అనే సామెతను ప్రస్తావిస్తూ, తుంగ నది నీటి పవిత్రతను కొనియాడారు. 2024లో 19వ నంబర్ గేటు కొట్టుకుపోయినప్పుడు, నిపుణుడు కన్నయ్య నాయుడు సలహాతో స్టాప్‌లాక్ గేట్ అమర్చి నీటి వృధాను అరికట్టామని తెలిపారు. ఇప్పుడు ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు సమష్టిగా పనిచేసి 33 కొత్త గేట్లను ఏర్పాటు చేసి, డ్యామ్‌ను పునరుద్ధరించి రైతుల ప్రయోజనాలను కాపాడామని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో 'వన్ నేషన్ వన్ గ్రిడ్', టెలికాం, రహదారుల నెట్‌వర్క్ వంటి కార్యక్రమాలతో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు అన్నారు. ఇదే స్ఫూర్తితో దేశంలో గంగా-కావేరి నదుల్ని అనుసంధానిస్తే భారతదేశం అప్రతిహతంగా ముందుకు సాగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో కెన్-బెత్వా ప్రాజెక్టు ద్వారా నదుల అనుసంధానం విజయవంతమైందని గుర్తుచేశారు. అదేవిధంగా గోదావరి-కావేరి నదులను అనుసంధానించడం ద్వారా కర్ణాటక, ఏపీ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరతాయని సూచించారు. ఈ ఏడాది ఎల్ నినో కారణంగా తుంగభద్ర, ఆల్మట్టి జలాశయాలకు ఎగువ నుంచి నీటి ప్రవాహాలు తగ్గిపోయాయని, అందుకే నీటిని చాలా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకే నదుల అనుసంధానం కీలకమని ఆయన పునరుద్ఘాటించారు. ముందుగా రాష్ట్రాల పరిధిలో అంతర్గతంగా నదులను అనుసంధానించుకుని, ఆ తర్వాత అంతర్రాష్ట్ర నదుల అనుసంధానంపై దృష్టి పెట్టాలని సూచించారు. విజయనగర సామ్రాజ్యానికి, హంపీకి తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందని, జోగులాంబ, హంపీ విరుపాక్ష ఆలయం, రాఘవేంద్ర మఠం వంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు ఈ నదీ తీరానే వెలిశాయని చంద్రబాబు గుర్తుచేశారు. 'రాష్ట్రాలుగా మనం వేరైనా, దేశంగా మనం అంతా ఒక్కటే' అని పేర్కొంటూ, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి రైతుల ప్రయోజనాలపై చర్చించడం శుభపరిణామమని అన్నారు. ఈ సమావేశం దక్షిణాది రాష్ట్రాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, అందరం కలిసికట్టుగా రైతుల ప్రయోజనాలను కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్ అయినా లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాను త్వరితగతిన

పునరుద్ధరించేందుకు ఏర్పాటు చేసిన ఏమర్జెన్సీ మొబైల్ ట్రాన్స్ఫార్మర్ ట్రోలీ ను సూపరింటెండెంట్ ఇంజనీర్, ఖమ్మం ప్రారంభించారు.



ఖమ్మం :లోకల్ గైడ్ :అనంతరం సిబ్బందితో సమావేశమైన గౌరవ ఎస్సీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి , వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని, అలాగే విధి నిర్వహణలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (డి ఈ ) శ్రీ రామారావు , ఈ డి ఈ /టౌన్-1 శ్రీ నాగార్జున, ఈ డి ఈ /టౌన్-2 శ్రీ సంజీవ్ కుమార్ ఖమ్మం టౌన్‌కు చెందిన ఏ ఈ లు మరియు ఓ డఎం సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కారాగారం, ఖమ్మంలో అవగాహన కార్యక్రమం




ఖమ్మం, జూన్ 25:లోకల్ గైడ్ :అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కారాగారం, ఖమ్మంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ఏసీపీ శ్రీ రామనమూర్తి గారు, అర్బన్ సి.ఐ భానుప్రకాష్ గారు హాజరై ఖైదీలను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కారాగార సిబ్బంది మరియు ఖైదీలతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీధర్ గారు, జైలర్ సక్రూ గారు, డిప్యూటీ జైలర్ హనుమంతరావు గారు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కండె వెంకటేశ్వర రావు గారు పాల్గొని ఖైదీలకు అవగాహన కల్పించారు.జిల్లా కారాగారంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కారాగార అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జిల్లా కారాగారం, ఖమ్మం

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి...



ఖమ్మం, జూన్- 25:లోకల్ గైడ్ :ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, వైద్యులు, సిబ్బంది పనితీరు, తదితర అంశాలపై వైద్య అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి, వారి సహాయకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.ఖమ్మం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. భవనం ప్రారంభోత్సవానికి ముందే ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఆసుపత్రికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండాలని, అంతర్గత రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి గుంతలు లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రుల్లో ప్రతి రోగి సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని మంత్రి అన్నారు.అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలోని విడివోస్ కాలనీలో కొనసాగుతున్న ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఇంటింటి సర్వే, వివరాల నమోదు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ అధికారులు, తదితరులు వున్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 27న నిరసన ప్రదర్శన, జూలై 1న కలెక్టరేట్ల ఎదుట పికెటింగ్

**సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు కె. బిక్షపతి, జి. ప్రభాకర్ రెడ్డి...వెల్లడి**




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్25(లోకల్ గైడ్ న్యూస్):27 నుండి పేదలకు పట్టాలివ్వాలని దశల వారీగా వామపక్షాల ఉద్యమం.హనుమకొండ : పేదల ఇళ్ళ స్థలాల సాధనకు దశల వారిగా ఉద్యమం చేపట్టనున్నట్లు సిపిఐ, సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, గాదె ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేదల గుడిసెల కూల్చివేతలపై ఈ నెల 27న హనుమకొండలోని ఏకశిలా పార్కు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పదివేల మందితో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన నున్నట్లు తెలిపారు. జూలై 1న హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట పికెటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఇండ్ల కూల్చివేతను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళే విధంగా జూలై 6న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలపై కర్కశంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న భూకబ్జాదారులను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను వెనకేసుకొస్తున్నదని విమర్శించారు. హనుమకొండలో గోపాల్ పూర్ చెరువు సుందరీకరణ పేరుతో 200 మంది పేదల గుడిసెలను కూల్చి వేశారని,గుడిసెవాసులకు పట్టాలివ్వాలని ఈ నెల 19న కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేసిన మరునాడే గుండ్ల సింగారంలో 360 మంది పేదల ఇళ్ళను కూల్చి వేశారని తెలిపారు. పేదల గుడిసెలు కూల్చి వేసే ముందు ప్రభుత్వం సర్వే నిర్వహించాలని, అనర్హులు ఉంటే తొలగించాలని, కానీ ఏమాత్రం సమాచారం లేకుండా ఒక్కసారిగా పేదల గుడిసెలపై బుల్డోజర్ లతో దాడి చేయడం ప్రభుత్వానికి తగదని అన్నారు. రోజు రోజుకు నగరం విస్తీర్ణం పెరుగుతున్న క్రమంలో గ్రామీణ ప్రాంతాల వలస వచ్చి కూలీ, నాలీ చేసుకుని జీవించే వారు ఇండ్లలో కిరాయిలు కట్టలేని పరిస్థితిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుండి గుడిసెలు వేసుకుని నివసిస్తున్నప్పటికీ ప్రస్తుతం ఈ ప్రభుత్వం పేదలను లక్ష్యంగా చేసుకున్నదని, పేదల జీవించే హక్కును కాలరాస్తున్నదని అన్నారు. వరంగల్ మహా నగరంలో ప్రభుత్వ భూములను కబ్జాకు గురి కాకుండా కాపాడుతున్నది వామపక్ష పార్టీ లేనని, అధికారులు, ప్రజాప్రతినిధులు కాదని అన్నారు. ఇప్పటి వరకు దాదాపు నలుబై వేల మంది పేదలకు ఇళ్ళ స్థలాలు వచ్చాయంటే అది వామపక్షాల ఘనతేనని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న ఇండ్లను కూడా కూలగొట్టడం దారుణం అని, ఈ ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా మరో బషీర్ బాగ్ తరహా ఉద్యమం చేపడుతున్నామని హెచ్చరించారు. వామపక్షాల ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలలో పేదలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలపాలని వారు కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, సిపిఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, రాగుల రమేశ్, బొట్ల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



( లోకల్ గైడ్' ఖమ్మం)ఓటరు జాబితా సవరణలో మొదటి దశను పకడ్బందీగా నిర్వహించాలిఇంటింటికీ వెళ్ళి ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలిపారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలిజిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓకు వివరాలు నమోదు చేసిన వ్యక్తిగత ఎన్యుమరేషన్ ఫారమ్‌ను అందజేసిన జిల్లా కలెక్టర్ఖమ్మం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే హౌస్-టు-హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ప్రారంభమైన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 46వ డివిజన్‌లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓ జిల్లా కలెక్టర్‌కు వ్యక్తిగత ఎన్యుమరేషన్ ఫారమ్‌ను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా ఫారమ్‌లో వివరాలు నమోదు చేసి అధికారులకు తిరిగి సమర్పించారు. ఎస్ఐఆర్ కార్యక్రమ నిర్వహణ, ఫారమ్‌ల పంపిణీ, సేకరణ విధానాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హత గల ఓటరును గుర్తించి, వారి వివరాలను సక్రమంగా నమోదు చేయడం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఎన్నికల సంఘానికి క్షేత్రస్థాయి ప్రతినిధులుగా వ్యవహరిస్తారని, వారి పని తీరుపైనే ఈ కార్యక్రమం విజయవంతం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసే సమయంలో ప్రజలకు తలెత్తే సందేహాలను నివృత్తి చేస్తూ, కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో మొదటి నాలుగు నుంచి ఐదు రోజులలోపు ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారమ్‌లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఫారమ్‌లను అందజేసే సమయంలో వాటిని పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, తదుపరి సందర్శనలో వాటిని సేకరిస్తామని స్పష్టం చేయాలని చెప్పారు. ఫారమ్‌లు సమర్పించని పక్షంలో సంబంధిత వ్యక్తుల పేర్లు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో కనిపించవని ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు.నిరక్షరాస్యులు, వృద్ధులు, దివ్యాంగులు లేదా ఫారమ్‌లు స్వయంగా నింపలేని వారికి బీఎల్ఓలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరుకి తప్పని సరిగా ఎన్యుమరేషన్ ఫారమ్ అందేలా చూడాలని, ఇంట్లో లేని సందర్భాల్లో కనీసం మూడు సార్లు సందర్శించి ఫారమ్ అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫారమ్ పంపిణీ జరిగినట్లు రసీదు లేదా ఇతర ఆధారాలు భద్రపరచుకోవాలని తెలిపారు.2002 ఓటరు జాబితాలో ఇప్పటికే పేరు ఉన్న అర్హులైన ఓటర్ల నుంచి ఈ దశలో ఎలాంటి సహాయక పత్రాలు తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఓటరు జాబితాను 2002 జాబితాతో మ్యాపింగ్ చేసి, వివరాలు ధృవీకరించి సంతకం తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. జూలై 31న ప్రచురించే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎన్యుమరేషన్ ఫారమ్‌లు సమర్పించిన వారి పేర్లు మాత్రమే ఉంటాయని, ఫారమ్‌లు ఇవ్వని వారి పేర్లు జాబితాలో కనిపించకపోవచ్చని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో నివాసం మారిన వారు, అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు, కొత్తగా వచ్చిన నివాసితుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించారు. ఇతర నియోజక వర్గాల్లో ఓటర్లుగా ఉన్నవారిని ఫారమ్-8 ద్వారా ఓటు బదిలీ చేయించే చర్యలు చేపట్టాలని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడికి ఫారమ్-6 అందించి కొత్త ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎవరైనా ఓటరు మరణించినట్లు, నివాసం మార్చుకున్నట్లు లేదా అక్కడ నివసించడం లేదని సమాచారం వచ్చినప్పుడు తగిన ఆధారాలు, స్థానికుల వాంగ్మూలాలు నమోదు చేయాలని, సరైన ధృవీకరణ లేకుండా ఏ ఓటరు పేరును తొలగించరాదని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణలో పారదర్శకత, నిష్పాక్షికత తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు, ఈఆర్వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలు రాబోయే మూడు నెలలపాటు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరుని చేరుకుని వారి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఈఆర్వోలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఫారమ్‌ల పంపిణీ నుంచి సేకరణ వరకు ప్రతి దశలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బీఎల్ఓలు తమ సాధారణ విధులతో పాటు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎస్ఐఆర్ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ దేశానికి చీకటి రోజు...ప్రజాస్వామ్యం ఖూనీ

నీటి వాటా పై మాట్లాడే అర్హత కాంగ్రెస్,బి ఆర్ ఎస్ లకు లేదు

జిల్లా ఆస్పత్రి కోసం త్వరలో మళ్లీ ఉద్యమం

బీజేపీలో లుకలుకలు ఉండవు బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ



నారాయణపేట జూన్ 25: దేశంలో 1975 జూన్ 25 నాడు ఎమర్జెన్సీ విధించడం చీకటి రోజు అని ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేసిన రోజు అని ఎమర్జెన్సీలో జైలు జీవితం గడిపిన రాష్ట్ర బిజెపి సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నా రు.ఎమర్జెన్సీ విధించిన రోజును పురస్కరించుకుని గురువారం నారాయణపేట లోని తన నివాసంలో ఏర్పా టు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడు తూ నాడు ఇందిరాగాంధీ తన పదవిని కాపాడుకోవడం కోసం అలహాబాద్ కోర్టు తీర్పును సైతం లెక్క చేయ కుండా ఎమర్జెన్సీ నీ దేశ వ్యాప్తంగా విధించి ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేసి పదవిలో కొనసాగారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ విధించి దేశవ్యా ప్తంగా ప్రజాస్వామ్య వాదుల ను జైళ్లలో పెట్టించారని తెలిపారు.అందులో ప్రస్తుత నారాయణపేట జిల్లా కు చెందినతాను,మారుతి,జి.సింగిరెడ్డి,శేషప్ప,భీంశప్ప,రమేష్ ఏడాది కాలం కఠిన కారాగార శిక్షను అనుభవిం చామని తెలిపారు.కానీ అదే కాంగ్రెస్ నేడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అంటూ ప్రజ లను మోసం చేస్తున్నదని విమర్శించారు.ప్రజలు అస లు విషయాన్ని గుర్తించి ఆపా ర్టీని ఎక్కడ పెట్టాలో అక్కడ పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటిల నీతిని నేటి సమాజం ముఖ్యంగా యువతకు తెలుపాలనే ఉద్దేశంతోనే ప్రతి ఏటా ఎమర్జెన్సీ నీ గుర్తు చేసే కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.కృష్ణ తుంగభద్ర నీటి వాటా పై మాట్లాడే అర్హత కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలకు లేదని నాగురావు స్పష్టం చేశారు.గతంలో ఏళ్ళతరబడి అధికారంలో ఉన్న కాంగ్రెస్ కృష్ణ నది నీటి వాటా విషయాన్ని పట్టించుకోలేదని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిగా విషమించిందన్నారు.అప్పట్లోనే పెండింగ్ ప్రాజెక్టులపై తన సారథ్యంలో కార్యకర్త లు,ప్రజల మద్దతుతో అనేక ఉద్యమా లు చేపట్టామని వివరించారు.దిగి వచ్చిన కాంగ్రెస్ జూరాల,భీమా ప్రాజెక్టులు,ఆర్డీఎస్ ప్రాజెక్టుల లు చేపట్టిందని కానీ నాడు ఆంధ్రా ప్రాంతానికి న్యాయం చేసేలా నిర్మించారని విమ ర్శించారు.ఆర్డీఎస్ ద్వారా నీటి దోపిడి జరిగినా పట్టిం చు కోక పోవడంతో జూరాల కేవలం ఒక చెరువుల మారిం దన్నారు.అలాగే భీమా ప్రాజెక్టు అసంపూర్తిగానే ఉందన్నారు.తరువాత అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ ఏమి చేయలేక పోయిందని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను తిప్పుడు పథకంగా మార్చిం దన్నారు.అంతేకాకుండా అపెక్స్ కమిటీలో వాస్తవానికి రావాల్సిన నీటి వాటా అడగకుండా కేవలం199 టీఎంసీల కు ఒప్పుకుని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎడారిగా మార్చడానికి పూను కున్నదని అన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్న కాంగ్రెస్ ప్రాజె క్టుల విషయంలో చేసింది ఏమి లేదని ఆరెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల ఎత్తు పెందుతున్న పట్టింపు లేదని అన్నారు.కానీ నీటి వాటా గురించి మాట్లాడుతుండడం విడ్డూరమని అన్నారు.

### జిల్లా ఆస్పత్రి కోసం మరో ఉద్యమం

నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఆస్పత్రిని ఏర్పాటు చేసేందుకు బిజెపి మరో ఉద్యమం త్వరలో చేపడుతుందని నాగురావు నామాజీ ప్రకటించారు.జిల్లా కేంద్రంలో ఆస్పత్రి లేక ఇప్పటి వరకు 72మంది వైద్యం అందక ప్రాణాలు కోల్పోయా రని ఆందోళన వ్యక్తం చేశారు.అయినప్పటికీ ప్రభు త్వంలో చలనంలేదని విమ ర్శించారు.పేరుకే జిల్లా కేంద్రం కానీ ఒక్కటంటే ఒక్క జిల్లా కార్యాలయం నారాయణ పేట లో లేదని అన్నారు. ఇక్కడికి వచ్చిన విద్యా సంస్థలు,కార్యాలయాలను సి ఎం నియోజక వర్గానికి తరలించారని అన్నారు. ప్రస్తుతం అప్పక్ పల్లి లో ఉన్న మెడికల్ కాలేజీలోనీ ఆస్పత్రిలో పని చేసే డాక్టర్లను మద్దూరు,మక్తల్ ఆస్పత్రు లకు తరలించారని అన్నా రు.దాంతో ఇక్కడి ప్రజల కు వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారనీ అన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంతో జిల్లా కేంద్రంలో జిల్లా ఆస్పత్రి ని ఏర్పాటు చేసేందుకు బిజె పి మరో ఉద్యమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు.

### బీజేపీలో లుకలుకలు ఉండవు...

దేశం కోసం పని చేస్తున్న బీజేపీలో లుకలుకలు ఉండవని నాగురావు నామాజీ స్పష్టం చేశారు. కుటుంబపార్టీల్లోనే ఉంటా యని అన్నారు. బీజేపీలో నాగురావుతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ వరకు ఎవరు అతీతులు కాదని అన్నా రు.లక్షలాది మంది కార్యక ర్తలు జీవితాన్ని దారపోసి బిజెపిని ప్రవహిస్తున్న గంగానదిగా రూపొందించా రని అన్నారు.ప్రవహించే మంచి నీటిలో మురుగు కాల్వలు కాలుష్యం కూడా కలుస్తుందన్నారు.కానీ ప్రవహించే నదిలో మురు గు,కాలుష్యాన్ని ప్రవహించే నీరు తీసి పడేస్తుందని తెలి పారు.బీజేపీలో కరుడు గట్టిన నాయకులు మాజీ సి ఎం లు శంకర్ సింగ్ వగెల, కల్యాణ్ సింగ్ లాంటి ఎందరో మహా నాయకులను పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే పక్కకు పెట్టిన ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని అన్నారు.పార్టీ కోసం పనిచేసే వారే పార్టీలో కొనసాగుతారని అది పార్టీ గుర్తిస్తుందని స్పష్టం చేశారు.

## క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు జులై 10 లోగా దరఖాస్తు చేసుకోవాలి... జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు

ఖమ్మం, జూన్ 25:లోకల్ గైడ్ :ఇంటర్మీడియట్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్(ఎం.పీ.హెచ్.డబ్ల్యూ-ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో మార్చి 2022 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 10 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

## అంగన్వాడి టీచర్, హెల్పర్ ఉద్యోగాల భర్తీలో ఇంటర్వ్యు విధానాన్ని రద్దు చేయాలి



నారాయణపేట జూన్ 25:రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 15,982 అంగన్‌వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియలో 3,100 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు, 12,882 అంగన్‌వాడీ సహాయకుల పోస్టులు ఉన్నాయని టి ఆర్ ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిం చడం వల్ల పక్షపాతం, రాజకీయ జోక్యం, అవినీతికి అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.అభ్యర్థుల విద్యార్హతలు, సాధించిన మార్కులు, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా పూర్తిగా మెరిట్ పద్ధతిలోనే ఎంపికలు చేపట్టాలని కోరారు. ఇంటర్వ్యూ విధానం వల్ల అర్హులైన మహిళలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, స్థానిక స్థాయిలో వివాదాలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగ మహిళలు ఈ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో ప్రభు త్వం పారదర్శకమైన విధానా న్ని అనుసరించాలని సూచిం చారు. మెరిట్ ఆధారంగా ఎంపికలు నిర్వహిస్తే మాత్ర మే నిజమైన అర్హులకు న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం 15,982 అంగన్‌వాడీ పోస్టుల భర్తీలో ఇంటర్వ్యూ విధానాన్ని రద్దు చేసి, విద్యార్హతలు, మెరిట్ మార్కుల ఆధారంగా మాత్ర మే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సర్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.




ఘనంగా 2 కే రన్ నారాయణపేట జూన్ 25:స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పిలుపు నిచ్చారు.చనిపోయిన వ్యక్తుల పేర్లు, డబుల్ ఓట్లను తొలగించడమే సర్ ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె పేర్కొ న్నారు. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్య క్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం 2 కే రన్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రారంభ మైన ఈ రన్ పట్టణంలోని సత్య నారాయణ చౌరస్తా వద్ద ముగిసింది. ఈ 2కే రన్ కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రియాంక కలెక్టరేట్ ఆవరణ లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఓటర్ల పేర్లు తొలగించేందుకు కాదని, ఓటరు జాబితా మరింత ప్రామాణికంగా రూపొందించేందుకు చేపడుతున్న ప్రక్రియ అని ఆమె తెలిపారు. గురువారం నుంచి వచ్చే నెల 24 వరకు ఈ ప్రక్రియ కొన సాగుతుందని చెప్పారు. జిల్లాలోని ప్రతీ ఓటరుకు బూత్ స్థాయి అధికారులు ( బీ ఎల్ వో లు) వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఓటర్లు ఆ ఫారాలు నింపి తిరిగి సమ ర్పించడం ద్వారా తమ పేరు ఓటరు జాబితాలో కొనసా గుతున్నట్లు నిర్ధారించు కోవాలని సూచించారు. నిజమైన ఓటరు జాబితా తయారు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని, నెల రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. 2 కే రన్ లో పాల్గొన్న వారందరికీ ఈ సందర్భంగా ఆమె ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డీఎస్పీ నల్లపు లింగయ్య, కలెక్టరేట్ ఏవో అనిల్, డీ వై ఎస్ వో వెంకటేష్ శెట్టి, డీ పీ ఆర్ వో రషీద్, సీ. ఐ. శివ శంకర్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, వివిధ శాఖల అధికారులు, వ్యాయామ ఉపాధ్యా యులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన శివారెడ్డి



నారాయణపేట జూన్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి): నారాయణపేట శాసనస భ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి,మాజీ డీసీసీ సభ్యులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పేరపల్ల గ్రామశీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ శరణప్ప, పెరపల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు ఉపసర్పంచ్ రేణుకా మోహన్ చారీ ,నారాయణ పేట నియోజకవర్గ అసెంబ్లీ సెక్రటరీ కార్తీక్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శంకర్, వార్డ్ సభ్యులు, గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు, నర్సింలు, మహిపాల్ రెడ్డి, వెంకటప్ప, బాలు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు,

# ఏపీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఇంప్లాంట్ సెంటర్ ఘన ప్రారంభం



హైదరాబాద్ జూన్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఏపీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఙ ఇంప్లాంట్ సెంటర్ 40వ శాఖను నానక్‌రామ్‌గూడలో ఘనంగా ప్రారంభించిన సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు లిలిడా. కడియాల రాజేంద్ర, డా. కడియాల విద్య ,డా. కె. సుజాత రెడ్డి మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందిస్తున్న తమ సంస్థ నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాల్లో విజయవంతంగా సేవలు అందిస్తోందని తెలిపారు.ఈ నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి గౌరవ అతిథిగా, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ప్రత్యేక అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. కడియాల రాజేంద్ర మాట్లాడుతూ, తమ ఆసుపత్రుల్లో అత్యాధునిక కార్పొరేట్ స్థాయి డెంటల్ టెక్నాలజీ, ప్రపంచ స్థాయి పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, ప్రత్యేకనైపుణ్యం కలిగినసిబ్బంది తోసేవలుఅందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం అనేక ఆసుపత్రులు పాత సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తుండగా, తమ ఆసుపత్రుల్లో అత్యాధునిక డిజిటల్ డెంటిస్ట్రీ వ్యవస్థలను అందుబాటులో ఉంచామని చెప్పారు.ఆసుపత్రిలో డిజిటల్ ఎక్స్-రేలు, త్రీడీ సి బి సి టి స్కానింగ్, అడ్వాన్స్‌డ్ డెంటల్ ఇంప్లాంట్స్, లేజర్ డెంటిస్ట్రీ, కంప్యూటరైజ్డ్ రూట్ కెనాల్ చికిత్సలు, డిజిటల్ స్మైల్ డిజైనింగ్, ఆధునిక స్టెరిలైజేషన్ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆసుపత్రిలో ఉపయోగిస్తున్న పరికరాల గురించి ప్రశ్నించగా, అత్యాధునిక హైటెక్ కార్పొరేట్ స్థాయి పరికరాలు, అంతర్జాతీయ ప్రమాణాలవైద్యసేవలుఅందిస్తున్నామని డా. రాజేంద్ర తెలిపారు.పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన రోగులకు ప్రత్యేక సహాయంఅందించడంతో పాటు, ప్రస్తుతం ప్రారంభోత్సవం సందర్భంగా చికిత్సా రుసుములపై ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజల విశ్వాసమే తమ సంస్థ విజయానికి కారణమని, తమ ఆసుపత్రులు ప్రజల నమ్మకాన్ని పొందిన సంస్థలుగా ఎదిగాయని పేర్కొన్నారు.నానక్‌రామ్‌గూడలోని అపోలో హాస్పిటల్ ఎగ్జిట్ గేట్ సమీపంలో ప్రారంభమైన ఈ నూతన శాఖ ద్వారా మరింత మంది ప్రజలకు అత్యుత్తమ దంత వైద్య సేవలు అందించగలమనే ఆనందాన్ని డా. కడియాల రాజేంద్ర, డా. కడియాల విద్య, డా. కె. సుజాత రెడ్డి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన శాఖ ప్రారంభోత్సవాన్ని అభినందించారు.

# చెత్త పై చిత్తశుద్ధి ఏది... ఎవరి నిర్లక్ష్యం ప్రశ్నించిన కౌన్సిలర్ కాకర్ల



నారాయణపేట, జూన్ 25(లోకల్ గైడ్ ప్రతినిధి)నారాయణపేట పట్టణంలోని మూడో వార్డు లో ఎక్కడి చెత్త అక్కడనే దర్శనమి స్తుందని వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల నుండి మూడో వార్డుకు చెత్త వాహ నాలు రాకపోవడంతో వార్డు లో ఎక్కడ చెత్త అక్కడనే తిష్ట వేసిందని అన్నారు. వార్డులో చెత్త దర్శనం ఇవ్వ డం ఈ నిర్లక్ష్యానికి కారణం అధికారుల నిర్లక్ష్యమా లేక పాలకవర్గం నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. గత రెండు నెలల క్రితం వార్డులో చెత్తను తొలగించేందుకు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం సమర్పించిన స్పందించ కపోవడం ఎంతవరకు సమంజసమనిఅన్నారు.అంతేకాకుండా గత నెల రోజుల నుండి వార్డులోని చెత్త వాహ నాలు రాకపోవడంతో కాలనీ ప్రజలు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తున్నారని దీంతో వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడుతారని పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి మూడో వార్డుకు ప్రతినిత్యం చెత్తను తీసుకువెళ్లే వాహ నాలను పంపించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడ కుండా వైద్యాధికారులు ఎన్నో జాగ్రత్తలు ప్రజలకు వివరిస్తున్నారని దీంతో వార్డులో ఎక్కడి చెత్త అక్కడే ఉంటే ఆ చెత్త నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఎంతై నా ఉందన్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మూడవ వార్డుకు ప్రతినిత్యం చెత్త వాహనాలు వచ్చే విధంగా చూడాల్సిం దిగా కోరారు.అదేవిధంగా వాటిలోని చెత్తను ఎప్పటి కప్పుడు తొలగించేందుకు మున్సిపల్ అధికారులు కార్మికులను పంపించా ల్సిందిగా కోరారు. గతంలో కూడా మున్సిపల్ కమిషనర్ కు విన్నవించినా కూడా స్పందన కనిపించడం లేదని పేర్కొన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా చూడా ల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ అన్నారు.

# ఎమర్జెన్సీ యోధులకు సన్మానం

నారాయణపేట జూన్ 25(లోకల్ గైడ్ ప్రతినిధి):దేశంలో 1975 జూన్ 25న అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడి ఏడాది పాటు కఠిన కారాగార శిక్ష అనుభవించిన నారాయణపేట జిల్లా ఎమర్జెన్సీ యోధులను గురువారం ఊట్కూర్ మండల కేంద్రంలోని శిశు మందిరంలో ఘనంగా సన్మానించారు.ఎమర్జెన్సీ యోధులు జి. నింగిరెడ్డి, నాగురావు నామాజీ, శేషప్ప, భీంశప్ప, రమేశ్‌లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఎమర్జెన్సీ కాలంలో దేశవ్యాప్తంగా లక్ష మందికి పైగా ప్రజాస్వా మ్యవాదులు జైలుశిక్షలు అనుభవించిన విషయాన్ని వక్తలు గుర్తుచేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు చేసిన వారి త్యాగాలు చిరస్మరణీ యమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎం.భాస్కర్,భరత్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ... ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్



ఖమ్మం, జూన్ 25:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు జూన్ 29న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం న్యూ ఎరా హై స్కూల్ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

# జగదేవ్‌పూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.. ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశం

## సమీకృత మండల కార్యాలయ సముదాయం పరిశీలన -- దుద్దేడలో ఇంటింటి ఓటరు సర్వే తనిఖీ



లోకల్ గైడ్ సిద్దిపేట జూన్ 25:జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని సమీకృత మండల కార్యాలయ సముదాయాన్ని, కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి ఓటరు సర్వే ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జగదేవ్‌పూర్ సమీకృత మండల కార్యాలయ సముదాయానికి తొలిసారిగా విచ్చేసిన కలెక్టర్‌కు తహసీల్దార్ నిర్మల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయాలు, వీసీ హాల్, మీటింగ్ హాల్ తదితర గదులను పరిశీలించిన కలెక్టర్, సిబ్బంది సౌకర్యవంతంగా పనిచేసేలా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు.ఐఓసీ కింద కేటాయించిన మిగతా కార్యాలయాలు కూడా త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించడంతో పాటు భూభారతి పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని తహసీల్దార్‌కు సూచించారు.అంతకుముందు జగదేవ్‌పూర్ మండల పరిధిలోని 41 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్, ఆక్రమణలు జరగకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.అనంతరం కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఇంటింటి సర్వేను పరిశీలించిన కలెక్టర్, జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను సమర్పించాలని సూచించారు.జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని స్పష్టం చేశారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరించాలని, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఓటర్లు తమ వద్దకు వచ్చే బీఎల్వోలకు సహకరించి అవసరమైన వివరాలు, పత్రాలను అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ చంద్రకళ, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్లు నిర్మల, మల్లికార్జున్, బీఎల్వోలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఈ నెల 27న జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి

## 5 వేల ఉద్యోగాల ఎంపిక కోసం కిట్స్, వరంగల్ లో జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం, జూన్ 25:లోకల్ గైడ్,,:ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.డి.సి.) ఆధ్వర్యంలో వరంగల్ కౌశల్ మహోత్సవ్ పేరిట కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్ నందు జూన్ 27న (శనివారం) ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం 5000 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇంటర్ ఆపై విద్యార్హతలు ఉండి ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# టీజేఎస్ స్వామి సోదరి వివాహ వేడుకలో పాల్గొన్న కోదండరాం, చెరుకు శ్రీనివాస్ రెడ్డి

## దుబ్బాకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్ దుబ్బాక, జూన్ 25:దుబ్బాక మున్సిపాలిటీ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన టీజేఎస్ స్వామి సోదరి పల్లవి--నాగరాజు వివాహ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యుడు కోదండరాం, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఏఎంసీ చైర్మన్ కొంగర రవి, కౌన్సిలర్ తునికి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్ర రాజిరెడ్డి, శ్రీరామ్ నరేందర్, ఐరేని సాయితేజ గౌడ్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, మల్లారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ నాయకులు మల్లు గారి రామచంద్రారెడ్డి, దుబ్బాక ఆత్మ కమిటీ డైరెక్టర్ దాసారం లక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ కుమార్తె సుమలత, ఎన్ఎస్‌యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

## వనపర్తి సెగ్మెంట్ కాం గ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూన్ 25 : జూన్ 25 నుంచి ప్రారంభమైన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( సర్ ) కార్యక్రమాన్ని వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు . అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాలలో ఉన్న తప్పుల సవరణ, నకిలీ ఓట్ల గుర్తింపు , తొలగింపు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు ఉండేలా చూడటం మనందరి బాధ్యత, కర్తవ్యమన్నారు . ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్లను గుర్తించడం, ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిచేయించడం, మరణించినవారి లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్లను గుర్తించి ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. ప్రతి బూత్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ఓటరు జాబితా స్వచ్ఛంగా, పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేకుండా ఉండేలా కృషి చేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్‌కు నో చెప్పండి.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి : కలెక్టర్ హైమావతి

## సిద్దిపేటలో మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 25:మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి విద్య, ఉపాధి, లక్ష్యసాధనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన ర్యాలీ మరియు సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే సందేశంతో నిర్వహించిన ర్యాలీ పాత బస్టాండ్ వరకు వెళ్లి తిరిగి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు కొనసాగింది.ర్యాలీలో అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన నినాదాలు చేశారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలు, కుటుంబాలు మరియు సమాజంపై ఏర్పడే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్ అందుబాటులో ఉందని తెలిపారు. డ్రగ్స్ రహిత సిద్దిపేట జిల్లా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచిందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు, యువత ఎలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణకు సహకరించాలి డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి

గండిపేట్, జూన్ 25 (లోకల్ గైడ్): ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం నార్సింగ్ సర్కిల్ పరిధిలోని ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ అయిన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... బూతు స్థాయి అధికారులతో కలసి ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ పారము అందించారు, దీనికి గ్రేటర్ కమ్యూనిటీ, అపార్ట్మెంట్ వాసులు, బిఎల్ఓ లకు ప్రతి ఒక్కరు సహకరించి ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అయితే సమగ్ర ప్రత్యేక సవరణ గురించి ఓటర్లకు ఎటువంటి సందేహాలు ఉన్నా సర్కిల్ కార్యాలయం ముందు హెల్ప్ డెక్స్ ఏర్పాటు చేయబడినది ఇట్టి హెల్ప్ డెస్క్ ను 9959912483, 6305208497, 9666894787, 9030598708 నంబర్లలో సంప్రదించవలసినదిగా కోరారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి సైబరాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్: సృజన



గండిపేట్, జూన్ 25 (లోకల్ గైడ్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సైబరాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ సృజన అన్నారు. గురువారం నార్సింగి సర్కిల్ పరిధిలోని నేక్నంపూర్ డివిజన్ పలు కాలనీలను ఆమె సందర్శించారు. వర్షాకాల నేపథ్యంలో తాగునీరు, వీధి దీపాలు, నీటి నిలువ, అండర్ డ్రైనేజ్, వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ సృజన మాట్లాడుతూ.... అండర్ డ్రైనేజ్ , తాగునీరు సరఫరా, కరెంటు వీధి దీపాలు, రోడ్డు వెడల్పులు, పార్కు అభివృద్ధి పనులను పరిష్కరించుటకు తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ అధికారులు సిటిజన్ కౌన్సిలింగ్ అధ్యక్షులు కార్యదర్శులు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# కార్మికులందరికీ ప్రభుత్వ సెలవు దినాలు రాష్ట్ర మున్సిపల్ సంఘ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి




గండిపేట్, జూన్ 25 (లోకల్ గైడ్ ): ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ 15 రోజుల క్యాజువల్ సెలవు దినాలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జీవోను విడుదల చేసినట్లు రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి 15 క్యాజువల్ సెలవు దినాలను అలాగే పండుగ సెలవులను అమలు చేయాలని కోరమని ఆయన తెలిపారు. దీనికి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు అధికారులు ఈనెల 19న సర్కులర్ నెంబర్ 1906 /ఎెస్/బి1 జిహెచ్ఎంసి 256 విడుదలను జారీ చేయడం జరిగిందని తెలిపారు. దీనికి జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న అన్ని విభాగాల లో కార్మికులకు 15 క్యాజువల్ లీవులు మహిళా కార్మికులకు 120 రోజుల ప్రసూతి సెలవులను అలాగే ఎనిమిది పండుగ సెలవులను డిప్యూటీ కమిషనర్లుకు జోనల్ కమిషనర్లుకు అమలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ అధికారులకు ఈ సందర్భంగా కార్మికుల తరఫున యూనియన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

## గణన ఫారంలో కుటుంబ వివరాలు నమోదు చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ టౌన్ శ్రీనివాస్, జూన్25(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ, ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిపిలుపునిచ్చారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తన కుటుంబ సభ్యుల వివరాలను ఇంటింటి గణన ఫారంలో స్వయంగా నమోదు చేసి బూత్ లెవల్ అధికారులకు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 25 నుంచి జూలై 24 వరకు ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటి గణన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించడంతో పాటు గణన ఫారాలను అందజేస్తారని చెప్పారు.అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, కుటుంబ వివరాలు, ఇతర సమాచారంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు సరైన సమాచారాన్ని అందించి, గణన ఫారాలను పూర్తిగా నింపి ఇవ్వాలని సూచించారు.ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతం కావడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడం ద్వారా ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా మారుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ ఎన్నికల నాయబ్ తహసీల్దార్ విఠల్,ఆర్ ఐ దశరథ రాంరెడ్డి, సుపర్వైజర్ , బి ఎల్ ఓ విజయ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
జనరల్ న్యూస్
శుక్రవారం -26- జూన్ - 2026

## జులై 1 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలి .

## ---- ఫారాలను నింపే విధానంపై ఓటర్ల కు అవగాహన కల్పించాలి.

--- వనపర్తి జిల్లాలో ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

(ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూన్ 25 జులై 1 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలని వన పర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. గురువారం వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీ ల్లో ప్రారంభమైన ఎస్ ఐ ఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించిన్నట్లు చెప్పారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జూలై 1వ తేదీలోపు జిల్లాలో ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేసే సమయంలో ఓటర్లకు వాటిని పూరించే విధానాన్ని కూడా బీఎల్ఓలు తెలియజేయాలన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూరించిన తర్వాత తిరిగి సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు కూడా బీ ఎల్ ఓ లతో సమన్వయము చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, పెబ్బేరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రమోదిని, వైస్ ఛైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, తహసీల్దార్ లు రమేష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఎన్నికల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ‘ఎస్.ఐ.ఆర్’ శ్రీకారం కలెక్టర్ రాజర్షి షా,



అదిలాబాద్ జిల్లా జూన్ 24 లోకల్ గైడ్ నేటి నుంచి జూలై 24 వరకు ఇంటింటికీ బూత్ స్థాయి అధికారులు అపోహలు నమ్మొద్దు.. నిజమైన ఓటర్ల పేర్లు తొలగించం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ఓటర్ల జాబితాలో లోపాలను సవరించి, పారదర్శకమైన జాబితాను రూపొందించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ఆదిలాబాద్ జిల్లాలో ‘ఎస్.ఐ.ఆర్’ ప్రక్రియ గురువారం నుండి అధికారికంగా ప్రారంభమైంది. ఈ ప్రత్యేక ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ) నేరుగా ఓటర్ల ఇళ్లకు వస్తారని ఆయన పేర్కొన్నారు.స్వయంగా ఓటు వివరాలు సరిచూసుకున్న కలెక్టర్ఈ ప్రచారంలో భాగంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ స్వయంగా తన ఓటు వివరాలను పరిశీలించుకున్నారు. బి.ఎల్.ఓ కలెక్టర్ నివాసానికి రాగా.. ఆయన రీప్రింటెడ్ ఎనిమరేషన్ ఫామ్ ద్వారా తన ఓటు వివరాలను క్షుణ్ణంగా సరిచూసుకున్నారు. గతంలో 2002 ఓటర్ జాబితా ప్రకారం ఉన్న తన వివరాలను నమోదు చేసి, ఒక స్పష్టమైన ఫోటోను జతపరిచి బి.ఎల్.ఓకు అందజేశారు.కలెక్టర్ తన పాత జ్ఞాపకాలను పంచుకుంటూ:“ప్రస్తుతం నా ఓటు ఆదిలాబాద్‌లోనే ఉన్నప్పటికీ, 2002 నాటికి ఇక్కడ లేదు. అప్పట్లో మా తండ్రి గారి ఓటు బీహార్‌లోని అరరియా జిల్లా, ఫార్బిస్‌గంజ్ నియోజకవర్గంలో ఉండేది. గతంలోనే దానికి సంబంధించిన మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసినందున.. ఇప్పుడు అదే వివరాలను ఫామ్‌లో నింపి బి.ఎల్.ఓకు అందజేశాను. ఆ వివరాలను బి.ఎల్.ఓ వెంటనే ‘బి.ఎల్.ఓ యాప్’ (దీూాాూజూాజూా) లో వెరిఫై చేసి సబ్మిట్ చేశారు.”ప్రస్తుతం సాగుతున్న ఈ ఎనిమరేషన్ ప్రక్రియ ఈ రోజు నుండి జూలై 24వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లలో ఉన్న కొన్ని అపోహలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. తమ తల్లిదండ్రుల ఓట్లు వేరే రాష్ట్రాల్లోనో లేదా ఇతర జిల్లాల్లోనో ఉన్నాయని చెబితే, ఇక్కడున్న తమ ఓటు ఎక్కడ కట్ అయిపోతుందోనని కొందరు భయపడుతున్నారని.. అలాంటి అపోహలను అస్సలు నమ్మవద్దని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన, నిజమైన ఓటర్ల ఓట్లు ఎట్టిపరిస్థితుల్లోనూ తొలగించబడవని స్పష్టం చేశారు.జూలై 31న ‘డ్రాఫ్ట్ రోల్’ విడుదలఈ ఎనిమరేషన్ ఫామ్స్ సమర్పించిన తర్వాత జూలై 31న ‘డ్రాఫ్ట్ రోల్’ (ముసాయిదా ఓటర్ల జాబితా) ప్రచురించబడుతుందని కలెక్టర్ తెలిపారు. అందులో 2002 డేటాబేస్ ప్రకారం వివరాలు నింపి ఇచ్చిన వారందరి ఓట్ల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఓట్ల తొలగింపుపై వస్తున్న వదంతులను ఎవరూ నమ్మవద్దని కోరారు. నిజమైన ఓటర్లందరూ తప్పకుండా ఈ ఎనిమరేషన్ ఫామ్‌ను నింపి, అందులో తమ వివరాలతో పాటు తల్లిదండ్రులు, తాతయ్య, నానమ్మ లేదా గార్డియన్ల ఓట్ల వివరాలను నమోదు చేయాలని సూచించారు. నింపిన ఫామ్‌లలో ఒక కాపీ ఓటర్ వద్ద భద్రంగా ఉంటుందని, మరొకటి బి.ఎల్.ఓకు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌ను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం: కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా జూన్ 24 (లోకల్ గైడ్)మాదకద్రవ్యాల ముప్పు నుండి యువతను రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. గురువారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ‘మిషన్ పరివర్తన్ – నషా ముక్త్ భారత్ సప్తాహ్’ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలోనిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అంతకుముందు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి జడ్పీ సమావేశ మందిరం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీనీ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వ్యసనానికి బానిసైతే బంగారు భవిష్యత్తు చిన్నాభిన్నం కావడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, బాధితులను మార్చేందుకు ‘డవ్’ స్వచ్ఛంద సంస్థ, రిమ్స్ ఆసుపత్రి వేదికగా డీ-అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే రైతు భరోసా, రుణమాఫీ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా నిలిపివేస్తామని, ఇప్పటికే పలువురు నిందితులకు లబ్ధిని నిలిపివేశారని చేశామని స్పష్టం చేశారు. గతంలో ఉన్న నక్సలిజం కంటే ప్రస్తుతం డ్రగ్స్ మహమ్మారి రూపంలోనే పెద్ద ముప్పు పొంచి ఉందన్న డీజీపీ మాటలను ఆయన గుర్తుచేశారు. దీనిని అడ్డుకునేందుకు గ్రామ స్థాయిలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఆరోగ్య పాఠశాల విధానంలో భాగంగా ప్రతి గురువారాన్ని డ్రగ్స్ వ్యతిరేక అవగాహన దినంగా కేటాయించామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ, అవసరమైతే పోలీస్, సంక్షేమ శాఖల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని, జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు.అనంతరం నషా ముక్త్ భారత్ భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసి, డవ్ పునరావాస కేంద్రంలో మార్పుపొందిన బాధితుల కుటుంబాలను కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమం, ర్యాలీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, వైద్యారోగ్యశాఖ అధికారి సాధన, కౌన్సిలర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, యువత, విద్యార్థులు, అంగన్వాడిలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు దూరం.. ప్రగతికి బాటలు:

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా




నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (లోకల్ గైడ్) నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాల దిశగా పయనించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పిలుపునిచ్చారు. ‘మిషన్ పరివర్తన’లో భాగంగా స్థానిక దీక్ష జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన ‘నషా ముక్త్ భారత్ అభియాన్ – వికసిత్ భారత్ కి పెహచాన్’ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత యాంత్రిక జీవనశైలి, ఒత్తిడి కారణంగా యువత మత్తు పదార్థాల బారిన పడుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిస కావడం అంటే జీవితాన్ని నాశనం చేసుకోవడమేనని, దీని నుంచి బయటపడటానికి యువత దృఢ సంకల్పంతో ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు బానిస కాకుండా, విలువైన సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని, గొప్ప శాస్త్రవేత్తలు, సంఘసంస్కర్తల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని హితవు పలికారు.పేదరికం, చదువుల ఒత్తిడి, ఇతరులతో అనవసరమైన పోలికల వల్లే మానసిక ఆందోళనకు గురై యువత తప్పుడు మార్గాల్లో పయనిస్తున్నారని కలెక్టర్ విశ్లేషించారు. వ్యతిరేక ఆలోచనలు రాకుండా, అభ్యాసంలో నిమగ్నమై ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి సందేహాలకు సమాధానాలిచ్చారు. అనంతరం అందరితో కలిసి నషా ముక్త్ భారత్ (మత్తు రహిత భారత్) కోసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి పరశురాం, మానసిక వైద్యులు అల్లాడి సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించేది లేదు

## భూ భారతి దరఖాస్తులను 60రోజుల్లోగా పరిష్కరించాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (లోకల్ గైడ్) కలెక్టరేట్‌లో అన్ని విభాగాల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల సూపరిండెంట్లు, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.భూ భారతి కింద స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశిత గడువు 60 రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి విభాగానికి సంబంధించిన రికార్డులను క్రమం తప్పకుండా పరిశీలించి, ఎప్పటికప్పుడు నవీకరించడంతో పాటు సక్రమంగా భద్రపరచాలని సూచించారు.కలెక్టరేట్ ఉద్యోగుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ధుల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని హెచ్చరించారు. ప్రతి విభాగం పరిధిలోని ఉద్యోగుల వివరాలు, పెండింగ్ అంశాలపై సమగ్ర సమాచారం సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్, వివిధ విభాగాల సూపరిండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 25 (లోకల్ గైడ్)జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో బైంసా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాలను సందర్శించి వాటి ప్రస్తుత స్థితిగతులను పరిశీలించారు. ఈ వారాంతంలో జరగనున్న మంత్రి పర్యటన సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అనంతరం అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి ప్రజలకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అంతకుముందు బైంసా మున్సిపాలిటీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, మున్సిపల్ కమిషనర్ సిద్ధిఖా కుతిజా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని,ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట 30పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు,రిజిస్టర్లు,ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు,అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు,ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తు,ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు అందుబాటులో ఉంటు వైద్య సేవలు అందించాలని తెలిపారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల,అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు.మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు.ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం,తిరిగి సేకరించడం,వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని,ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు,పరిసరాలను పరిశీలించారు.విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు.

## గిరిజన ప్రజలకు సర్ పై అవగాహన కల్పిస్తున్న ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి.....



అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ జూన్ 25 (లోకల్ గైడ్)సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మందమకరందు గురువారం ఉదయం ఇచ్చోడా మండల కేంద్రంలో తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, బి.ఎల్.ఓలు, సూపర్వైజర్లు, జి.పి.ఓ.లు మరియు ఎం.ఆర్.ఐలతో కలిసి ఎస్ఐఆర్-- 2026 2026) కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి గారు బి.ఎల్.ఓ యాప్ ద్వారా లెటర్ నమోదు ప్రక్రియను నిర్ణీత గడువుకి ముందే పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అన్ని మండలాలు, గ్రామస్థాయిలో డేటా నమోదు పనులు సమర్థవంతంగా, పారదర్శకంగా మరియు తప్పులు లేకుండా నిర్వహించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.డిజిటల్ నమోదు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా, ప్రతి సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా ఫీల్డ్ స్థాయిలో బి.ఎల్.ఓలు, సూపర్వైజర్లు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను సమయానికి చేరుకోవాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు సంబంధిత శాఖలు సిద్ధంగా ఉండాలని తెలిపారు.సమావేశం అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కూడా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో వ్యవహరించి ఎస్ఐఆర్--2026 నమోదు కార్యక్రమం విజయవంతం కావడానికి సంపూర్ణ సహకారం అందించాలని ప్రాజెక్టు అధికారి గారు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడం, అర్హులందరి పేర్లు నమోదు కావడం వంటి అంశాల్లో పార్టీల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రాజెక్టు అధికారి సూచనలను పాటిస్తూ, ఎస్ఐఆర్--2026 పనులను సమయపాలనతో పూర్తి చేస్తామని తెలిపారు.

## సర్ పై ఎస్ టి పొలిటికల్ పార్టీ నాయకులతో సమావేశం....




అదిలాబాద్ జిల్లా బోత్ జూన్ 25 (లోకల్ గైడ్)ఈ రోజు ఇచ్చోడా తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమగ్ర సవరణ పై 008- బోథ్ సంబందించిన రాజకీయ నాయకులతో పొలిటికల్ పార్టీ మీటింగ్ ంఱతీ గారూ తీసుకోవడం జరిగింది. అట్టి మీటింగ్ లో ఓటర్ల జాబితా సవరణ మరియు దీూాం ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఎన్యుమరెషన్ పత్రాల పంపిణి మరియు తిరిగి తీసుకోవడం వాటిని ఆన్ లైన్ చేయడం, మరియు మృతి చెందిన వారి పేర్లు , రెండు సార్లు నమోదు అయిన వారి పేర్లు, మరో చిరునామాకు మారిన వారి పేర్లు తొలగించడం గురించి చెప్పడం జరిగింది. మరియు రాజకీయ నాయకులు ూ×=-2026 గురించి అడిగిన సందేహాలకు సమాదానాలు ఇవ్వడం జరిగింది.ఇట్టి మీటింగ్ లో బోథ్ ూజ కి సంబందించిన మొత్తం తహసీల్దార్లు, సూపెర్వైసర్స్, నాయబ్ తహసీల్దార్లు, గిర్ధవార్లూ, గ్రామ పాలనా అధికారులు మరియు ఆయా పార్టీల రాజకీయ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సీయంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా జూన్ 25 (లోకల్ గైడ్) అదిలాబాద్ : పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేద వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన సతీమణి కంది మౌనిక శ్రీనివాస రెడ్డి తో కలిసి లబ్దిదారులకు అందించారు.మొత్తం 12లక్షల80వేల విలువగల చెక్కులు అందించినట్లు తెలిపారు. ఇలాగే తన క్యాంపు కార్యాలయం ద్వారా ఇప్పటివరకు మొత్తం 3కోట్ల 40 లక్షలకు పైగా విలువ గల చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సీఎంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్ ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ ,నాయకులు కొండ గంగాధర్, షాహిద్ అలీ, సుధాకర్ గౌడ్, అన్నపూర్ణ, మహబూబ్ అలీ,రఫీక్, ఎంఏ షకీల్ , మునిగెల విఠల్,అల్లెట్టి నాగన్న, మంచాల మల్లయ్య, రావుల సోమన్న ,సుకేందర్ , బెల్లూరి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి....
## పట్టణంలో ఎక్కడ చూసిన గుంతల మయమైన రోడ్లు...




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలో కాంటా నుండి మొదలుకొని ఏరియా ఆసుపత్రి వరకు కొనసాగిస్తున్న రోడ్ల మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు.గురువారం ఎంసిపిఐ యు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రోడ్ల పనులు పూర్తికాక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని,రోడ్లమీద పెద్ద పెద్ద గుంతలు పడటం వల్ల ద్విచక్ర వాహనాదరులు,ఆటోడ్రైవర్స్ అనేక ఇబ్బందులకు గురి అవుతున్న కూడా మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు.వర్షాల వల్ల రోడ్డు మీద గుంతలలో నీరు నిలిచి ప్రజలకు ఏమైనా ప్రమాదం జరిగితె సంబంధిత ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ చెర్మన్,మున్సిపల్ కమిషనర్ లు స్పందించి రోడ్లు మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్,చింటు,ఆకాష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో 11వ వార్షికోత్సవ పూజలు.వాసవి మాత ఆలయంలో మహాభిషేకం పవిత్ర జలాలతో కలశాభిషేకం



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కరకర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో 11వ వార్షికోత్సవ పూజలను నిర్వహించారు. ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు బిల్ల కంటి హరిబాబు వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కమిటీ అధ్యక్షుడు మిడిదొడ్డి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు పట్టణంలోని ఆర్య వైశ్యులు విశేషంగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రధాన మూలమూర్తికి మహాభిషేకం ధ్వజరోహణం గోపూజ గణపతి పూజ నిర్వహించిన అనంతరం నవగ్రహ క్షేత్రపాలక వాస్తు మండప దేవతలను ఆహ్వానించారు అనంతరం ఉత్సవ మూర్తికి పవిత్ర జలాలతో కలశాభిషేకం విశేష పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యం మూలమంత్ర హోమం తో పాటు నవగ్రహ పూజలు కుంకుమార్చన అనంతరం మహానీరాజనం సమర్పించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు మరియు దేవాలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలల్లో
## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

విద్యాశాఖ కమిషనర్ కు విన్నవించిన నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 25: ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని కోరుతూ నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ యోగితా రానాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని 95% జర్నలిస్టులు వేతనాలు లేకుండానే విధులు నిర్వహిస్తున్నారని వారి దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నత విద్య కల్పించడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కావున ప్...

## జూలై 1న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ... డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

ఖమ్మం, జూన్-25:లోకల్ గైడ్ :తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రి, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు అత్యవసర ప్రాతిపదికన జూలై 1న వాక్-ఇన్-ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందించాలనే ఉద్దేశ్యంతో కేవలం జూలై-2026, ఆగస్టు-2026 నెలలకు మాత్రమే తాత్కాలిక ప్రాతిపదికన ఈ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. మధిర ఏరియా ఆసుపత్రికి ఒకరు, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు ఒకరు చొప్పున మొత్తం ఇద్దరు గైనకాలజీ స్పెషలిస్టులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.ఎంపికైన ప్రతి వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్ తో పాటు ఎంఎస్ ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక పూర్తిగా ఎంఎస్ (ఓబీ & జీ) లో సాధించిన మార్కుల మెరిట్, గైనకాలజీ విభాగంలో గత ప్రభుత్వ సేవల అనుభవం, వాక్-ఇన్-ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా మాత్రమే జరుగుతుందని తెలిపారు.వాక్-ఇన్-ఇంటర్వ్యూ జూలై 1, 2026 తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ), వి. వెంకటాయపాలెం, ఖమ్మంలోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ బీ-2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధ్రువపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్-ఇన్- ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు.పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, ఖమ్మంలోని సూపరింటెండెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని డీసీహెచ్ఎస్ డా. కె. రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ.





బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు,నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులకు సుమారు 400మందికి ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు.అల్పాహార దాత ముడి మడుగుల శంకర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఆయన సతీమణిని తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రంగ రామన్న,ప్రధాన కార్యదర్శి కంటెవాడ నాగేష్ కుమార్,రత్నం రాజం,గెల్లి జయరాం యాదవ్,గంట శ్రీనివాస్,రత్నం ఐలయ్య,భోగ శ్రీనివాస్,గరిగె రాజ్,కుమార్,ముత్తె వెంకట్ రాజం,కుమ్మరికుంట శ్రీనివాస్,ఎలిగేటి నరసింహులు,ఎలిగేటి మల్లేష్,నాగుల లింగయ్య,భీముని కనకయ్యగౌడ్,కందుల సత్తయ్య,ఏనుగు నరేష్,పాంచాలపు శ్రీనివాస్,కోయాడ శంకర్ గౌడ్,గురు స్వామి,డోలి సుకుమార్,గైని మల్లేష్,కుంభం ఓదెలు,ఆయన మిత్ర బృందంతో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన ర్యాలీ




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 25: ఎఅంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దినోత్సవం సందర్భముగా జూన్ 25 న నిజామాబాదు పాత కలెక్టర్ మైదానము నుండి న్యూ అంబేద్కర్ భవన్ మీటింగు హాలు వరకు గురువారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. న్యూ అంబేద్కర్ భవన్ మీటింగు హాలు నందు జిల్లా స్థాయి కార్యాక్రమమును నిర్వహించారు . ఇట్టి కార్యక్రమములో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి సౌందర్య , విచ్చేసి అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై




పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, యువతకు సందేశాన్ని, పలు సూచనలు చేశారు . తదుపరి మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై రాష్ట్ర కార్యాలయము తెలంగాణ ప్రభుత్వము సరఫరా చేసిన గోడ ప్రతులను ముఖ్య అథితుల చే ఆవిష్కరింప చేశారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా సంక్షేమ అధికారిణి డి. సౌందర్య , జిల్లా ప్రొబేషన్ ఒ ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, ఇండియన్ సైకియార్టిక్ సొసైటీ తెలంగాణా బ్రాంచ్ జనరల్ సెక్రెటరీ, ప్రొఫెసర్ డా.ఆకుల విశాల్ , డాక్టర్ కేశవులు, డాక్టర్ రవితేజ, సిడిపివో ఐసీడీస్ నిజామాబాదు అర్బన్ గాలి విజయ లక్ష్మి , రూరల్ సిడిపివో ఫర్హత్ , ఆర్మూర్ సిడిపివో భార్గవి , బోధన సిడిపివో నందిని, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది నదీమ్, హెచ్ ఇ వో వెంకటేశ్వర్లు , డీ డబ్ల్యూ వో సిబ్బంది, జిల్లా మైనారిటీ రెసిడేన్షియల్ పాఠశాల, కళాశాల, జి జి కాలేజీ ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విద్యార్థులు, ఎస్ ఎస్ ఆర్ జూనియర్, డిగ్రీ కాలేజీ ,అల్ ఫోర్డ్స్ కాలేజీ , కాకతీయ కళాశాల మరియు ఇతర ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, సూపర్వైజర్లు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది, రాష్ట్ర స్థాయి నుండి నియమించబడిన కమ్యునిటీ కో-ఆర్డినేటర్ షేఖ్ వసీం తదితరులు పాల్గొన్నారు. చివరగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతిజ్ఞను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణకు అందరూ సహకరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంటింటి సర్వే ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 25 : పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం అమలు చేస్తున్న ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు జిల్లాలో అందరూ సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూలును అనుసరిస్తూ ఎస్.ఆర్.ఐ ప్రక్రియ అమలులో భాగంగా బూత్ లెవెల్ అధికారులు (బీ.ఎల్.ఓ) గురువారం నుండి ఇంటింటి సందర్శనకు శ్రీకారం చుట్టారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే కొనసాగనుంది. ఇందులో భాగంగా బీ.ఎల్.ఓ రుక్మిణి, సూపర్వైజర్ హరీష్ రెడ్డిలు గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసు (నివాసం)లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని కలిసి ఎన్యుమరేషన్ ఫారంలు అందించారు. వీటిని పూరించి, ఒక ఫారంను తిరిగి ఇవ్వాల్సిందిగా కోరారు. కలెక్టర్ నివాసాన్ని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారం అందించినట్టుగా ఆన్ లైన్ ద్వారా బీ.ఎల్.ఓ మొబైల్ యాప్ లో అప్ డేట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం కరెక్ట్ గా నింపే విధంగా చూడాలని బీ.ఎల్.ఓలకు సూచించారు. ఈ ప్రక్రియలో తహసిల్దార్ వినయ్ సాగర్ పాల్గొన్నారు.

## మత్తుకు బానిస అయితే జీవితం చిత్తు

ఎస్ఐ అశోక్ బాబు




మాగనూరు జూన్ 25(లోకల్ గైడ్ ), :మత్తు కు బానిస కావొద్దని అయితే జీవితం చిత్తు అవుతుందని మాగనూర్ ఎస్సై అశోక్ బాబు అన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ చేపడు తున్న అవగాహన కార్యక్ర మాల్లో భాగంగా మాగనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై అశోక్ బాబుబిఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, గంజా యి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస అయితే వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా విద్య, కుటుంబ జీవితం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల మానసిక సమస్యలు, నేర ప్రవృత్తి ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువ గా ఉంటాయని తెలిపారు.పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్‌కు సంబంధి చిన సమాచారం అందించేం దుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1908 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.యువత తమ జీవితాలను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవ డంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

## నారాయణపేట డిపోక నూతన డిపో మేనేజర్‌గా రామ్ మోహన్ బాధ్యతల స్వీకరణ




నారాయణపేట జూన్ 25:(లోకల్ గైడ్ ),నారాయణపేట డిపో నూతన డిపో మేనేజర్‌గా రామ్ మోహన్ నియమితులయ్యారు. హకీంపేట్ డిపోలో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన అనంతరం నారాయణపేట డిపో మేనేజర్‌గా బదిలీ అయ్యారు. గురువారం నారాయణపేట డిపో ఇన్‌చార్జి డిపో మేనేజర్ రాజయ్య నుండి రామ్ మోహన్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, అధికారులు నూతన డిపో మేనేజర్ కు స్వాగతం పలికారు.డి ఎం.మాట్లాడుతూ విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షిం చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించ డం, సంస్థ అభివృద్ధికి కృషి చేయడం తన ప్రాధాన్యత అని తెలిపారు.

## ఆగస్టు మొదటివారం నాటికి యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి
### ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సీతారామ ద్వారా గోదావరి సాగునీరు సరఫరా
### యాతాలకుంట టన్నెల్ లోపలికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించిన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు



ఖమ్మం, జూన్ -25:లోకల్ గైడ్ :సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలక భాగమైన యాతాలకుంట టన్నెల్ నిర్మాణం, లైనింగ్ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తిచేసి గోదావరి జలాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం సత్తుపల్లి మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సందర్శించారు. టన్నెల్ లోపలికి నడుచుకుంటూ వెళ్లి పనుల పురోగతి, లైనింగ్ నిర్మాణం, భద్రతా ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలను పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి పనుల వేగంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, యాతాలకుంట టన్నెల్ నిర్మాణ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. యాతాలకుంట టన్నెల్ పూర్తి కావడం ద్వారా సత్తుపల్లి ట్రంక్ కాలువకు గోదావరి జలాలు చేరి సత్తుపల్లి నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. టన్నెల్ పూర్తయిన వెంటనే రుద్రాక్షపల్లి, బేతుపల్లి ప్రాంతాలతో పాటు ఎన్టీఆర్ ప్రధాన కాలువకు నీటి సరఫరా సులభతరం అవుతుందని తెలిపారు.రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలించి ఆయకట్టు రైతులకు నీటి కొరత లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా వ్యవసాయాభివృద్ధికి విశేష అవకాశాలు ఏర్పడతాయని వివరించారు.యాతాలకుంట టన్నెల్ పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదనంగా సుమారు లక్ష ఎకరాలకు సాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. దీంతో రైతులు పంటలు సాగు చేసే అవకాశం కలుగుతుందని, వ్యవసాయ ఉత్పాదకతతో పాటు రైతుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు.టన్నెల్ నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి ఇరిగేషన్ శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, మరింత వేగంపెంచి మిగిలిన లైనింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రెండు వైపులా అదనపు యంత్రాలు, సిబ్బందిని వినియోగించి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.పనుల అమలులో ఎదురయ్యే సాంకేతిక, పరిపాలనా లేదా ఇతర సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు దాటకుండా పనులు పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికే గోదావరి జలాలు బేతుపల్లి చెరువు, సత్తుపల్లి ఆయకట్టు ప్రాంతాలకు చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పనులను మరింత వేగవంతం చేసి ఆగస్టు లోపల పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు.టన్నెల్ నిర్మాణ సమయంలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పనుల ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ టన్నెల్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరిక్షిత్ మెహ్రా, చీఫ్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. కృష్ణ, ఇంజినీరింగ్ సిబ్బంది, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి ఇన్వెస్టర్ సెరిమనీ లో చైర్మన్ జైపాల్




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్, మదీనాగూడ శాఖలో ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ఇన్వెస్టర్ సెరిమనీకి ముఖ్య అతిథిగా లెఫ్టినెంట్ కల్నల్ అరవింద్ కుమార్ రెడ్డి, కమాండింగ్ ఆఫీసర్, 1(౧) ఆర్టిలరీ బ్యాటరీ, తెలంగాణ ఎన్ సి సి పాల్గొన్నారు, విశిష్ట అతిథులుగా అరుణ్ కుమార్, శ్రీమతి నందిత ప్రకాష్, పాఠశాల వ్యవస్థాపకులు




చైర్మన్ జయపాల్, డైరెక్టర్లు అనన్య,అవినాష్, ప్రిన్సిపాల్ నళిని పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ ఇన్వెస్టిచర్ సెరిమనీ అనేది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఒక ముఖ్యమైన కార్యక్రమం. ఈ రోజు ఎన్నికైన విద్యార్థి నాయకులు తమ బాధ్యతలను స్వీకరించి, పాఠశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతిజ్ఞ చేయబోతున్నారని తెలిపారు నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను వేదికపై ఆహ్వానించి బ్యాడ్జీలు మరియు సాష్‌ల ప్రదానం చేశారు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి మార్గదర్శకత్వం వహించిన ఎస్.ఎం. రాజీవ్ సర్, సి/ఓ గీతా జోసెఫ్, 7(౧) గర్ల్స్ బెటాలియన్ ఎన్ సి సి తెలంగాణ, 2/ఓ రవి కుమార్ 1(౧) ఆర్టిలరీ బ్యాటరీ ఎన్ సి సి హైదరాబాద్ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## శానిటేషన్ మరియు స్వీపింగ్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

- జిల్లా కోఆర్డినేటర్ ఎం సునీత



ఖమ్మం, జూన్ 25: లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలోని ఖమ్మం డిగ్రీ కళాశాల, టేకులపల్లి, అంబేద్కర్,దానవాయిగూడెం ,కూసుమంచి ,మధిర, నేలకొండపల్లి , అడవిమల్లేల, ఎర్రుపాలెం, కల్లూరు, వైరా, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర, పాఠశాల కళాశాలలో స్వీపింగ్ తో పాటు శానిటేషన్ నిర్వహణపై అర్హత కలిగిన ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎం.సునీత గారు ఓ ప్రకటనలో తెలిపారు ఈ విద్యాసంవత్సరం నకు సంబంధించిన టెండర్ల దరఖాస్తు ఫారాలు ఈనెల 27నుండి 29వ తేదీ వరకు పని దినములలో టేకులపల్లి టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఎస్ జూనియర్ కళాశాల బాలికల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు మొత్తాన్ని ఎస్బిఐ బ్యాంకులో డీడీ రూపంలో చెల్లించాలని సూచించారు 30వ తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్లను తెరవనున్నట్లు తెలిపారు.

## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



లోకల్ గైడ్' ఖమ్మం వైద్య సేవలు, సదుపాయాలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యతపై సమీక్ష రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేదని అధికారులకు స్పష్టంఆదేశంకార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలోని వీడివో కాలనీలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన మంత్రి

## అర్బన్ పోలీస్ స్టేషన్ ఖమ్మం..



లోకల్ గైడ్' ఖమ్మంమాదక ద్రవ్యాల ఉచ్చులో పడొద్దు : టౌన్ ఏసీపీ రమణమూర్తిమాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. జూన్ 26 న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలు లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో టౌన్ ఏసీపీ పాల్గొని మాట్లాడుతూ..ఖైదీలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, దుష్పరిణామాలు వాటి నుంచి విముక్తి పొందే మార్గాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. జైలు జీవితం నుండి బయటపడిన తర్వాత వారు ఆరోగ్యకరమైన, నేరరహిత జీవితాన్ని గడపడానికి కౌన్సెలింగ్ అవసరమన్నారు. ముఖ్యంగా చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు తప్పవని సూచించారు.మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అంది స్తామన్నారు.కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ శ్రీధర్, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, జైలర్ సక్రూ, తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు'కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించునున్న మంత్రి తుమ్మల



(లోకల్ గైడ్' సత్తుపల్లి)సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంసూరు మండల పరిధిలోని కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించనున్నారు. ఖమ్మం జిల్లాలో తొలి పామాయిల్ ఫ్యాక్టరీగా శరవేగంగా నిర్మాణం జరుగుతున్న ఈ ఫ్యాక్టరీ పనులను మంత్రి తుమ్మల పరిశీలించనున్నారు. గత సంవత్సరం ఉగాది రోజున శంకుస్థాపన చేయబడిన ఈ ఫ్యాక్టరీ నిర్మాణపు పనులు వేగంగా జరుగుతున్నాయి.ఈ ఫ్యాక్టరీ ని అతి త్వరలో ప్రారంభించి ఖమ్మం జిల్లా పామాయిల్ రైతులుకు అందించాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల ఉన్నారు. ఈ కల్లూరుగూడెం ఫ్యాక్టరీ ప్రారంభమైతే వేంసూరు సత్తుపల్లి పెనుపల్లి తల్లాడ వైరా కల్లూరు మండల పామాయిల్ రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్ విజయ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. రేపు సాయంత్రం మూడు గంటలకు మంత్రి తుమ్మల కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పనులను పరిశీలించనున్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక అమలులో నిజామాబాద్ జిల్లా భేష్

సమీక్ష సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా

ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం

ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 25 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో నిజామాబాద్ జిల్లా పనితీరు ఎంతో భేషుగ్గా ఉందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యోగితారాణా ప్రశంసించారు. ఒక్కో శాఖ వారీగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలతో పాటు మానవీయ కోణంలో వినూత్న కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తేవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిజామాబాదు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించగా, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా హాజరయ్యారు . ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అమలు చేసిన కార్యక్రమాల గురించి కలెక్టర్ ఇలా త్రిపాఠి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయగా,జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమాల ప్రగతి నివేదికను తిలకించిన స్పెషల్ ఆఫీసర్ యోగితారాణా, జిల్లా కలెక్టర్ ను, ఆయా శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ఒకే రోజు 3304 ఇందిరమ్మ గృహాలలో లబ్దిదారులచే సామూహిక గృహ ప్రవేశాలు చేయించడం, ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విస్తృత స్థాయిలో శ్రమదానం నిర్వహించడం, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఆరోగ్య శిబిరాలు, స్పెషల్ క్యాంప్ లు చేపట్టడం, ట్రాన్స్ జెండర్ల సమస్య పరిష్కారానికి కలెక్టర్ మానవీయ కోణంలో చొరవ చూపుతూ కృషి చేయడం తదితర కార్యక్రమాలను నిర్వహించడం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు . దీనిని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, ఆ దిశగా ఎంతో సమర్థవంతులైన జిల్లా అధికారులు కృషి చేస్తూ, నిజామాబాద్ కు విశిష్ట గుర్తింపు తెస్తారనే నమ్మకం ఉందని అన్నారు. గతంలో తాను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా కొనసాగిన సమయంలో ఉపాధి హామీ, ఈ-నామ్, హరితహారం తదితర కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు నిజామాబాద్ ను అగ్రభాగాన నిలిపారని, జాతీయ స్థాయిలో అవార్డులు వరించాయని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఇదే తరహాలో కృషి చేస్తూ, జిల్లా యంత్రాంగం ప్రతిష్టను ఇనుమడింపజేయాలని సూచించారు . రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, ప్రజలకు పాలనను చేరువ చేసేందుకే ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును రాష్ట్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, అద్దె బస్సుల నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతోందని పేర్కొన్నారు . గ్రామాల్లో , పట్టణాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగానిదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని, ఆయా ప్రాంతాలలో మెరుగైన విద్యా విధానం గురించి అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులతో కూడిన బృందాలను దేశ, విదేశాలకు సైతం పంపిందని గుర్తు చేశారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను సర్కారు బడులలో అందించేలా కోట్లాది రూపాయాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళను నెలకొల్పుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలోని ఆర్మూర్, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాలలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. దశల వారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వచ్చే నాలుగు నెలలలో అల్పాహారం, మద్యాహ్న భోజనం అమలులోకి వస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా టెక్స్ట్ బుక్కులు, నోట్ బుక్కులు, యూనిఫారంలతో పాటు ఇతర సదుపాయాలను కూడా ప్రభుత్వం సమకురుస్తోందని వివరించారు. ఈ విషయాలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ, ప్రభుత్వ బడుల పట్ల వారిలో నమ్మకాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, ఇతర అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ బడులలో పెద్ద ఎత్తున విద్యార్థులు ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 10 ప్రధాన అంశాలపై జిల్లాలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారంలో భాగంగా అన్ని శాఖలలో పెండింగ్ ఫైళ్లు పరిష్కరించామన్నారు. "అరైవ్--అలైవ్" కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధాన్యం సేకరణలో, రైతులకు బిల్లుల చెల్లింపుల్లో నిజామాబాద్ జిల్లా అగ్రభాగాన నిలిచిందని తెలిపారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు మంజూరు, మెగా జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించడం జరిగిందని, ఇతర వినూత కార్యక్రమాలను అమలు చేశామని కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగ రావు, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీ.ఆర్.ఓ గీత, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ ఆర్డీఓ సందీప్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలి -- బీఆర్ఎస్వీ డిమాండ్



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని

తాత్కాలిక డీఈవో రాజేశ్వరికి వినతిపత్రం

లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 25:జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని, వెంటనే వాటిని నియంత్రించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో తాత్కాలిక డీఈవో రాజేశ్వరి గారికి గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులను పెంచి విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఫీజుల పెంపును నియంత్రించాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాలను కల్పించి విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి యాదగిరి, గరిపల్లి మహిపాల్ గౌడ్, గణగోని శ్రవణ్ గౌడ్, వాటు ప్రశాంత్, కర్రోళ్ల సతీష్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, పిట్ల రాకేష్, చెట్టుపల్లి భాను చందర్, గుండెల్లి నాగరాజు, పర్శరాములు, సందీప్, చందు, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై వార్డులలో అవగాహన



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పలు వార్డులలో కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు.1వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ ప్రసన్న,2వ వార్డ్ కౌన్సిలర్ నిచ్చకొల వంశీకృష్ణ,14వ వార్డు కౌన్సిలర్ ఆసాది మధు,స్థానిక బిఎల్ఓలు ఎస్ఐఆర్ ప్రక్రియ పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి,నమోదు పత్రాలు అందజేశారు.ఎస్ఐఆర్ పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధిత బిఎల్ఓలు పూర్తి వివరాలు తెలియజేస్తారని వారు అందించిన పత్రాలలో వివరాలు నమోదు చేసి అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ శివకుమార్,బిఎల్ఓ రాధాబాయి,విజయ,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



కామారెడ్డి (లోకల్ గైడ్) జూన్ 25 జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వి. గిరి తో కలిసి పట్టణంలోని కిసాన్ అగ్రి మార్ట్ ఎరువుల దుకాణాన్ని, గోదాం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, మిగిలిన స్టాక్ వివరాలను వెంటనే సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని డీలర్‌కు ఆదేశించారు. ఎరువుల విక్రయాలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అనంతరం అక్కడ ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి యూరియా లభ్యత, బుకింగ్ యాప్ వినియోగంపై ఆరా తీశారు. యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. ఎరువుల నిల్వలు,సరఫరా, విక్రయాల పై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి పేదవారికి అందెలా కృషి చేయాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి లబ్ధిదారునికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది

- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక వికారాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ శ్రీ నవీన్ మిట్టల్




లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గురువారం సమావేశ ము హాలు నందు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్ పి స్నేహ మెహర ల తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి , సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతి లబ్ధిదారునికి అందుతున్నది లేనిది తెలుసుకోవడంతోపాటు, వివిధ పథకాల అమలులో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలను తెలుసుకునేందుకు 99 రోజులపాటు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ పథకాల ఫలితాలు లబ్ధిదారుల కందాలంటే అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అప్పుడే లబ్ధిదారులకు సరైన విధంగా లబ్ధి చేకూరుతుందన్నారు. విద్య వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాలలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం, లబ్ధిదారుల నుండి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం, ప్రభుత్వ పథకాల పై ప్రజల కు అవగాహన కల్పించడం వంటివి అధికారులు చేయాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రమ పద్ధతిలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులందరినీ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే పద్ధతి ని కొనసాగించాలని, ఎట్టి పరిస్థితులలో లబ్ధిదారున్ని మర్చిపోకూడదని చెప్పారు. అందుబాటులో ఉన్న వనరులతో ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు రొటీన్ పనులపై కాకుండా అదే పనిని ఇతర ప్రాంతాలలో ఎలా చేస్తున్నారో అధ్యయనం చేసుకొని సాధ్యమైనంత ఎక్కువ లాభాన్ని ప్రజలకు చేకూర్చేందుకు కృషి చేయాలని, ఇందుకుగాను వినూత్నంగా ఆలోచన చేయాలని తెలిపారు. ఇందుకు సమర్థవంతమైన షెడ్యూల్ , ప్రణాళికను రూపొందించుకోవాలని, అప్పుడే అనుకున్న ఫలితాలు వస్తాయని చెప్పారు . పథకాల అమలులో వివిధ శాఖలు సమన్వయము తో అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన విద్య , వైద్యం ఆరోగ్యం సంక్షేమ కార్యక్రమాలు అమలులో జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతమైన కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. అధికారులు ఆర్థిక విషయాలు పట్ల పూర్తి అప్రమత్తంగా ఉంటూ పథకాలను అమలు చేయాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వికారాబాద్ జిల్లాలో 99 రోజులపాటు ఆయా అంశాల వారిగా చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేక అధికారికి వివరించారు.అనంతరం ఆయా శాఖలకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలను జిల్లా శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక అధికారికి వివరించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకున్న ప్రత్యేక అధికారి కి జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ స్నేహ మెహర ఇతర అధికారులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రత్యేక అధికారి తిలకించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటా చారి,,ట్రైన్ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్ , జెడ్పి సీఈవో సుధీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్,సిపిఓ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# బూరుగుపల్లి మొహరం వేడుకల్లో పాల్గొన్న హరీష్ రావు

త్యాగం, ధర్మం, సత్యానికి ప్రతీక మొహరం పర్వదినం : మాజీ మంత్రి హరీష్ రావు



లోకల్ సిద్దిపేట, జూన్ 25:పవిత్ర మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన మొహరం వేడుకల్లో ఆయన గురువారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మొహరం పర్వదినం త్యాగం, ధర్మం, సత్యం మరియు న్యాయం కోసం నిలబడే గొప్ప సందేశాన్ని సమాజానికి అందిస్తుందని అన్నారు. త్యాగానికి ప్రతీకగా, ధర్మానికి మార్గదర్శిగా నిలిచిన మొహరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐకమత్యం మరియు సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.పవిత్ర మొహరం పర్వదినం అందరికీ శాంతి, ఆనందం, సోదరభావాన్ని ప్రసాదించాలని కోరుతూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మత సామరస్యం, ఐక్యత, పరస్పర గౌరవ భావాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కారేపల్లి సెంటర్లో బస్సు షెల్టర్ నిర్మించాలి

డీవైయఫ్ఐ డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 25 : నిత్యం మండల సెంటర్ కి వేలాదిమందిగా వచ్చే ప్రయాణికులు,విద్యార్థులు, ప్రజలు తమ అవసరాల నిమిత్తం కారేపల్లి కి వివిధ గ్రామాల నుంచి ప్రయాణిస్తుంటారని అలాంటి వారికి నిలబడుటకు, కూర్చునుటకు ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదర్ల వినయ్ కుమార్ అన్నారు. గురువారం మండల తహసిల్దార్ గారికి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైయఫ్ఐ) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం వస్తున్నందున బస్టాండ్ సెంటర్ మరియు సినిమా హాల్ సెంటర్ నందు నిలువ నీడ లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ కారణంగా దుకాణాల ముందు హోటల్స్ ముందు చెట్ల కింద నిలబడవలసిన పరిస్థితి దాపురిస్తున్నదని సినిమా హాల్ సెంటర్ మరియు బస్టాండ్ సెంటర్లో షెల్టర్స్ ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఆదేర్ల వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల తహసీల్దార్, కారేపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సమర్పించిన వారిలో గడ్డం దిలీప్ కుమార్ , చిలుముల భరత్ , గాదె నరేష్ , కాకాటి.పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో పలు కుటుంబాలను పరామర్శించిన హరీష్ రావు

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి.. అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకుడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 25: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సిద్దిపేట ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్బర్ నవాబ్ తల్లి మరణించడంతో వారి నివాసానికి వెళ్లిన హరీష్ రావు కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు.అదేవిధంగా నర్సాపూర్ రెండో వార్డుకు చెందిన పెంబర్ల యాదగిరి తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే నర్సాపూర్ రైస్ మిల్లర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దశరథం అమ్మమ్మ మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఇక అదే వార్డుకు చెందిన పార్టీ నాయకుడు ఇష్టమైన యాదగిరి ఇటీవల బైపాస్ శస్త్రచికిత్స చేయించుకోగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు గుర్తింపు దక్కటం లేదు

తలారి చంద్ర ప్రకాష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , జూన్ 25 : ఎన్నో దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని నిబద్ధతతో ఉన్న సీనియర్లకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు దక్కటం లేదని సింగరేణి(కారేపల్లి)కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. ఈనెల 30న ఖమ్మం జిల్లాలో జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని గురువారం కారేపల్లి మండల కేంద్రంలో గల ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ ,మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గ ప్రసాదు హాజరైన ఈ సమావేశంలో తలారి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ తన దశాబ్దాల రాజకీయ ప్రస్థానాన్ని, పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను గుర్తు చేసుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన నాటి నుండి నేటి వరకు పార్టీ విజయాల్లో తాను పోషించిన కీలక పాత్రను వివరించారు. ప్రస్తుతం పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ధ్వజమెత్తారు. 2024లో సీనియర్లంతా ఎంతో శ్రమించి బీఆర్ఎస్ ప్రవాహానికి ఎదురు ఈది కాంగ్రెస్ గౌరవాన్ని కాపాడగలిగామని ఆయన గుర్తు చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కండువా కప్పుకున్న వారికి ప్రాధాన్యతనిచ్చి నామినేటెడ్, పార్టీ పదవులను కట్టబెట్టడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో సోషల్ మీడియాలో చంద్రప్రకాష్ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.

ప్రభుత్వ ఆలోచనా

# విధానాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలి..

జిల్లా ప్రత్యేక అధికారి దాసరి హరిచందన




నారాయణపేట జూన్ 25:అధికారులు ప్రభుత్వ ఆలోచన విధాలకు అనుగుణంగా పని చేయాలని కార్మిక ఉపాధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి జిల్లా ప్రత్యేక అధికారి దాసరి హరి చందన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందేలా చూడాలని సూచించారు. గురువారం ఆమె నారాయణ పేట జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తో కలిసి సమీక్షించారు.ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి , సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారునికి అందుతున్నద లేద అని తెలుసుకోవ డంతోపాటు, అలాగే వివిధ పథకాల అమలులో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలను తెలుసుకు నేందుకు 99 రోజులపాటు ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు .ప్రభుత్వ పథకాల ఫలితాలు లబ్ధిదారుల కందాలంటే అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అప్పుడే లబ్ధిదారులకు సరైన విధంగా లబ్ధి చేకూరుతుందన్నారు. విద్య వైద్యం, ఆరోగ్యం తదితర రంగాలలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం, లబ్ధిదారుల నుండి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం, ప్రభుత్వ పథకాల పై ప్రజల కు అవగాహన కల్పించడం వంటివి అధికారులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణ పేట జిల్లాలో ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రమ పద్ధతిలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆమె జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులందరినీ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే వరవడిని కొనసాగించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న వనరులతో ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు రొటీన్ పనులపై కాకుండా అదే పనిని ఇతర ప్రాంతాలలో ఎలా చేస్తున్నారో అధ్యయనం చేసుకొని సాధ్యమైనంత ఎక్కువ లాభాన్ని ప్రజలకు చేకూర్చేందుకు కృషి చేయాలని, ఇందుకుగాను వినూత్నంగా ఆలోచన చేయాలని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ అయిపోయిందని అనుకోకుండా సంవత్సరం పాటు అదే కార్యాచరణతో ముందుగు సాగాలన్నారు. బడిబాట, ఫుడ్ సేఫ్టీ, అరైవ్ అలైవ్ కార్యక్రమాలను ప్రస్తావించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతుంటాయని, బ్లాక్ స్పాట్ లను గుర్తించి వదిలేయకుండా, నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాలికా విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎనీమియా సమస్యను అధిగమించాలన్నారు. అంతేకాకుండా ఈ జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయని, బాల్య వివాహాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని హరిచందన ఆదేశించారు. నారాయణ పేట వ్యవసాయ ఆధారిత జిల్లా అని, సాధారణ పంటలతో పాటు పండ్లు, కూరగాయలు లాంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను చైతన్య పరచాలని ఆమె సూచించారు. అటవీ విస్తీర్ణం కూడా జిల్లాలో తక్కువే నని, విరివిగా మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వ ఆలోచనలను, ఉద్దేశ్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నారాయణపేట జిల్లాలో 99 రోజులపాటు ఆయా అంశాల వారిగా చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేక అధికారినికి వివరించారు. ఆయా శాఖలకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలను జిల్లా శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక అధికారినికి వివరించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాల యం చేరుకున్న ప్రత్యేక అధికారిని దాసరి హరిచందన కి జిల్లా రెవెన్యూ అధికారిని రాజేశ్వరి, డీఎస్పీ లింగయ్య, ఇతర అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రత్యేక అధికారిని తిలకించారు.సమావేశంలో జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఏ వెంకట్ రాములు, సీ పీ వో ఖాఘు వాహన్, డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, హార్టికల్చర్ అధికారి సాయిబాబా, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డీ పీ ఆర్ వో రషీద్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కారేపల్లి లో ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 25 :ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని సింగరేణి గ్రామపంచాయతీలో గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా,తప్పులులేకుండా రూపొందించేందుకు చర్యలు చేపట్టారు.ఓటరు జాబితాలో కొత్తగా పేర్ల నమోదు,మార్పులు,సవరణలు,తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,గ్రామంలోని ప్రతి అర్హుడు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేసుకోవాలని కోరారు.పేరు,చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉన్నవారు సంబంధిత ఫారాలను బీఎల్‌వోల ద్వారా సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి బి.నెహ్రు,బీఎల్‌వోలు,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి క్షేత్రస్థాయిలో ఓటర్ మ్యాపింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా జూన్ 25 (లోకల్ గైడ్)జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ మ్యాపింగ్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడ, భాగ్యనగర్ కాలనీల్లో పర్యటించిన ఆయన, ఓటర్ల ఇళ్లను సందర్శించి నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి అక్కడ నివసిస్తున్న ఓటర్ల వివరాలను పరిశీలించిన కలెక్టర్, బీఎల్ఓలు నమోదు చేసిన సమాచారం వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉందో లేదో ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితాను ఖచ్చితంగా రూపొందించేందుకు చేపడుతున్న మ్యాపింగ్ విధానాన్ని నిశితంగా పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా చూడడమే ఈ ప్రత్యేక పరిశీలన లక్ష్యమన్నారు. అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతతో వ్యవహరించి ప్రతి ఇంటి నంబరు, ఓటరు వివరాలు, ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యలు కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.ఓటర్ల జాబితా రూపకల్పనలో పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, సంబంధిత పోలింగ్ కేంద్రాల బీఎల్ఓలు, వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్....

జిల్లా ఎస్పీ నితికా పంత్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సూచించారు.కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు డ్రగ్స్ అనేవి వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు,సమాజం,దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు.డ్రగ్స్ తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థ పనితీరులో ఇబ్బందులు ఎదురవుతాయాన్నారు.విద్యార్థి దశలో నుండే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక,మానసిక,సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు.అలాగే ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు,విక్రయిస్తున్నట్లు లేదా అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినట్లయితే వెంటనే1908 డ్రగ్స్ కంట్రోల్ హెల్ప్‌లైన్,112 ఎమర్జెన్సీ నంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.డ్రగ్స్ వల్ల యువత జీవితాలు ఎలా నాశనమవుతున్నాయో,వాటికి దూరంగా ఉంటేనే విజయవంతమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని చిత్రాల ద్వారా వివరించారు.అనంతరం నో టు డ్రగ్స్ ఎస్ టు లైఫ్స్ అని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరీ,పాఠశాల మేనేజర్ మెరిటా,ఉపాధ్యాయులు,సిఐలు ప్రేమ్ కుమార్,కుమార స్వామి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ స్వర్ణోత్సవ బస్సు యాత్ర ఘనంగా తెలంగాణ లంబాడీ, ఎరుకల, యానాది గిరిజనుల



రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకలుబస్సు యాత్రకు భారీ స్వాగతం.. కాంగ్రెస్ నాయకుల ఐక్య నినాదం

లోకల్ గైడ్):ఆమనగల్లు, జూన్ 25 తెలంగాణలో లంబాడీ, ఎరుకల, యానాది గిరిజన తెగలకు రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకలు కడ్తాల్ మరియు ఆమనగల్లు మండల కేంద్రాలలో ఘనంగా జరిగాయి. స్వర్ణోత్సవ బస్సు యాత్ర బస్టాండ్ చౌరస్తాకు చేరుకోగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి నిర్వహించిన కార్నర్ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రసంగించారు.సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, దోర్నకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కె. మల్లికార్జున్, మాజీ మంత్రి రవీంద్ర నాయక్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే సి. వంశీకృష్ణ పాల్గొని ప్రసంగించారు.వక్తలు మాట్లాడుతూ 1976 అక్టోబర్ 18న అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీ, ఎరుకల, యానాది తెగలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చి సామాజిక న్యాయం సాధించిందన్నారు. గిరిజనుల విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ విశేష కృషి చేసిందని పేర్కొన్నారు.గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజలకు తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.గిరిజనుల హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్ల అమలు, సంక్షేమ పథకాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కృష్ణా నాయక్, గుర్రం కేశవులు, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని మహిళా మృతి



లోకల్ గైడ్ తెలంగాణ : లక్షెట్టిపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రవేశద్వారం వద్ద ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు ఢీకొనడంతో లక్షెట్టిపేట మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన ఎలుగం దేవక్క అనే 63 సంవత్సరాల మహిళ మృతి చెందింది. మృతురాలు లక్షెటిపేట బ్యాంకులో పని ఉండగా తన కూతురు అల్లునితో కలిసి బ్యాంకుకు వచ్చి పని ముగించుకుని తిరిగి తన కూతురు అల్లుడు బస్టాండ్లో దింపి వెళ్లిపోగా మృతురాలు నడుచుకుంటూ ప్రవేశద్వారం దాటుతుండగా లక్షెట్టిపేట బస్టాండ్ లోకి వస్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు మహిళాను ఢీకొట్టడంతో కాలు నుజ్జునుజ్జై తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు 108కు సమాచారం ఇచ్చి లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతు రాలి కుమార్తె ఆడెపు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారమైన బస్సు డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేయడం జరుగుతుంది.

# గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దాం "వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.ప్రదీప్..వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్25(లోకల్ గైడ్ న్యూస్):అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం రోజున జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి ఏ.ప్రదీప్ అధ్యక్షతన మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ బి.సి. వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మామునూరులో మాదకద్రవ్యాల నిర్మూలన – అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ "గంజాయి లేని సమాజాన్ని సిద్ధం చేయాలని గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి, న్యాయ సేవాధికార సంస్థలు విస్తృతంగా సదస్సులు నిర్వహించి, యువతను చైతన్య పరుస్తున్నాయి అని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లయితే సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషి చేయాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుంది అన్నారు. మత్తు పదార్థాలు రకరకాల రూపంలో ఉంటాయని, వీటి వినియోగం సరదాగా మొదలయ్యి, క్రమంగా వ్యసనంలా మారి, చివరకు జీవితాన్ని నాశనం చేస్తుంది అని తెలిపారు. మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతారు, మత్తుపదార్థాలు లేనిదే తమ దైనందిన చర్యలు కూడా చేయలేకపోయే స్థాయికి దిగజారతారని తెలిపారు. మత్తు పదార్థాలు సేవించడం హానికరం, చట్టరీత్యా నేరమని తెలిపారు.మత్తు పదార్థాలు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వలన సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల్లాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులచే "డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామంటూ" ప్రతిజ్ఞలు చేయించారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు గానీ, 1933 కి గానీ సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ రాధా శివపురం, పోలీసు అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్ వై.మనోహర్ రెడ్డి, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.'

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) కార్యక్రమానికి శ్రీకారం



లోకల్ గైడ్ఆమనగల్లు, జూన్ 25 : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026) ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ వివరాలను ఓటరు జాబితాలో సరిచూసుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు హక్కును వినియోగించుకునేందుకు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు వివరాలను ధృవీకరిస్తారని తెలిపారు. ప్రజలు బీఎల్ఓలకు సహకరించి సరైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వాదించిన సీపీఎం నేతలు



ఖమ్మం జిల్లా,కారేపల్లి: లోకల్ గైడ్, జూన్ 25 : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు-ఉమావతి దంపతుల చిన్న కుమారుడు కొండబోయిన రాకేష్-రవళి ల వివాహం గురువారం పండితాపురంలోని వెంకటేశ్వర పంక్షన్ హాల్ జరిగింది. ఈ వేడుకకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, పొన్నం వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీపీఎం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కార్యదర్శు లు నున్నా నాగేశ్వరరావు, మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, అన్నారపు కనకయ్య, బండి రమేష్, మాచర్ల భారతి ఉగాది సరళ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, బొంతు రాంబాబు, ఎర్ర శ్రీనివాసరావు, దుగ్గి కృష్ణ, మాదినేని రమేష్ మూడు శోభన్, పిట్టల రవి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు(డివి), సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డిసిసిబి డైరక్టర్ మేకల మల్లి బాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, సీపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, టిఆర్ఎస్ నాయకులు హనుమకొండ రమేష్, ఉన్న వీరేందర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్, మేదరి వీర ప్రతాప్(టోనీ), కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది రమేష్ కుమార్ మక్కాడ్,కుంచారపు రవి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



లోకల్ గైడ్ తెలంగాణ :జూన్ 25:లక్షెట్టిపేట ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా




పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ పచ్చడి తయారు కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి.

నిందితుడి నుంచి

2.25 లక్షల విలువైన నిలువలు స్వాధీనం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్25(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, వరంగల్ మహా నగరంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఒక అక్రమ కల్తీ పచ్చడి తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నకిలీ పచ్చళ్ల దందాను మట్టుబెట్టి, తయారీ ముఠాలో ఒకరిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 2.25 లక్షల విలువైన కుళ్లిపోయిన ఆహార నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారుల కథనం ప్రకారం ఇంతేజార్గాంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాశీబుగ్గ సాయి వీధిలో ఉన్న ఓ నివాస గృహంలో అక్రమంగా పచ్చళ్లు తయారు చేస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఏసీపీ టాస్క్ ఫోర్స్ ఎ. మధుసూదన్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ బండారి రాజు, ఆర్ఎస్ఐ ఓ. భాను ప్రకాష్, సిబ్బంది ఆ గృహంపై ఆకస్మిక దాడి జరిపారు. ఈ దాడి లో విస్తు పోయే నిజాలు బయట పడ్డాయి. పెద్ద ఎత్తున కుళ్లిపోయిన పచ్చడి, ముడిసరుకులు, ప్రమాదకర రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ కుళ్లిపోయిన నిల్వలను చిన్న చిన్న ఆకర్షణీయమైన ప్యాకెట్లలో ప్యాకింగ్ చేసి, స్థానిక కిరాణా దుకాణాలు, హోటళ్లు, ఇతర చిన్న వ్యాపార కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

### భారీగా కుళ్లిపోయిన ఆహార పదార్థాలు స్వాధీనం

ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడైన కాశీబుగ్గ నివాసి అరికెల శ్రీనివాస్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తయారీ కేంద్రం నుండి దాదాపు 2,100కిలోల కల్తీ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 750 కిలోల టమోటా ముడిసరుకు,900 కిలోల మామిడి ముక్కలు,200 కిలోల నిమ్మకాయలు, 100 కిలోల ఉసిరికాయలు,150 కిలోల అల్లం-వెల్లుల్లి పేస్ట్ ఉన్నాయి. వీటి మొత్తం విలువ సుమారు రూ.2,25,000 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పట్టుబడిన నిందితుడిని,స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.

### ఆహార పదార్థాల వినియోగం పై ప్రజలకు అవగాహన ఉండాలి

"మార్కెట్లో లభించే బ్రాండ్ లేని, అనుమానాస్పద ఆహార పదార్థాలు, పచ్చళ్లను కొనుగోలు చేసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. తక్కువ ధరకు వస్తున్నాయని కొని ఆరోగ్యాలను పాడుచేసుకోవద్దు అని తెలియజేశారు. నగరంలో ఎక్కడైనా ఇలాంటి అక్రమ నిల్వ కేంద్రాలు లేదా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు, సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతాం." అని టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎ. మధుసూదన్ తెలిపారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం -- అదనపు జిల్లా కలెక్టర్ డా. కిరణ్మయి




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): నషా ముక్తి భారత్ అభియాన్ ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ డా. కిరణ్మయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబాలు, సమాజం మరియు దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వ్యసన రహిత సమాజ నిర్మాణంలో ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు మరియు ప్రజలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. "వికసిత్ భారత్‌కు నషా ముక్త్ భారత్ పునాది" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా ఇతరులను కూడా చైతన్యపరిచి ఆరోగ్యవంతమైన, సురక్షితమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, ముఖ్యంగా పిల్లలపై జరిగే అఘాయిత్యాలను అత్యంత తీవ్రంగా పరిగణించాలని ఆమె అన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద సంఘటనలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు (డ్రగ్స్) మరియు మద్యం (ఆల్కహాల్) అనేక నేరాలు, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లలను డ్రగ్స్ మరియు ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, "నాకెందుకులే" అనే నిర్లక్ష్య భావనకు బదులుగా సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సమాజం సురక్షితంగా, ఆరోగ్యకరంగా ఉంటేనే వ్యక్తులు, కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని తెలిపారు. అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ సహకరిస్తారని, అందరూ కలిసి పనిచేస్తేనే నేరాలు మరియు సామాజిక సమస్యలను సమర్థవంతంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ అందరి చేత "నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు.'ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంత్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, కలెక్టరేట్ ఏఓ సునీల్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ' పూర్తిచేస్తారా? లేదా?




లోకల్ గైడ్. ఖమ్మం. సీఎం రేవంత్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్. సీఎం పెట్టిన గడువు పూర్తి. 8 నెలలైనా 'సామినేని' హత్యకేసు తేల్చలే.రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి..ఖమ్మం జిల్లా విద్యారంగం ఖాళీలమయం.ఏమి చేశారని రైతు, ప్రజా ఆశీర్వాదం.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని.ఖమ్మం జూన్25.ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని ఏడు లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేసే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ధ్వజమెత్తారు. నిధులను వరదలా పారించి ప్రాజెక్టును 2026 పంద్రాగస్టు లోగా అందుబాటులోకి తీసుకొస్తామని 2024 వైరా సభ, సీతారామ పంప్ హౌస్ ల ప్రారంభం సందర్భంగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని తుంగలో తొక్కారన్నారు. ఈనెల 30న చింతకాని మండలంలో నిర్వహించే రైతు, ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్న సీఎం సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తారో లేదో? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే దుమ్ముగూడెం (సీతారామ) ప్రాజెక్టు సిద్ధించిందన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రంతో పాటు తానూ ఈ ప్రాజెక్టు సాధనకు పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు.

### నెలన్నర రోజుల్లో సీతారామ' పూర్తి చేయగలరా?

కాంగ్రెస్ ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ప్రభుత్వం జిల్లాను నిరాదరణకు గురిచేస్తోందని పోతినేని అన్నారు. 2026 పంద్రాగస్టు లోగా సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తామని స్వయంగా సీఎం పెట్టిన గడువు నెలన్నర రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. రూ.18వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కోసం రూ.8వేల కోట్లు ఇప్పటికే ఖర్చుపెట్టామని, ఇంకా రూ.10వేల కోట్లతో ప్రాజెక్టు రెండేండ్లలో పూర్తవుతుందని 2024లో సీఎం చెప్పిన మాటను వీడియో రూపంలో ప్రదర్శించారు. సీఎం పెట్టిన 2026 పంద్రాగస్టు గడువుకు ఇంకా నెలన్నర రోజులు మాత్రమే ఉంది... చేయగలరా? అని ప్రశ్నించారు. రూ.18వేల కోట్ల అంచనాలు రూ.19వేల కోట్లకు చేరాయన్నారు. సీఎం హామీ ఇచ్చిన తర్వాత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారని, రెండింటిలో కలిపి రూ.600 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముగ్గురు మంత్రులు తలా ఒక కాల్వ చొప్పున తవ్వుకుంటున్నారని తెలిపారు. శ్రీనివాసరెడ్డి మున్నేరు టూ పాలేరు లింక్ కెనాల్, తుమ్మల రాజీవ్, భట్టి జవహర్ కెనాల్స్ తవ్వుకుంటున్నారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికాకుండా కాల్వలు తవ్వుకుంటే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 2016 ఫిబ్రవరిలో కేసీఆర్ రోళ్లపాడు. వద్ద ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. 2003లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం 2,600 కి.మీ పాదయాత్ర చేశారని తెలిపారు. 2012లో తాను జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకూ వెయ్యి మంది రైతులతో తాను పాదయాత్ర చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కృష్ణా గోదావరి అనుసంధానం కోసం ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు విషయంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో మంత్రులు కెనాల్స్ తీస్తూ పోతే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 124 కి.మీ పొడవున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్స్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి 104 కి.మీ పూర్తయ్యాయని చెప్పారు. 104 కి. మీ వద్ద జూలూరుపాడు, దమ్మాయిగూడెం టన్నెల్స్ పూర్తి చేస్తే గోదావరి నీళ్లు పాలేరు రిజర్వాయర్ లో కలుస్తాయన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తారా? లేదా? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ఓ ప్రాజెక్టు పూర్తి చేశారా? ఓ పరిశ్రమ, ఓ యూనివర్శిటీ స్థాపించారా? అని నిలదీశారు. ఏమి చేశారని రైతులు, ప్రజలు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. ఎల్ నినో ఎఫెక్ట్ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా వేసిన పంటల్లో 30శాతం విత్తనాలు మొలకెత్తలేదన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి నీళ్లు రాకపోతే ఏంటి పరిస్థితి? అని సీఎంను ప్రశ్నించారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.22వేల కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయిస్తే దీనిలో కేవలం రూ.360 కోట్లు సీతారామకు కేటాయించటం సిగ్గు చేటన్నారు. 2026 ఖరీఫ్ రైతుభరోసా నిధుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు రావడాన్ని స్వాగతిస్తున్నామని పోతినేని తెలిపారు. కానీ 2024, 2025 రబీ రైతుభరోసా నిధులు ఇస్తారో... లేదో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. పంటలు వేయడానికి ఇచ్చే రైతుభరోసా నిధులను సంవత్సరాల కొద్దీ పెండింగ్ పెట్టడాన్ని తప్పుబట్టారు.రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని పోతినేని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య జరిగి 8 నెలలవుతున్నా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ హత్యకు పాల్పడిన వారిలో కాంగ్రెస్ వాళ్లు ఉన్నారని రామారావు భార్య చెబుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఈ హత్య విషయమై తేల్చాలని మండల కేంద్రం మొదలు శాసనసభ దాకా దీనిని తీసుకెళ్లామన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని ఈ విషయమై కలిసిన సందర్భాలను వివరించారు. రామారావు హత్య జరిగిన చింతకాని మండలంలోని సభకే సీఎం హజరవుతున్న నేపథ్యంలో ఈ సభా వేదికపై నుంచే దీనికి సమాధానం చెప్పాలని కోరారు. హత్య, దొంతనం, రేప్ ఏది జరిగినా హటరీంశాఖ మంత్రిగానూ ఉన్న సీఎం పట్టించుకోరా? అని ప్రశ్నించారువిద్యారంగానికి చేసిందేంటిఖమ్మం జిల్లా విద్యారంగానికి ప్రభుత్వం చేసిందేంటని సుదర్శన్ నిలదీశారు. ఓ యూనివర్శిటీ నిర్మించారా? అని అడిగారు. ఖమ్మం జిల్లాలో 21 ఎంఈవో పోస్టులుంటే 19, డైట్ కళాశాలలో 13కు 13 పోస్టులు రెగ్యులర్ ఉద్యోగులు లేకుండా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఆలోచన మంచిదే అయినా ఆచరణ ఏదన్నారు. బ్రేక్ ఫాస్ట్ అమలవుతుందా.అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా ఆచరణయోగ్యమైన దిశగా చర్యలు ఉండాలన్నారు. జిల్లా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని ముఖ్యమంత్రి, మంత్రులను హెచ్చరించారు. జవాబుదారీ ఉండేలా సీఎం ప్రకటనలు ఉండాలని కోరారు.

## కూసుమంచి మండల
## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆహ్వానం.



(లోకల్ గైడ్. కూసుమంచి.) ఈరోజు.అనగా 26.06.2026 న ఉదయం 10.00 గంటలకు కూసుమంచి మండలంలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కలదు ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా.దయాకర్ రెడ్డి. స్వర్ణ కుమారి . జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ. వస్తున్నారు కావున ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు,వివిధ సంఘాల చైర్మన్లు ,డైరెక్టర్లు ,సర్పంచులు ప్రజా ప్రతినిధులు,. పొంగేటి శ్రీను అన్న అభిమానులు, మాజీ ప్రజా ప్రతినిధులు,సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సింది కోరుతూ మన

## పేదల ఇళ్ళు కూల్చవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి
## వేం నరేందర్ రెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్25(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని సిపిఐ రాష్ట్ర నాయకులు హైదరాబాద్ లో కలిశారు. ఇటీవల హనుమకొండ జిల్లాలోని గుండ్ల సింగారంలో అమానుషంగా పేదల ఇళ్ళు కూల్చివేత విషయాన్ని వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో నిరుపేదలు 50 గజాలలో ఇళ్ళు నిర్మించుకుని జీవిస్తున్న వారందరికీ పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సహాయం చేయాలే తప్ప నిర్ధాక్షిణ్యంగా వారి ఇండ్లను కూల్చివేసి రోడ్డున పడవేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు రావద్దని అన్నారు. దీనిపై వేం నరేందర్ రెడ్డి స్పందిస్తూ పేదలకు తప్పకుండా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వేం నరేందర్ రెడ్డిని కలిసిన వారిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి. నర్సింహా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

### బీఎల్వోల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్25(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ పట్టణంలోని చైతన్యపురి ప్రాంతంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను



పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు
## ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

:రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏపీ ఎస్ఎస్ డిసి ) ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 27 వ తేదిన స్థానిక ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా యం వెంకటేశులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందులో దాదాపు 12 కంపెనీ వారు జాబ్ మేళా లో పాల్గొంటున్నారని తెలియజేశారు.కనీస విద్యార్హత టెన్త్ క్లాస్ , ఐ .టి .ఐ ఇంటర్,డిగ్రీ పాస్ /ఫైల్ 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన స్త్రీ, పురుషులు అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకుఈ నంబర్లను సంప్రదించగలరు.వి సిసింద్రీ ( 84658 30771) ఎస్. రసూల్ (6300954441) సంప్రదించాలన్నారు.

## రిక్వెస్ట్ స్టాప్ బోర్డులను
## ప్రారంభించిన ఆర్టీసీ డిఎం అల్తాఫ్ భాష

: గంగవరం మండలంలోని సాయి నగర్ వద్ద రిక్వెస్ట్ స్టాప్ బోర్డులను ఆర్టీసీ డిఎం అల్తాఫ్ భాష ప్రారంభించారు. అదేవిధంగా పుంగనూరు మదనపల్లి పలమనేరు నుండి పోవు అన్ని బస్సులు పంచాయితీ ఆఫీస్ వద్ద మదనపల్లి పుంగనూరు నుండి వచ్చు బస్సులు హీరో హోండా షోరూం ముందర బస్సులు నిలిపేటట్లు బోర్డ్స్ ను ఆర్టీసీ డిఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు నరసింహులు, జనరల్ సెక్రటరీ నారాయణ, కోశాధికారి రామచంద్ర, కమిటీ సభ్యులు విజయకుమార్ రెడ్డి, శ్రీపురం సీతారామయ్య, రెడ్డప్ప, జగన్నాథం, పుష్పాల వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, నాగయ్య, వీరభద్ర గౌడ్, రవికుమార్, సుబ్రహ్మణ్యం, సురేంద్ర, చంద్రశేఖరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, పద్యాల పోటీలు

పలమనేరు జూన్ 25( అఖండ సూర్య)తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరం నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన మరియు పద్యాల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప తెలిపారు. 6,7 తరగతుల విద్యార్థులు తెలుగుభాష గొప్పదనంఅనే అంశం మీద 8, 9, 10 తరగతుల విద్యార్థులు నాకు నచ్చిన పుస్తకం

# 99రోజుల కార్యాచరణలో ప్రజల వినతులు పరిష్కారం...

### పెండింగ్ అంశాలతో డాక్యుమెంట్ చేయాలి....

### పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలు,సాధించిన ఫలితాలు,భవిష్యత్తు కార్యచరణపై నివేదిక సిద్ధం చేయాలని,ప్రజల వినతులు,సమస్యల పరిష్కారం,పెండింగ్ అంశాలపై డాక్యుమెంట్ రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా



కార్యాలయాల భవన సమావేశ మందిరంలో 99రోజుల పాటు చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులకు సాలిడ్,లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు,ప్రతి గ్రామంలో 4రకాల చెత్త నిర్వహణ చేపట్టాలని,వ్యర్థాల నుంచి ఉపయోగకర ఉత్పత్తుల తయారీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు.లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ కొరకు పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ఆధ్వర్యంలో తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని చేపట్టామని,ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత,ప్రతి పొలానికి పంట కుంట,ప్రతి ఊరిలో ఊట కుంట ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు 30రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని,దాదాపు 50లక్షల మంది మహిళలకు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారుచేసే అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలకు కల్పించి ఆదాయ వనరులను పెంపొందించడం జరిగిందని తెలిపారు.దాదాపు1లక్ష మంది విద్యార్థులకు దుస్తులు అందించామని,విద్యా సంస్థల సమీపంలో ఎలాంటి మురికి ప్రాంతాలు లేకుండా శుభ్రపరచాలని తెలిపారు.మాదకద్రవ్యాలు,గంజాయి వంటి హానికర పదార్థాలను పూర్తిగా నిరోధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పంట మార్పిడి విధానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పంట మార్పిడి వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని,అదనపు ఆదాయాన్ని వృద్ధి చేసుకునేలా అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు.విద్య ఆవశ్యకతను తెలుసుకొని ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తు చర్యలు తీసుకుంటుందని,ప్రతి ఒక్కరు చదువుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల జిల్లాలో విద్యారంగంలో అమలు చేస్తున్న విధానాలు అభినందనీయమని,భవిష్యత్తులో ఇలాగే కొనసాగించాలని తెలిపారు.స్వయం సహాయక సంఘాల సభ్యులతో సెంట్రింగ్ యూనిట్లు,ఫ్లై యాష్ బ్రిక్స్ యూనిట్ల ఏర్పాటుతో పాటు ఇతర వ్యాపార రంగాలలో రాణించేలా చేయూత అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.త్వరలో ప్రభుత్వం పింఛన్ల విషయంలో ప్రజలకు శుభవార్త చెబుతుందని,పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల జీవన ప్రామాణికరణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ఇన్స్టంట్ స్పాస్ పెన్షన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని,సంబంధిత పరిష్కార నివేదిక పత్రాలను పోర్టల్ లో నమోదు చేయాలని,సమస్యల పరిష్కార విధానం నిజాయితీగా,పారదర్శకంగా ఉండాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 3వేల 73మంది వ్యాధిగ్రస్తులను పరీక్షించి 251మంది చిన్నపిల్లల వైద్య నిపుణుల ద్వారా వైద్యం అందించామని,క్షయ నిర్మూలనలో భాగంగా 3వేల190మంది అనుమానితులకు ఎక్స్ రే తీసి 89మంది వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.యాంటీబయోటిక్ అధిక వినియోగంపై నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని,అధిక మొత్తంలో సదరం శిబిరాలలో దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.అరైవ్ అలైవ్ లో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని,ప్రమాద ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వెనుకబడిన తరగతులు,షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలు,గిరిజన,మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని వసతి గృహాలలో పారిశుద్ధ్యం,ఆహార నాణ్యత,విద్యార్థుల సంక్షేమంపై చర్యలు తీసుకున్నామని తెలిపారు.బడిబాట కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల సంఖ్య పెంపొందించామని,జిల్లాలో బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు తెలిపారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో భోజనశాల,అదనపు గదుల నిర్మాణం చేపట్టి అవసరమైన సామాగ్రి సమకూర్చామని,ఈ విద్యాలయాలలో పరిమితికి మించి అడ్మిషన్లు అందించి విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.మహిళ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనాధలు,ఒక తల్లి తండ్రి గల పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డులు,నిత్యవసరాలు అందించినట్లు తెలిపారు.రైతు వేదికలలో సమావేశాలు నిర్వహించి భూసార పెంపుదల,ఎరువుల బుకింగ్,ప్రకృతి వ్యవసాయం,ఉద్యానవన పంటలు,పంట మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించినట్లు తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 10వేల 305ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని,2వేల132 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసామని,మిగతా పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వివిజి రాంజీ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అధికారులు తమ పరిధిలోని గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని,పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు అందించాలని,త్వరలో కార్మికులకు బీమా సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ,కుక్కలు,కోతుల బెడద నివారణపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీధి దీపాల మార్పిడిలో అక్రమాలకు తావు లేకుండా పర్యవేక్షించడంతో పాటు సోలార్ విద్యుత్ ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామ ఆర్థిక వనరుల అభివృద్ధి దిశగా ప్రణాళిక రూపొందించుకుని తదనగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి.

### గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్.

రాష్ట్రవ్యాప్తంగా 191 గిరిజన సంక్షేమ గురుకులాల నందు గత 10, 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ కింద ఉపాధ్యాయులు సుమారుగా 1440 మంది పైచిలుకు ఉన్నారు.2025 మెగా డీఎస్సీ వలన 1143 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం వల్ల ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నటువంటి 1118 మంది గిరిజన గురుకులాల్లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులువిధుల్లో నుంచి తొలగించబడ్డారని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు.గురువారం నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ2026 2027 విద్యా సంవత్సరానికి గాను 1400 మంది ఉపాధ్యాయులకు గాను 788 మంది ఉపాధ్యాయులకు మాత్రమే రెన్యువల్ ఇవ్వడం జరిగింది. ఇంకా 652 పైచిలుకమంది రెన్యువల్ ఆర్డర్ లేక ఏం చేయాలో అర్థంకాని దిక్కుతోచని పరిస్థితి నెలకొనడమే కాకుండా ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు..గత 10, 15 సంవత్సరాల నుండి గిరిజన సంక్షేమం గురుకులాలను నమ్ముకుని గిరిజన మారుమూల ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి గిరిజన విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు విద్యను బోధించిన ఉపాధ్యాయులను కొనసాగించకపోవడం దారుణమని మండిపడ్డారు.486 పీ జి టి పోస్టులను విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరంలో డీఎస్సీ వలన తమకి ఇబ్బంది కలుగుతుంది. మా ఉద్యోగాలు పోతాయి మా కుటుంబాలు రోడ్డున పడతాయని 45 రోజులు నిర్విరామంగా ధర్నా చేసినప్పుడు సమ్మె విరమించినప్పుడు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మీ ఉద్యోగాలు ఎక్కడికి పోవు మిమ్మల్ని ఎప్పటిలాగానే కొనసాగిస్తామని మాట ఇచ్చి సమ్మె విరమింప చేశారు. నేటికీ ఆ ఉపాధ్యాయుల పోస్టులపై మాట్లాడకపోవడం దారుణం అన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ కలుగజేసుకొని 652 మందికి రేణు ఆర్డర్ 2026 27 విద్యా సంవత్సరానికి రెన్యువల్ ఆర్డర్ ఇప్పించి కొనసాగింపు చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. కాబట్టి 652 మందిని కొనసాగించకుండా వారి కుటుంబాలను రోడ్డున పడేయడం సమంజసం కాదని పునరాలోచన చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.

## ఈ నెల 30న రైతు సమస్యలపై జరిగే ధర్నాను విజయవంతం చేయాలి.

ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రొంపిచర్ల మండలంలో గురువారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న జరిగే “ఛలో విజయవాడ”కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు, రైతులు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిందాబాద్, రైతులు ఐక్యత వర్ధిల్లాలి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపి రైతు సంఘం ఏరియా అధ్యక్షులు చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యాని ఆరోపించారు.ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్నారు.50సంవత్సరములు దాటిన ప్రతి రైతుకు గిట్టుబాటు నెలకు 10వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రామంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం ఏరియా కార్యదర్శి చేవూరి నాగేశ్వరరావు, సిపిఐ మండల నాయకులు పిడెం హుస్సేన్, చక్రవరం సత్యనారాయణరాజు, రైతు సంఘం మండల నాయకులు ఆంజనేయులు, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలి.
## అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్.

పల్నాడు జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో, ఆశ్రమ పాఠశాలల వసతి గృహ “నెట్ జీరో ఒ హెల్తీ క్యాంపస్ లుగా అభివృద్ధి చేసేందు కు సమగ్ర చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కేజీబీవీ సంక్షేమం వసతి గృహాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో నెట్ జీరో, హెల్తీ క్యాంపస్ లుగా రూపొందించడం, జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 51 వసతిగృహాలను నెట్ జీరో ఒ హెల్తీ

## రెవెన్యూ ఉద్యోగుల కన్వెన్షన్ భవనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్మించిన రెవెన్యూ ఉద్యోగుల కన్వెన్షన్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా గురువారంప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంజనా సింహా, డీఆర్వో అద్దెయ్య, ఆర్డీవో బాలకృష్ణ, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ ఉద్యోగుల కోసం పల్నాడు జిల్లాలో భవనం అందుబాటులోకి రావడంపై జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది తమ వ్యక్తిగత, అధికారిక వేడుకల కోసం భవనం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. వీలైనంత తొందరలో భవనానికి అనుబంధంగా మరికొన్ని గదులు నిర్మాణాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

### బీఎల్వోల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్25(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.గురువారం హనుమకొండ పట్టణంలోని చైతన్యపురి ప్రాంతంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా



పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు పాల్గొన్నారు.

# 'సాయికృష్ణ కేసుపై కొత్త డ్రామా.. సెకండ్ హాఫ్ దద్దరిల్లుతుంది'



విశాఖపట్నం: గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు కుల రాజకీయాలకు తెరలేపుతున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. దేశ చరిత్రలో ఇలాంటి ఘటనపై కులాలను ప్రస్తావిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి మరొకరు లేరంటూ మండిపడ్డారు. సాయికృష్ణ మరణాన్ని కేవలం ఒక సీఐ చేసిన చర్యగా చూపించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ కేసుపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'సాయికృష్ణ హత్యకు సీఎం చంద్రబాబు కులాలను ఆపాదిస్తున్నారు. చనిపోయిన వాడు కాపు, చంపినవాడు కాపునే అని మాట్లాడుతున్నారు. కులాన్ని ఆపాదించి రాజకీయం చేయాలని చూస్తున్నారు. జరిగిన హత్య నుంచి చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దేశ చరిత్రలో సాయికృష్ణ లాంటి హత్య ఎక్కడ జరిగి ఉండదు. హెబియస్ కార్పస్ రిట్ వేస్తే సాయికృష చనిపోయారని చెబుతున్నారు. సాయికృష కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శిస్తే సాయికృష్ణ క్రిమినల్ అని విమర్శలు చేశారు. అదే సాయికృష్ణ కుటుంబాన్ని చంద్రబాబు పరామర్శిస్తే ఆ వ్యక్తి ఏమవుతారో బాబే సమాధానం చెప్పాలి. సాయికృష్ణ హత్య ప్రభుత్వ హత్య. ఇది ఒక సీఐ చేసిన హత్య కాదు. డీజీపీ, డీజీ, ఏసీపీ అందరినీ అరెస్ట్ చేయాలి. సిట్ విచారణ ద్వారా వాస్తవాలు బయటకు రావు. సీబీఐతో విచారణ జరగాలి. పోలీసులు చట్టానికి లోబడి పని చేయండి. రేపటి రోజున మిమ్మల్ని కాపాడేందుకు చంద్రబాబు, లోకేష్ రారు. కూటమి రెండున్నర ఏళ్ళు సినిమాకు ఇంటర్వెల్ పడింది. మిగతా రెండున్నర ఏళ్ల సినిమా దద్దరిల్లిపోతుంది. ఇది ఈనాడు కాలం కాదు, ఇంటర్ నెట్ కాదు. వైఎస్సార్‌సీపీ ముందు చంద్రబాబు డ్రామాలు చెల్లవు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే తల్లి, చెల్లి, గొడ్డలి, లడ్డు గుడ్డు అని మాట్లాడుతున్నారు. చంద్రబాబు మీ ప్రభుత్వం మెడలు వంచుతాం. కాపుల సమస్యలపై సమావేశం పెట్టుకుంటే పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా సమావేశమయ్యారు అని రాస్తున్నారు. హోంశాఖ సరిగా పనిచేయలేదని పవన్ చెప్పారు. సాయికృష్ణ హత్య నుంచి ప్రజల దృష్టి మార్చడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఆరోపణలు చేశారు.

# సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం





హైదరాబాద్: సికింద్రాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సికింద్రబాబ్ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం సంభంచింది. భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటల్ని అర్పేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.

## 2023లోనూ ప్రమాదం


సికింద్రాబాద్‌లోని ప్రముఖ వ్యాపార సముదాయమైన స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో 2023 మార్చి 16వ తేదీ గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘోర ప్రమాదంలో ఆరుగురు యువతీయువకులు (నలుగురు యువతులు, ఇద్దరు యువకులు) ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. మార్చి 16, రాత్రి దాదాపు 7:30 నుండి 7:45 గంటల సమయంలో కాంప్లెక్స్ బి-బ్లాక్‌లోని 7వ లేదా 8వ అంతస్తులో మంటలు ప్రారంభమై, వేగంగా కింది అంతస్తులకు వ్యాపించాయి. ఐదో అంతస్తులోని ఎయిర్ కండిషనర్ యూనిట్ లేదా ఏడో అంతస్తులో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే దాదాపు 15 ఫైర్ ఇంజన్లు, బ్రోంటో స్కైలిఫ్ట్ వంటి అత్యాధునిక యంత్రాలతో అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి అర్ధరాత్రి వరకు శ్రమించి మంటలను అదుపు చేశారు. దాదాపు 12 మందికి పైగా వ్యక్తులను సురక్షితంగా రక్షించారు. మరణించిన వారంతా 22 నుండి 23 సంవత్సరాల లోపు వయసున్న నిరుద్యోగ యువతీయువకులే. వీరంతా బతుకుదెరువు కోసం గ్రామాల నుండి హైదరాబాద్ వచ్చి, ఆ కాంప్లెక్స్‌లోని ఒక ఆఫీసులో పని చేసినట్లు తేలింది. మళ్లీ ఇప్పుడు అదే స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో ప్రమాదం చోటు చేసుకోవడం మరింత భయాందోళనను రేకెత్తిస్తోంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: తెలంగాణలో ఇంజనీరింగ్, ఫార్మసీ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 9 లోని మార్గదర్శకాలపై హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. ఈ స్టే ఆదేశాలు వచ్చే మంగళవారం వరకు అమల్లో ఉంటాయని జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం స్పష్టం చేసింది. కోట్లాది రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా, విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దంటూ ఆంక్షలు విధించడంపై న్యాయస్థానం ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడమే కాకుండా, విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయరాదన్న ప్రభుత్వ నిబంధనలను సవాలు చేస్తూ 89 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. కోట్లాది రూపాయల బకాయిలను పెండింగ్‌లో ఉంచితే కాలేజీలు తమ రోజువారీ నిర్వహణను, సిబ్బంది జీతాలను ఎలా చెల్లిస్తాయి? కాలేజీలు ఎలా నడుస్తాయి?" అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించదు, అటు కాలేజీలను విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోనివ్వదు. ఇలాంటప్పుడు ప్రస్తుత విద్యాసంవత్సరానికి విద్యార్థులకు అడ్మిషన్లు ఎలా ఇస్తారని కోర్టు నిలదీసింది. గతంలో ప్రభుత్వం తెచ్చిన జీవో 7 పై హైకోర్టు స్టే ఇవ్వడంతో ప్రభుత్వం దాన్ని వెనక్కి తీసుకుంది. ఆ తర్వాత ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవో నెం. 9 లో కూడా పాత నిబంధనలనే కొనసాగిస్తూ విద్యార్థుల అలాట్‌మెంట్ లెటర్లలో 'ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు' అని పేర్కొనడాన్ని కోర్టు తప్పుబడుతూ స్టే ఇచ్చింది. ప్రభుత్వం తరఫున స్పెషల్ గవర్నమెంట్ ప్లీడర్ రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ బకాయిల చెల్లింపుపై వివరణ ఇచ్చారు. ఈ రీయింబర్స్‌మెంట్ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నిధుల్లో కేంద్రం వాటా ఉంటుంది. అయితే, ముందుగా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి నిధులు చెల్లించాలని, ఆ తర్వాతే తమ వాటా విడుదల చేస్తామని కేంద్రం చెబుతోందని వివరించారు. దీనివల్ల మొత్తం బకాయిల భారం రాష్ట్ర ప్రభుత్వంపైనే పడిందని, వేల కోట్ల రూపాయల బకాయిలు ఉండటం వల్లే కొంత ఆలస్యం జరుగుతోందని కోర్టుకు తెలిపారు. కౌంటర్ దాఖలు చేయడానికి ప్రభుత్వానికి రెండు వారాల సమయం కావాలని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఏప్రిల్ 1 నుంచి జూలై 31 లోపు దరఖాస్తు చేసుకున్న అర్హులైన విద్యార్థులందరికీ ఆగస్టు 15 లోపు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేస్తామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. ప్రభుత్వం గనుక అధికారికంగా కోర్టుకు రోడ్‌మ్యాప్ సమర్పించి, ఆగస్టు 15 లోపు బకాయిలన్నీ స్పష్టంగా చెల్లిస్తామని హామీ ఇస్తే.. తాము దాఖలు చేసిన పిటిషన్లను విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని కాలేజీల యాజమాన్యాల తరఫు సీనియర్ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.

# ఐఎస్ఎస్‌ను సముద్రంలో ముంచేస్తారా?



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)ను సముద్రంలో కూల్చేయనున్నారా? సుమారు ముప్పై ఏళ్లుగా పలు శాస్త్ర పరిశోధనలకు వేదికగా నిలిచిన ఈ భారీ అంతరిక్ష కేంద్రం ఇక గత చరిత్ర కానుందా? ఈ రెండు ప్రశ్నలకు సమాధానం అవునని అంటోంది అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా). అయితే వందల కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఐఎస్ఎస్‌ను కూల్చాల్సిన అవసరమేమొచ్చింది? భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని ఈ 450 టన్నుల బరువైన కేంద్రాన్ని సముద్రంలో కూల్చేస్తే ప్రమాదమేమీ లేదా? ఆసక్తికరమైన ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవిగో... ఎప్పుడో 1998లో రష్యా మొదలుపెట్టిన ఐఎస్ ఎస్ నిర్మాణం అమెరికాతోపాటు అనేక ఇతర దేశాల భాగస్వామ్యంతో 2000లో పూర్తయింది. ఆ తరువాత దశల వారీగా ఒక్కో పరిశోధన కేంద్రాన్ని జోడించుకుంటూ విస్తరించింది. మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకూ కూడా అందులో అనేకానేక ముఖ్యమైన ప్రయోగాలు జరిగాయి. వైద్యం, అతి తక్కువ గురుత్వాకర్షణ శక్తి పరిస్థితుల్లో పంటలెలా పండుతాయి? పదార్థాల ధర్మాలు ఎలా మారతాయి? అన్న విషయాలతోపాటు భూమిని నిత్యం పరిశీలించేందుకు కూడా ఐఎస్-ఎస్ ఎంతో ఉపయోగపడింది. అయితే 1998లో తొలి మాడ్యూల్‌ను ప్రారంభించినప్పుడు ఐఎస్ఎస్ వయసు 15 ఏళ్లు మాత్రమే అని అనుకున్నారు. కానీ వివిధ కారణాల వల్ల ఇది అంతకు రెట్టింపు సమయం సేవలందించింది. ఫలితంగా ఈ నిర్మాణం అంత సురక్షితమైంది కాదన్న అంచనాలు ఉన్నాయి. పైగా మరమ్మతు చేయడం మరింత భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఈ నేపథ్యంలోనే 2030 నాటికల్లా ఐఎస్ఎస్‌ను నెమ్మదిగా భూ వాతావరణంలోకి తీసుకొచ్చి సముద్రంలో కూల్చేయాలని నాసా ప్రతిపాదిస్తోంది.

## ఉపగ్రహ శ్మశానంలో...

ఐఎస్ఎస్ ఒక చివర నుంచి ఇంకో చివర వరకూ ఉన్న దూరం సుమారు 358 అడుగులు. వెడల్పు 239 అడుగులు. ఎత్తు 66 అడుగులు. ఇంత భారీ సైజున్న ఐఎస్ఎస్‌ను కూల్చేయడం అంటే ఆషామాషీ వ్యవహారమేమీ కాదు. పొరబాటున జనావాసాలున్న చోట కూలితే ఇక అంతే సంగతులు. అందుకే నాసా దీన్ని పాయింట్ నీమో వద్ద సముద్రంలో పడేలా చేస్తామంటోంది. కాలం చెల్లిన, అదుపు తప్పిన ఉపగ్రహాలన్నింటినీ కూల్చే ప్రాంతమే ఈ పాయింట్ నీమో. పసిఫిక్ మహాసముద్రం దక్షిణ భాగంలో న్యూజిల్యాండ్, దక్షిణ అమెరికాల మధ్య ఉంటుంది ఇది. అక్కడి నుంచి కనీసం 2,688 కిలోమీటర్ల దూరం వెళితే గానీ మనిషి అన్నవాడు కనిపించడు. పైగా ఈ ప్రాంతలో నౌకలు తిరిగేది కూడా చాలా తక్కువ. ఐఎస్ఎస్‌కు వెళ్లి వచ్చే వ్యోమగాములు కూడా ఈ ప్రాంతంలోనే భూమ్మీదకు చేరుతూంటారు. ఒకవేళ అనుకోని విధంగా ఐఎస్ఎస్ ముక్కలు ముక్కలైనా ఈ నిర్మానుష్య సముద్ర ప్రాంతంలో పడటం వల్ల ఎవరికీ అపాయం జరగదన్న అంచనాతో నాసా దీన్ని ఎంచుకుందన్నమాట.

## పర్యావరణవేత్తల ఆందోళన...

ముందుగా చెప్పుకున్నట్లు ఐఎస్ఎస్ బరువు సుమారు 450 టన్నులు. రకరకాల లోహాలు, ప్లాస్టిక్ పదార్థాలతో తయారైంది. అంతేకాకుండా... బోలెడన్ని రసాయన అవశేషాలు కూడా ఉంటాయి దీంట్లో. ఇవన్నీ పర్యావరణానికి ముఖ్యంగా సముద్ర జలచరాలకు హాని కలిగించే అవకాశాలు ఎక్కువ. అందుకే ఐఎస్ఎస్‌ను పాయింట్ నీమో వద్ద కూల్చాలన్న ప్రతిపాదనపై పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సముద్రాన్ని వ్యర్థాలను పడేసే చెత్తకుప్ప మాదిరిగా చూడొద్దని శాస్త్రవేత్తలు కూడా హెచ్చరిస్తున్నారు. మొత్తంగా కూల్చేయడం కంటే... ఐఎస్ఎస్‌లో పనికొచ్చే వ్యవస్థలు, ఇంజిన్లు, మోటార్లను అక్కడే మరమ్మతు చేసి వాడుకోవాలని... ఎలాగైతే ఒక్కో భాగాన్ని జోడించి ఐఎస్ఎస్‌ను సిద్ధం చేశారో.. అదే పద్ధతిలో దశలవారీగా విడగొట్టి అత్యవసరం అనుకున్న భాగాలను మాత్రమే కూల్చేయాలని సూచిస్తున్నారు. శకలాల కారణంగా ఏ దేశానికైనా నష్టం జరిగితే ఆ ఉపగ్రహాన్ని ప్రయోగించిన దేశం పరిహారం చెల్లించాలని 1972 నాటి స్పేస్ లయబిలిటీ కన్వెన్షన్ చెబుతోందని, దురదృష్టవశాత్తూ ఈ నియమం సముద్రాలకు వర్తించదని వాషింగ్టన్ కేంద్రంగా పనిచేస్తున్న 'ద ఓషన్ ఫౌండేషన్'అధ్యక్షుడు మార్క్ స్పేడ్‌లింగ్ చెబుతున్నారు. ఈ లోటును భర్తీ చేయాల్సిన అవసరముందని స్పష్టం చేస్తున్నారు. మనుషులకు దూరంగా కూల్చేస్తున్నారని చెప్పుకుంటున్నా.. ఆ ప్రాంతానికీ ఎంతో కొంత విలువ ఉంటుందన్నది గుర్తించాలని చెబుతున్నారు. చూద్దాం ఏమవుతుందో?

## ఎలా కూలుస్తారంటే...

2028లో ఐఎస్ఎస్ కూల్చివేత ప్రక్రియ మొదలవుతుంది. ఐఎస్ఎస్‌కు వెన్నెముక లాంటి జార్యా (రష్యా మాడ్యూల్) కక్ష్యను క్రమ పద్ధతిలో తగ్గిస్తారు. భూమి సహజ ఆకర్షణ శక్తికి గురయ్యేలా చేస్తారు. 2029లో స్పేస్ ఎక్స్‌కు చెందిన డీ ఆర్బిటింగ్ అంతరిక్ష నౌక ఒకటి ఐఎస్ఎస్‌కు అనుసంధానమవుతుంది. సుమా రు 46 థ్రస్టర్లను ఉపయోగించి నియంత్రిత పద్ధతిలో ఐఎస్ఎస్‌ను పాయింట్ నిమోకు చేరుస్తుంది.

# యుద్ధంతో ప్రయోజనమే లేదు

## సర్వేలో వెల్లడించిన మెజారిటీ అమెరికన్లు

## అత్యల్ప స్థాయికి ట్రంప్ ఆమోదం



ఇరాన్‌తో అమెరికా మధ్యంతర శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చింది. యుద్ధ సమయంలో ఓడరేవులపై విధించిన అమెరికా నావికా దిగ్బంధనాన్ని ఇరాన్ ముగించింది. దీంతో హార్మూజ్ జలసంధి తెరుచుకుంది. ఇరు దేశాలు శాశ్వత శాంతి కోసం కృషి చేస్తున్నాయి. ఇంతా చేసి ఈ నాలుగు నెలల యుద్ధంలో అమెరికా సాధించిందేమిటి? అగ్ర రాజ్యానికి 40 బిలియన్ డాలర్ల నష్టం మిగిల్చిన ఈ యుద్ధానికి తగిన ఫలితం వచ్చిందా? ఇదే విషయంపై రాయిటర్స్/ఇప్సోస్ జూన్ 18--22 మధ్య అమెరికాలో సర్వే నిర్వహించింది. ఇంతా చేస్తే అసలు ఈ సంఘర్షణకు విలువే లేదంటున్నారు సర్వేలో పాల్గొన్న సగం మంది అమెరికన్లు. యుద్ధానికి అయిన ఖర్చుకు తగిన ఫలితం సాధించిందని పావు వంతు అమెరికన్లు మాత్రమే నమ్ముతున్నారు. మరో పావు వంతు మాత్రం ఏమీ చెప్పలేమంటున్నారు. అమెరికా అగ్రరాజ్యం అంటే... ప్రపంచానికి పెద్దన్న పాత్ర. అలాంటి దేశానికి అధ్యక్షుడంటే ఎంతటి ప్రజామోదం ఉండాలి. కానీ.. యుద్ధ కాంక్షతో ఉన్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రజాదరణ తగ్గింది. రెండో పదవీకాలంలో అత్యల్ప స్థాయికి వచ్చింది. ఆయన ఆమోద రేటింగ్ 34%కి పడిపోయింది. ఇక, ప్రజల జీవన వ్యయంపై ట్రంప్‌కు ఆమోదం 22 శాతంగా ఉంది, ఇది ఆయన అధ్యక్ష పదవీకాలంలోనే అత్యల్ప స్థాయి. అంతేకాక, వైట్‌హౌస్‌లో ఆయనకు ముందున్న డెమొక్రటిక్ అధ్యక్షుడు జో బైడెన్ తన అధ్యక్ష పదవీకాలం చివరిలో పొందిన రేటింగ్ కంటే కూడా ఇది తక్కువ.

## బలహీన స్థితిలో అమెరికా

ఇరాన్‌పై దాడులకు ఆదేశించడానికి ముందు ఉన్న దానికంటే అమెరికా ఇప్పుడు మరింత బలహీనమైన స్థితిలో ఉందని 35% మంది అమెరికన్లు అభిప్రాయపడ్డారు. అయితే, యుద్ధానికి ముందుతో పోలిస్తే ఇప్పుడు ఇరాన్‌తో అమెరికా మరింత బలమైన స్థితిలో ఉందని కేవలం 23% మంది అమెరికన్లు మాత్రమే నమ్ముతున్నారు. వీరిలో ట్రంప్ సొంత పార్టీ రిపబ్లికన్‌కి చెందినవారు సగం మంది మాత్రమే ఉండటం గమనార్హం.

## శాంతి ఒప్పందం నిలవదు..

మరి ఈ మధ్యంతర శాంతి ఒప్పందంపై మెజారిటీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఒప్పందమైనా ఎక్కువ కాలం నిలస్తుందా అంటే? కష్టమేనంటున్నారు. ఇక, ఇరు దేశాల మధ్య శాశ్వత శాంతి ఒప్పందం జరిగే అవకాశం లేనే లేదని 63% మంది అమెరికన్లు చెబుతున్నారు. రిపబ్లికన్లలో దాదాపు సగం మంది, డెమొక్రాట్లలో ప్రతి పది మందిలో ఎనిమిది మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారు. అయితే.. శాశ్వత శాంతి సాధ్యమవుతుందని 18 శాతం మంది నమ్ముతున్నారు. దీనిని విశ్వసించే వారిలో 34 శాతం రిపబ్లికన్లు, వీరిలో 10 శాతం డెమొక్రాట్లు ఉండటం గమనార్హం.

## పెరిగిన ద్రవ్యోల్బణం..

ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తానని, ఖరీదైన విదేశీ యుద్ధాలకు అమెరికాను దూరంగా ఉంచుతానని వాగ్దానం చేసి ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందారు. కానీ, మే నెలలో అమెరికా వార్షిక ద్రవ్యోల్బణం రేటు 4.2 శాతం పెరిగింది. 2023 తర్వాత ఇదే అత్యధికం. ఇరాన్ యుద్ధం కారణంగా పెరిగిన ఇంధన ధరలే జీవన వ్యయ పెరుగుదలకు ప్రధాన కారణమయ్యాయి. మధ్యంతర శాంతి ఒప్పందం ప్రపంచ ముడి చమురు ధరలు తగ్గినా.. అమెరికా--ఇజ్రాయెల్ దాడులకు ముందున్న ధరతో పోలిస్తే, గ్యాసోలిన్ ధర ఇప్పటికీ ఎక్కువగానే ఉంది. ఒక గ్యాలన్ సాధారణ పెట్రోల్ సగటు ధర 4.50 డాలర్లకు పైగా ఉన్న స్థాయి నుంచి 3.93 డాలర్లకు పడిపోయింది. అయితే, యుద్ధం ప్రారంభమవ్వడానికి ముందున్న ధరతో పోలిస్తే మాత్రం ఇది అధికమే.

# వందేళ్లకొకసారి సంభవించే అరుదైన భూకంపం!




వామ్మో.. భూమి రెండుగా చీలిపోయిందా? అన్నట్లు వెనెజువెలా వణికిపోయింది. జంట భూకంపాలు రాజధాని కారకాస్‌తో పాటు పలు ప్రాంతాలను అతలాకుతలం చేశాయి. భారీ భవనాలు ఊగిపోతూ కుప్పకూలిపోగా.. సుదూరాన ఉన్న కొలంబియా దేశ రాజధాని బోగొటాలో ఆ ప్రకంపనల ప్రభావం కనిపించింది. వేల నుంచి లక్ష వరకు మరణాలు ఉండొచ్చన్న అంచనాల మధ్య దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించాల్సి వచ్చింది. ఇంతటి భారీ విధ్వంసానికి కారణమైన ఈ రెండు భూకంపాలు.. కేవలం 39 సెకన్ల వ్యవధిలోనే ఎలా సంభవించాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. దక్షిణ అమెరికా దేశం వెనిజువెలా భూకంపాల దెబ్బకు అతలాకుతలమైంది. మొదట 7.1 తీవ్రతతో భూమి కంపించగా, ఆ భయం తగ్గకముందే కేవలం 39 సెకన్లలోనే 7.5 తీవ్రతతో రెండో భారీ ప్రకంపన అదే ప్రాంతాన్ని తాకింది. ఈ రెండు శక్తివంతమైన భూకంపాలు కలిసి దేశాన్ని కుదిపేసి, ప్రజలను వీధుల్లోకి పరుగులు తీయించాయి. సాధారణంగా ఒక భారీ భూకంపం సంభవించిన తర్వాత భూమి లోపల ఒత్తిడి కొంతవరకు విడుదలవుతుంది. ఆ తర్వాత చిన్నచిన్న ఆఫ్టర్‌షాక్‌లు మాత్రమే వస్తాయి. కానీ వెనెజువెలా ప్రకంపనల పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. రెండు పెద్ద భూకంపాలు వరుసగా రావడంతో విధ్వంసం రెట్టింపైంది. భవనాలు కూలిపోవడం, రహదారులు దెబ్బతినడం, విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనను శాస్త్రవేత్తలు "సిస్మిక్ డబ్లెట్" (జుఖతీస్త్రనఋనెవ ఇశీబఎశ్రీవ)" గా పేర్కొన్నారు. అంటే ఒకే ప్రాంతంలో ఉన్న భూగర్భ చీలికలు లేదంటే ఫాల్ట్ లైన్లు చాలా తక్కువ వ్యవధిలో విడివిడిగా విరగడం. సాధారణంగా ఒక భూకంపం తర్వాత మరొకటి గంటలు లేదంటే రోజుల గ్యాప్‌తో వస్తాయి. కానీ ఇక్కడ కేవలం 39 సెకన్లలోనే రెండో భారీ భూకంపం రావడం ఈ ఘటనను అరుదైనదిగా మార్చింది. వెనెజువెలాలో మొదటి భూకంపం తర్వాత పక్కనున్న భూగర్భ చీలికలపై ఒత్తిడి పెరిగి, వెంటనే రెండో భారీ భూకంపం సంభవించి ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంటే.. ఒత్తిడి తట్టుకోలేక సమీపంలోని మరో చీలిక కూడా కదలడంతో రెండో భూకంపం వచ్చి ఉండొచ్చని భావిస్తున్నారు. వెనెజువెలా భౌగోళికంగా అత్యంత ప్రమాదకర భూకంప జోన్‌లో ఉంది. కరీబియన్ ప్లేట్ మరియు దక్షిణ అమెరికా ప్లేట్ కలిసే ప్రాంతంలో ఈ దేశం ఉంది. ఈ రెండు భూభాగాలు నిరంతరం ఒకదానికొకటి స్లైడ్ అవుతూ కదులుతుంటాయి. ఈ కదలికల వల్ల భూగర్భంలో భారీ ఒత్తిడి ఏర్పడి, అది ఒక్కసారిగా విడుదలైనప్పుడు శక్తివంతమైన భూకంపాలు సంభవిస్తాయి. బొకోనో, సాన్ సెబాస్టియన్, ఎల్ పిలార్, మోరోన్ వంటి అనేక ఫాల్ట్ జోన్లు పరస్పరం అనుసంధానమై ఉండటంతో, ఒక ప్రాంతంలో జరిగిన కదలిక మరో ప్రాంతాన్ని కూడా వెంటనే ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇదే ఈసారి రెండు భారీ ప్రకంపనలు వరుసగా రావడానికి కారణమై ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

వెనుజువెలాలో భయంకర భూకంపం..

ప్రస్తుతం వెనెజువెలా పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. సహాయక బృందాలు శిథిలాల మధ్య చిక్కుకున్న వారిని రక్షించేందుకు శ్రమిస్తున్నాయి. రాజధాని కారకాస్‌తో పాటు పలు ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి కొనసాగుతోంది. ఈ డబ్లెట్ భూకంపాల తర్వాత ఆఫ్టర్‌షాక్‌ల ప్రమాదం ఎక్కువగా ఉండొచ్చని యూఎస్‌జీఎస్ హెచ్చరిస్తోంది. ఇప్పటికే బలహీనమైన భవనాలు కూలిపోయే ప్రమాదం ఉండటంతో ప్రజలను బయటే ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. సాధారణంగా వందేళ్లకు ఒకసారి లేదంటే అత్యంత అరుదుగా మాత్రమే ఇలాంటి తీవ్ర స్థాయి జంట భూకంపాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనల్లో సాధారణంగా మొదటి భూకంపం తర్వాత భూగర్భ ఒత్తిడి సమీప ఫాల్ట్‌లకు బదిలీ అవుతుంది. ఆ ఒత్తిడి వెంటనే విడుదలైతే రెండో పెద్ద భూకంపం సంభవిస్తుంది. ఇండోనేషియా, ఇరాన్, అమెరికాలోనూ ఎర్త్‌క్వేక్ డబ్లెట్ చోటు చేసుకున్నాయి. అయితే వెనిజువెలాలో ఈసారి కేవలం 39 సెకన్లలోనే రెండు భారీ ప్రకంపనలు రావడం భూమి లోపల ఉన్న ఒత్తిడి ఎంత అస్థిరంగా ఉందో చూపిస్తోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి.. కేంద్రం సానుకూలం



ఢిల్లీ: వైఎస్సార్‌సీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. తిరుపతిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (నైలెట్) శాశ్వత క్యాంపస్ ఏర్పాటు, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సైబర్ స్పేస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖిత పూర్వకంగా ఎంపీ గురుమూర్తికి సమాధానమిచ్చారు. ఈ ఏడాది మే నెలలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి తిరుపతిలో నైలెట్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయడంతో పాటు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సైబర్ స్పేస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పాలని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. తిరుపతిలో నైలెట్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చల దశలో ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. భూమి కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సమర్పించాలని నైలెట్‌కు సూచించినట్లు లేఖలో పేర్కొన్నారు. డీపీఆర్ అందిన వెంటనే కేంద్ర మంత్రిత్వ శాఖ తగిన చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అదే విధంగా శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సైబర్ స్పేస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు ప్రతిపాదన కూడా కేంద్ర ప్రభుత్వానికి అందిందని, ప్రస్తుతం దానిని పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తిరుపతిని సమాచార సాంకేతిక, సైబర్ భద్రతా విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ముందంజలో నిలపాలనే లక్ష్యంతో ఈ రెండు ప్రతిపాదనలు చేసినట్లు ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. తిరుపతిలో నైలెట్ ఏర్పాటు కోసం ఎనలేని కృషి చేసిన ఎంపీ, ఈ ప్రాజెక్టులు కార్యరూపం దాల్చితే తిరుపతి యువతకు ఉన్నత స్థాయి సాంకేతిక విద్య, శిక్షణ అవకాశాలు అందుబాటులోకి రావడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 72 సార్లు ఢిల్లీకి పోయి 72 పైసలు కూడా తేలేదు: కేటీఆర్



చేవెళ్ల: రైతులు సహా అన్నివర్గాలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చి.. అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందని అన్నారు. గురువారం చేవెళ్లలో నిర్వహించిన బీఆర్ఎస్ 'సర్' శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు సాయాన్ని వరుసగా మూడు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని కేటీఆర్ మండిపడ్డారు. అలాంటి రేవంత్‌ను ఏమనాలో రైతులే చెప్పాలన్నారు. రైతు సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం.. రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలు పలికిన భూముల ధరలు ప్రస్తుతం భారీగా పడిపోయాయని అన్నారు. పెట్టుబడులు తగ్గడంతో పాటు నిర్మాణ రంగం కూడా మందగించిందని చెప్పారు. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేసిన కేటీఆర్.. ప్రజల సమస్యల పరిష్కారం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. "72 సార్లు ఢిల్లీకి వెళ్లి 72 పైసలు కూడా తీసుకురాలేకపోయారు" అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను పక్కనబెట్టి వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ.. "హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్ ఎగిరెగిరి పడుతున్నారు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని, రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే సర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపు ఇచ్చారు.

## మా అనుమతి లేకుండా వెళ్తారా.. ఇరాన్ హెచ్చరిక




టెహ్రాన్: ఇరాన్‌లోని హార్మూజ్ జలసంధిపై మరో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు కాస్త చల్లారుతున్నాయనుకుంటున్న తరుణంలో ప్రపంచ చమురు రవాణాకు గుండెకాయగా భావించే హార్మూజ్ జలసంధిపై ఇరాన్ చేసిన తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. హార్మూజ్ గుండా ప్రయాణించే నౌకలు ఇరాన్ నిర్దేశించిన మార్గాలనే అనుసరించాలని, తమతో సంప్రదింపులు లేకుండా ప్రకటించే కొత్త మార్గాలను అంగీకరించబోమని ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఐఆర్‌జీసీ.. హార్మూజ్‌లో సురక్షిత ప్రయాణం కావాలంటే ఇరాన్ నిర్దేశించిన నావిగేషన్ మార్గాలనే అనుసరించాలి. మా సమన్వయం లేకుండా ప్రకటించిన మార్గాలు భద్రతకు ముప్పుగా మారతాయి అని హెచ్చరించింది. అంతేకాదు, ఈ నిబంధనలను పాటించని నౌకలపై చర్యలు తీసుకుంటామని కూడా స్పష్టం చేసింది. దీంతో, హార్మూజ్‌పై మరోసారి పెత్తనం చెలాయించేందుకు ఐఆర్‌జీసీ ప్రయత్నాలు చేస్తోందని తెలుస్తోంది. యుద్ధం తీవ్రత తగ్గినా, హార్మూజ్ జలసంధిపై ఇరాన్ తాజా హెచ్చరిక ప్రపంచ దేశాలను అప్రమత్తం చేసింది. ఎందుకంటే ఈ ప్రాంతంలో చిన్న ఉద్రిక్తత కూడా ప్రపంచ చమురు మార్కెట్లను కుదిపేయగలదు. అందుకే ప్రస్తుతం ప్రపంచ రాజకీయాలు, ఇంధన భద్రత, అంతర్జాతీయ వాణిజ్యం అన్నీ హార్మూజ్ చుట్టూనే తిరుగుతున్నాయి. ఇక, ప్రపంచ ఇంధన భద్రతలో హార్మూజ్ జలసంధికి అత్యంత కీలక స్థానం ఉంది. పర్షియన్ గల్ఫ్‌లోని చమురు ఉత్పత్తి దేశాల నుంచి బయలుదేరే భారీ మొత్తంలో ముడి చమురు, సహజ వాయువు ఈ మార్గం గుండా ప్రపంచ మార్కెట్లకు చేరుతుంది. రోజుకు సుమారు 20 మిలియన్ బ్యారెళ్ల చమురు ఈ జలసంధి గుండా రవాణా అవుతుందని అంచనా. అందుకే హార్మూజ్‌లో ఉద్రిక్తతలు పెరిగిన ప్రతిసారీ చమురు ధరలు ఆకాశాన్నంటుతాయి. భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలు పరిస్థితిని నిశితంగా గమనిస్తుంటాయి. అయితే, హార్మూజ్‌పై ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 72 డాలర్లకు పడిపోయింది. అమెరికా-ఇరాన్ ఘర్షణలు ప్రారంభమయ్యే ముందు ఉన్న స్థాయికి ధరలు తిరిగి చేరడం మార్కెట్లకు ఊరటనిచ్చింది. అలాగే హార్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన కొన్ని చమురు ట్యాంకర్లు మళ్లీ తమ ప్రయాణాన్ని ప్రారంభించడం కూడా సరఫరాపై నెలకొన్న ఆందోళనలను తగ్గించింది.

## 'చంద్రబాబు ప్రైవేటు సైన్యంలా పోలీసులు'



వైఎస్సార్ జిల్లా: రాష్ట్రంలో పోలీసులు చంద్రబాబు ప్రైవేటు సైన్యంలా పని చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. సాయికృష్ణపై రెండు నాన్ బాయిల్ వారెంట్‌లు ఉన్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని కృష్ణ లంక పోలీసులు కలిపి హింసించి చంపారు. ఎక్కడ కుడా సీసీ ఫుటేజ్ లేకుండా మాయం చేశారు" అని రాచమల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. "జగ్గయ్యపేటలోని ఒక ల్యాండ్ డీల్‌లో అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ ఒత్తిడితో లాకప్ డెత్ జరిగింది. సిటీ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాల మేరకే సీఐ నాగరాజు మరికొందరు కలసి హింసించి సాయికృష్ణని అతి కిరాతకంగా చంపారని రాచమల్లు ఆరోపించారు "ప్రజా సంఘాలు, వైఎస్సార్ పార్టీ కలిసి వారికి మద్దతు తెలపడంతో సీఐ నాగరాజుపై కేసు కట్టారు. ఈ హత్యకు సూత్రధారులు, పాత్రధారులపై కేసు నమోదు చేయాలి. రిమాండ్ రిపోర్టులో ఎన్నిగంటలకు చనిపోయాడు? ఎప్పుడు చనిపోయాడు అనేది రాయలేదు. ఈ రిపోర్టు చంపిన వారే రాసినట్టు ఉంది. ఈ కేసును సీబీఐకి అప్పగించి విచారణ జరిపాలి" అని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# భారత్‌లో వివాదం.. మరి ఇతర దేశాల్లో పరిస్థితి ఏంటి?




పాస్‌పోర్ట్ పౌరసత్వానికి రుజువు కాదంటూ కేంద్రం చేసిన తాజా వ్యాఖ్య దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. పాస్‌పోర్ట్ కోసం పోలీసు వెరిఫికేషన్ నుంచి పలు స్థాయిల పరిశీలన జరిగితే.. అదే పత్రాన్ని పౌరసత్వానికి ఆధారంగా ఎందుకు గుర్తించరనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ వివాదం మధ్య మరో ఆసక్తికర అంశం తెరపైకి వచ్చింది. ప్రపంచంలోని ఇతర దేశాల్లో పరిస్థితి ఎలా ఉంది? పాస్‌పోర్ట్‌ను అక్కడ పౌరసత్వానికి తుది ఆధారంగా గుర్తిస్తారా? లేదంటే భారత్‌లాగే అభ్యంతరాలు ఉన్నాయా? పరిశీలిస్తే.. పాస్‌పోర్ట్ అనగానే చాలా మందికి అది ఒక వ్యక్తి పౌరసత్వాన్ని నిరూపించే అత్యంత బలమైన పత్రంగా అనిపిస్తుంది. ఎందుకంటే సాధారణంగా ఏ దేశమైనా తన పౌరులకే పాస్‌పోర్ట్‌లు జారీ చేస్తుంది. అయితే చట్టపరంగా అన్ని దేశాల్లోనూ ఇదే పరిస్థితి ఉండదు. పాస్‌పోర్ట్‌కు ఇచ్చే చట్టబద్ధ హోదా దేశానికో విధంగా ఉంటుంది.

### అమెరికాలో..

ప్రపంచంలో పాస్‌పోర్ట్‌ను పౌరసత్వానికి అత్యంత బలమైన ఆధారంగా గుర్తించే దేశాల్లో అమెరికా ముందుంటుంది. అక్కడ చెల్లుబాటు అయ్యే అమెరికన్ పాస్‌పోర్ట్ ఉంటే.. అది పౌరసత్వ ధ్రువీకరణ పత్రంతో సమానంగా పరిగణిస్తారు. ప్రభుత్వ సంస్థలు, కోర్టులు, ఇమ్మిగ్రేషన్ అధికారులు కూడా సాధారణంగా అమెరికన్ పాస్‌పోర్ట్‌ను పౌరసత్వానికి ప్రత్యక్ష ఆధారంగా అంగీకరిస్తారు. అమెరికాలో జనన ధ్రువీకరణ పత్రం Certificate of Citizenship, US Passport.. ఈ మూడు ప్రధాన పౌరసత్వ ఆధారాలుగా పరిగణిస్తారు. వీటిలో పాస్‌పోర్ట్‌కే అత్యంత ప్రాధాన్యం ఉంటుంది.

### బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లోనూ..

అమెరికా తరహాలోనే బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి కామన్ లా దేశాల్లో కూడా పాస్‌పోర్ట్‌కు భారీ చట్టబద్ధ ప్రాధాన్యం ఉంది. ఒక వ్యక్తి ఆ దేశ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉంటే.. సాధారణ పరిస్థితుల్లో అతడు ఆ దేశ పౌరుడేనని అధికారులు భావిస్తారు. అయితే అవసరమైతే పౌరసత్వ రికార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు, నేచురలైజేషన్ సర్టిఫికెట్లు వంటి అదనపు ఆధారాలను పరిశీలించే అవకాశం కూడా ఉంటుంది.

### యూరప్‌లో పరిస్థితి ఎలా ఉందంటే..

జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, నెదర్లాండ్స్ వంటి యూరోపియన్ దేశాల్లో పాస్‌పోర్ట్ బలమైన పౌరసత్వ ఆధారంగా పరిగణించబడుతుంది. అయితే అక్కడ చాలా దేశాల్లో జాతీయ గుర్తింపు కార్డులు (చీఫ్అశీఖ్రీ ×ఐ ఝుతీసం) కూడా ఉంటాయి. అందువల్ల పౌరసత్వ నిర్ధారణలో పాస్‌పోర్ట్‌తో పాటు జాతీయ గుర్తింపు వ్యవస్థ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యూరోపియన్ యూనియన్‌లోని అనేక దేశాల్లో పౌరులు దేశీయ ప్రయాణాలు, ప్రభుత్వ సేవల కోసం పాస్‌పోర్ట్ కంటే జాతీయ గుర్తింపు కార్డులనే ఎక్కువగా ఉపయోగిస్తారు.

### మరి భారత్‌లాంటి దేశాలు ఉన్నాయా?

అవును.. భారత్ మాత్రమే కాదు కొన్ని దేశాల్లో పాస్‌పోర్ట్ ఉన్నంత మాత్రాన అది పౌరసత్వానికి శాశ్వత, అంతిమ రుజువు కాదని భావిస్తారు. ఉదాహరణకు కెనడాలో పాస్‌పోర్ట్‌కు అధిక ప్రాధాన్యం ఉన్నప్పటికీ.. సిటిజన్‌షిప్ సర్టిఫికెట్ అనే ప్రత్యేక పత్రాన్ని పౌరసత్వానికి మరింత బలమైన ఆధారంగా పరిగణిస్తారు. కొన్ని సందర్భాల్లో పాస్‌పోర్ట్‌తో పాటు పౌరసత్వ ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించాల్సి రావొచ్చు. అలాగే ప్రపంచంలోని కొన్ని దేశాల్లో జాతీయ పౌరసత్వ రిజిస్టర్లు, ప్రత్యేక సిటిజన్ కార్డులు, ప్రభుత్వ రికార్డులకే అధిక ప్రాధాన్యం ఉంటుంది. అసలు ఎన్ని దేశాలు పాస్‌పోర్ట్‌ను పౌరసత్వానికి తుది ఆధారంగా గుర్తిస్తున్నాయి?. ఇదే ప్రశ్నకు ఖచ్చితమైన సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలపై ఒకే విధమైన అధికారిక జాబితా లేదు. అయితే సాధారణంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లో ఎక్కువ భాగం పాస్‌పోర్ట్‌ను పౌరసత్వానికి బలమైన, ప్రాథమిక ఆధారంగా అంగీకరిస్తాయి. మరోవైపు కొన్ని దేశాలు మాత్రం అదనపు పౌరసత్వ ధ్రువీకరణ వ్యవస్థలను కూడా కొనసాగిస్తున్నాయి. అంటే ప్రపంచంలోని 190కి పైగా దేశాల్లో పాస్‌పోర్ట్‌కు ఉన్న చట్టబద్ధ హోదా ఒక్కో దేశంలో ఒక్కోలా ఉంటుంది.

### భారత్‌లో వివాదం ఎందుకంటే..

భారత్‌లో ప్రస్తుతం ప్రతి పౌరుడికి ఇచ్చే ఒకే ఒక్క "యూనివర్సల్ సిటిజన్‌షిప్ డాక్యుమెంట్" లేదు. ఆధార్ గుర్తింపును మాత్రమే నిర్ధారిస్తుంది. ఓటరు కార్డు ఓటు హక్కును సూచిస్తుంది. పాన్ కార్డు పన్ను అవసరాల కోసం. పాస్‌పోర్ట్ ప్రయాణ పత్రం మాత్రమే. దీంతో పౌరసత్వాన్ని నిరూపించాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు ఒక్క పత్రం కాకుండా.. జనన ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల రికార్డులు, విద్యా ధ్రువపత్రాలు, ప్రభుత్వ రికార్డులు వంటి అనేక ఆధారాలను అధికారులు పరిశీలించాల్సి వస్తోంది.

### చర్చ ఎటు దారితీస్తోంది?

పాస్‌పోర్ట్ పౌరసత్వానికి రుజువా? కాదా? అనే ప్రశ్న కంటే.. భారత్‌లో ప్రత్యేక పౌరసత్వ గుర్తింపు వ్యవస్థ అవసరమా? అనే చర్చ ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తోంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో పాస్‌పోర్ట్ ఒక్కటే సరిపోతుండగా.. భారత్‌లో మాత్రం పౌరసత్వ నిర్ధారణకు బహుళ పత్రాల అవసరం కొనసాగుతోంది. అందుకే కేంద్రం చేసిన తాజా వ్యాఖ్యతో మొదలైన ఈ చర్చ.. ఇప్పుడు భారత పౌరసత్వ వ్యవస్థ భవిష్యత్తుపై పెద్ద చర్చగా మారుతోంది.

# మళ్లీ మరో విషాదం!



దేశంలో మూడు వారాలలోపే మరో ఘోరం చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో సోమవారం మధ్యాహ్నం ఒక యానిమేషన్ కోచింగ్ సెంటర్ మంటల్లో చిక్కుకోవటంతో నలుగురు బాలికలతోపాటు 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు గాయపడ్డారు. వీరిలో అత్యధికులు 25 యేళ్ల లోపువారే. మృతుల్లో దాదాపు అందరూ కాలిన గాయాలతోకాక, దట్టమైన పొగలో చిక్కుకుని ఊపిరాడక మరణించిన వారే కావటం గమనించదగ్గది. నివాసగృహ సముదాయాలైనా, వాణిజ్యభవనాలైనా నిర్దిష్ట నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సివుంటుంది. భవన నిర్మాణ సమయంలోనే నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసీ) కోసం దరఖాస్తు చేసుకోవటం, అధికారుల తనిఖీలు నిబంధనల ప్రకారం జరిగితీరాలి. ఒకసారి కాదు... భవనం పూర్తయ్యేలోగా రెండు మూడు సార్లు ఈ తనిఖీలుండాలి. అగ్నిమాపక వ్యవస్థలు సక్రమంగా ఉన్నాయా లేదా... అను కోని విపత్తు ముంచుకొచ్చినప్పుడు తప్పించుకోవటానికి అత్యవసర మార్గాలు ఏర్పాటు చేసుకున్నారా లేదా అనే అంశాలు వీటిల్లో తప్పనిసరి. ఎన్‌ఓసీకి చెల్లుబాటయ్యే కాలం పూర్తయినాక కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. మళ్లీ అన్ని తనిఖీలూ ఉంటాయి. ఇవన్నీ కాగితాల్లో పొందుపరిచినంతగా ఆచరణలో కనబడవు. సమస్య మూలం అక్కడేవుంది. లక్నోకూ, ఢిల్లీకీ మధ్య ఏమంత దూరం లేదు. ఢిల్లీలో ఈ నెల మొదట్లో జరిగిన రెండు విషాద ఘటనల్లో 30 మంది వరకూ మరణించారు. అనేకులు గాయపడ్డారు. మొదటి ఉదంతంలో అయిదంతస్తుల భవనం కుప్పకూలింది. రెండో ఘటన ఒక హోటల్ మంటల్లో చిక్కుకోవటానికి సంబంధించింది. ఇవి రెండూ మూడు రోజుల వ్యవధిలో జరిగాయి. కానీ ఉత్తరప్రదేశ్ అధికార యంత్రాంగం మన్నుతిన్న పాములా ఉండిపోయింది. 'విషాదం చోటుచేసుకున్నది ఎక్కడో కదా... మనకేమిటి సంబంధమ'ని భావించే ధోరణి అన్ని వ్యవస్థల్లో పాతుకుపోయిన పర్యవసానంగా ఎక్కడో ఒకచోట ఇలాంటివి తప్పడం లేదు. లక్నోలో అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఆవాసానికే అనుమతు లున్నచోట వాణిజ్య కార్యకలాపాలు సాగుతుంటే అధికారుల్లో ఏ ఒక్కరికీ పట్టలేదు. లక్నో అభివృద్ధి ప్రాధికార సంస్థ అధికారులు దీన్ని కూల్చటానికి 2016లో నోటీసు లిచ్చినా రెండు నెలల తర్వాత వాటిని ఉపసంహరించుకున్నారు. కారణమేమిటో ఎవరికీ తెలియదు! ఇలా ఏదో ఒక విభాగానికి సర్వాధికారాలూ ఇవ్వటం సమస్యలకు కారణ మవుతున్నది. స్థానిక పోలీసు విభాగం, అగ్నిమాపక విభాగం, విద్యుత్ శాఖ ఇంజినీర్లు, భవన నిర్మాణ నిపుణులు వగైరాలతో కమిటీ ఏర్పరిచి, నిర్దిష్ట వ్యవధిలో అది తప్పని సరిగా సమావేశమయ్యేలా... అనుమతులకూ, నిరాకరణలకూ స్పష్టమైన కారణాలు నమోదు చేసేలా ఉంటే ఇలా లోపాయికారీ వ్యవహారాలు సాగవు. కానీ మన ప్రభు త్వాలు ఆ పని చేయవు. ఘటన జరగ్గానే రావటం, సానుభూతులూ, సంతాపాలూ, ఎక్స్‌గ్రేషియా ప్రకటనలు మాత్రం రివాజు. అగ్నిప్రమాదం గురించి తెలిశాక ఏకంగా 19 అగ్నిమాపక యంత్రాలు వచ్చాయి. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. కానీ చాలాసేపటివరకూ ప్రమాదంలో చిక్కుకున్న భవంతిలోకి వెళ్లటం శక్యం కాలేదు. ఆ భవంతికి ఇరుకైన మెట్ల దారి మినహా మరేం లేకపోవటంతో పక్క భవనాలనుంచి అప్పటికప్పుడు నిచ్చెనలు వేసి ఆ భవనంపైకి చేరుకుని పనిచేయాల్సివచ్చింది. బయటపడే మార్గం లేక వాష్‌రూంలో చేరి నలుగురు పిల్లలు కాపాడమంటూ ఫోన్లలో తమ తల్లిదండ్రులను వేడుకున్నారు. బయటకు వినపడేలా ఆర్తనాదాలు చేశారు. కానీ ఈలోగానే మృత్యుధూమం వారిని కాటేసింది. అవి నివాస భవనాలైనా, వాణిజ్య సముదాయాలైనా తొలినాళ్ల అంచనాకు మించి విద్యుత్ వినియోగం ఉంటుంది. అధిక శక్తిగల విద్యుత్ ఉపకరణాల వాడకం పెరగటం, వాటికి అనుగుణమైన వైరింగ్ లేకపోవటంవల్ల లోడ్ ఎక్కువై షార్ట్ సర్క్యూట్ జరిగిమంటలంటుకుంటాయి. నిర్మాణానికి వాడేవన్నీ మండే స్వభావంగలవి కావటంతో మంటలు పెనువేగంతో వ్యాపిస్తున్నాయి. ఈ రెండేళ్లలో ఒక్క ఢిల్లీలోనే ఆసుపత్రుల్లో 78 అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. నివాసప్రాంతాల్లో వెయ్యికిపైగా ప్రమాదాలు సంభవించాయి. లక్నో విషాదమైనా ప్రభుత్వాల కళ్లు తెరిపించకపోతే అంతకన్నా దారుణం మరోటి ఉండదు.

# బ్రిటిష్ 'లేబర్' గట్టెక్కేదెలా?



అధికారానికి దూరంగా దాదాపు 14 యేళ్ల సుదీర్ఘ నిరీక్షణలో గడిపిన లేబర్ పార్టీని 2024 జూలైలో విజయపథాన నడిపించి, 411 సీట్లు సాధించిపెట్టిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రెండేళ్లు తిరక్కుండా విఫల నేతగా ముద్రపడి నిష్క్రమించబోతున్నారు. ఆయన స్థానంలో పార్టీ నేతగా ఎన్నికై వచ్చేనెల 17 తర్వాత ప్రధాని పగ్గాలు చేపడతారని అందరూ భావిస్తున్న ఆండీ బర్న్‌హామ్ గురించి పార్టీలో అంచనాలు దండిగానే ఉన్నాయి. బర్న్‌హామ్ వాటిని అందుకోగలిగితే 2029లో పార్టీ మరోసారి అధికారంలోకి రాగలుగుతుంది. 1760లో పారిశ్రామిక విప్లవానికి బీజంపడిన ఉత్తర ఇంగ్లండ్‌లోని గ్రేటర్ మాంచెస్టర్‌కు మేయర్‌గా పనిచేసి బర్న్‌హామ్ సాధించిన ఘన విజయాలు తక్కువేమీ కాదు. 2017లో నగర బాధ్యతలు స్వీకరించాక... నాలుగు దశాబ్దాలుగా ప్రైవేటు రంగంలో ఉంటూ, నాసిరకం సేవలతో జనాన్ని ఇబ్బందులపాలుచేసిన బస్సు రవాణాను తిరిగి ప్రభుత్వ రంగ నియంత్రణలోకి తీసుకొచ్చారు. బస్సులు, ట్రామ్‌లు, సైక్లింగ్ మార్గాలను అనుసంధానిస్తూ లండన్ తరహా 'బీ నెట్ వర్క్'ను ఏర్పాటుచేశారు. ప్రజలకు మెరుగైన, చవకైన ప్రయాణ సదుపాయాన్ని కల్పించారు. గ్రేటర్ మాంచెస్టర్‌ను యూరప్‌లోనే అత్యంత పర్యావరణహిత నగరాల్లో ఒకటిగా మార్చేందుకు కృషి చేశారు. ఈ విజయాలే ఈ నెల మొదట్లో మాంచెస్టర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆయన్ను ఎంపీగా నెగ్గించాయి. బర్న్‌హామ్ ప్రధాని పదవికి పోటీపడగలరని ఎవరూ అనుకోలేదు. పార్లమెంటుకొచ్చి నిండా నెల రోజులు కాకుండానే పార్టీ నాయకత్వానికి సంసిద్ధమని ఆయన ప్రకటించటం, స్టార్మర్ ప్రధాన ప్రత్యర్థిగా అంతవరకూ అనుకున్న మాజీ ఆరోగ్యమంత్రి వెస్ స్ట్రీటింగ్ బర్న్‌హామ్‌కే మద్దతిస్తున్నట్టు ప్రకటించటంతో అందరూ విస్మయపడ్డారు. నిజానికి 2024 ఎన్నికల్లో లేబర్ విజయంలో స్టార్మర్ దీక్షాదక్షతలొక్కటే పనిచేయలేదు. అప్పటికే అంతర్గత కలహాలతోవున్న కన్సర్వేటివ్ పార్టీ బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్, రిషి సునాక్‌లను ప్రధానులుగా తెచ్చినా కుదుటపడలేకపోయింది. ఈ రాజకీయ అస్థిరత ఆర్థిక సంక్షోభానికి దారితీసింది. ఇలాంటి దశలో స్టార్మర్ పగ్గాలు చేపట్టి పార్టీని తీవ్ర వామపక్ష విధానాలనుంచి మధ్యేవాద పథానికి తీసుకొచ్చారు. గతంలో లేబర్ నేత టోనీ బ్లెయిర్ ప్రధానిగా దేశాన్ని భ్రష్టుపట్టించిన వైనం జనం మరిచేలా చేసి, తటస్థుల ఓట్లు సైతం రాబట్టారు. అయితే ఎన్నికల్లో నెగ్గటం వేరు... ప్రభుత్వాధినేతగా సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించి, దేశాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించటం వేరు. ఈయూ నుంచి తప్పుకుంటే దేశం బ్రహ్మాండంగా పురోగతి సాధిస్తుందని నమ్మి పదేళ్ల క్రితం దానివైపు మొగ్గిన జనం అన్నివిధాలా నష్టపోయామని ఆలస్యంగా గ్రహించారు. తిరిగి ఈయూలో చేరాలనే స్వరాలు పెరిగాయి. ఈ విషయంలో తన వైఖరేమిటో స్టార్మర్ చెప్పలేదు. అసమానతల్నీ, దారిద్ర్యాన్నీ పారదోలటానికి... జనం ఎదుర్కొంటున్న ఆవాస సమస్యను అధిగమించటానికి ఏం చేయాలన్న ప్రణాళికలకు బదులు అంతకంతకూ బలపడుతున్న తీవ్ర మితవాద పక్షం రీఫామ్ యూకే పార్టీని ఎలా ఎదుర్కొనాలన్న అంశంపైనే ఆయన దృష్టి పెట్టారు. నైజెల్ ఫరాజ్ నాయకత్వంలోని ఆ పార్టీని అనుకరించే ప్రయత్నం చేశారు. గాజాలో ఇజ్రాయెల్ సాగించిన నరమేధాన్ని సమర్థించటం, దాన్ని ఖండిస్తూ ఉద్యమించిన పాలస్తీనా యాక్షన్ సంస్థను ఉగ్రసంస్థగా ప్రకటించటం, వలసలపైనా ఆంక్షలు విధించటంలాంటివి చేశారు. ఫరాజ్ పార్టీని కాపీ కొడితేనే దాన్ని ఓడించటం సులభమన్న ఆయన తెలివితక్కువతనం లేబర్ పార్టీకి శాపంగా మారింది. ఉత్తర ఇంగ్లండ్, మిడ్‌లాండ్స్ వంటి కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల్లో లేబర్ చేతుల్లోవున్న వేలాది కౌన్సిలర్ స్థానాల్నీ, కౌన్సిళ్లనూ ఫరాజ్ పార్టీ కైవసం చేసుకుంది. జాతీయ సర్వేల్లో సైతం ఏకంగా 27 శాతం వరకూ ఓటింగ్ సాధించి లేబర్‌ను మూడో స్థానంలోకి నెట్టింది. దాంతో లేబర్ ఎంపీలంతా వణికిపోయారు. స్టార్మర్‌ను సాగనంపకుంటే భవిష్యత్తు శూన్యమని గ్రహించారు. నైతికత, సిద్ధాంతాలు లేకుండా గాలివాటు రాజకీయాలకు పాల్పడితే జనం మెచ్చరని స్టార్మర్ ప్రస్థానం నిరూపించింది. బర్న్‌హామ్ ఆయన్నుంచి గుణపాఠం నేర్చుకుని సమర్థ పాలన అందించగలిగితే లేబర్ కోలుకోవటం ఖాయం.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\